
శ్రీరస్తు.

ఓంనమోనీలకంఠాయ.



శ్రీమదాపస్తంబసూత్రపవిత్రకౌండిన్యమునిచక్రవర్తిగోత్ర

సకలసుకవిజనానీకమిత్ర దేచనామాత్యకుమార,

వినయవివేకవిద్యాలంకారుండగు.

శంకరకవిచే

రచియింపబడిన

హరిశ్చంద్రోపాఖ్యానము.

పద్యకావ్యము.

ఇయ్యర్

పండితునిచే

పరిష్కరింపబడి.

వంకాయల-కృష్ణస్వామిశెట్టివారిచే

స్వకీయ

శ్రీరంగవిలాసముద్రాక్షరశాలయందు

ముద్రింపించిప్రచురింపఁబడెను.

మదరాస్.

౧౮౯౩ సం॥





శ్రీ ర స్తు.

త్రిపురసుందర్యై నమః

హరిశ్చంద్రోపాఖ్యానము. ప్రథమాశ్వాసము.

శ్రీవాణీవరవాసవాదివిబుధశ్రేణీశిరోరత్నశో। భావిభ్రాజితపాదపంకజు
మాభామామనోభర్తకా । శివిశ్వేశ్వరుఁడిందుశేఖరుఁడురక్షించున్మహా
ప్రాభవి । ద్యావర్ధిష్ణునిబాచయప్రభుని యెల్లామాత్యచూడామణిన్॥

చ॥ జలనిధికన్యకక్రొమ్మెఱుఁగుసంతతకౌస్తుభవైజయంతికా।విలసితకాంతివా
సవునిశ్లిష్టకృపారసధారవృష్టిగా । నెలమివహించుచుంబొదలుకృష్ణపయో
దముప్రోదిసేయుసత్ఫలితవిభూతులింపెసఁగ బాచయ యెల్లనికీర్తిసస్యముల్॥

శా॥ నీరేజప్రభువుండువాక్పతిజగన్నిర్మాణదక్షుండుజం । భారాతిప్రముఖామ
రార్చితుఁడు వేదార్థప్రబోధక్రియా । పారీణుండువిరించి దానజితదేవక్ష్మా
రుహుండైనయా। మూరెల్లక్షితిపాలమంత్రినిజిరాయుష్మంతునింజేయుతన్॥

ఉ॥ అల్లదెమాతులుంగఫలమంచునవోదయభానుమండలం। బల్లనఁజూపుచుం
...ఘులహస్తమునంగబళింపఁగోరువా । గ్వల్లభముఖ్యదేవగణవంద్య పదా
బ్జుఁడుకుంజరాననుం। డెల్లనమంత్రిశేఖరునకీప్సితసిద్ధికరుండుగావుతన్॥

మ॥ కరపద్మంబులఁబుస్తకంబుశుకముంగంజాతమున్వీణెయుం । గరమొప్పం బ్రమ
దంబుతోనుపనిషద్ఘంటాపథశ్రేణిహం। సరథంబెక్కి చరించు చంద్రముఖిభా
షాదేవిసర్వజ్ఞుఁజే। యురతీశప్రతిమానరూపనిధినీడూరెల్లసామాత్యునిన్॥

ఉ॥ నల్లనివేల్పుజోటిరతినాధునికూరిమితల్లి యామినీ। వల్లభుతోడబుట్టువుశి
...చిత్తురాస్యవధూవయస్యయుత్ఫుల్లసరోజవార్ష్యముల భాత్పెసఁగన్వి
హారించులక్ష్మిమా। యెల్లనమంత్రిశేఖరునియింటవసించుమనోహరాకృతిన్॥

ఉ॥ చేటికలేవధూటికిశచీముఖసర్వసుపర్వభామినీ। కోటులుసద్మపీఠుటిల...
తలకీశ్వరుమేనుప్పుపే । పాటలగంధికింజికురభారముపైనుడురాట్కిశోర
మా।జోటిభవానిచాలఁగృపఁజూచునుబాచయయెల్లధీమణిన్॥ తే॥ అర్కహి
మద్ధామభౌమసౌమ్యగురుశుక్ర।తోయజాప్తజరాహుకేతుగ్రహంబు। లెలమి
...నేకాదశస్థాఫలముఁదెత్తు । రెపుడునీడూరియెల్లమంత్రీశ్వరునకు॥ వ॥ అనియి
...దేవతాప్రార్థనపూర్వకంబుగాఁ గృతీశ్వరున కాశీర్వచనంబు లొసఁగి

తే॥ సరవిదీపింపనామ్నాయసరణిఁదఱిసి । పాలునీరును బోలె వేర్పఱచునట్టి॥ యనఘతరమూర్తిఁ గీర్వాణవనచరిష్ణు। బాదరాయణహంసంబుఁ బ్రస్తుతింతు॥ శా॥ తారానాథ మరీచికాచ కృతోద్యన్మాత్సరంగత్పయః । పారావారవినిర్మలోర్మిపటలీపర్యాయవాఙ్నిర్మిత। శ్రీరామాయణ కావ్య కవితాసిద్ధాంతశుద్ధాంతవి । ద్యారాశిన్ ఘనువామలూరుభవుఁ జేతఃప్రతిష్ఠించెదన్॥ క॥ ధీరులబాణమయూరుల । భారవులై వెలయుమాఘభారవులసుధా। ధారాపాణింధమకవి । తారచనాహాసుఁ గాళిదాసుఁ దలఁతున్॥ క॥ విమలకవిత్రయనిర్మిత। సమధికరసవత్ప్రబంధసాహిత్యకళా। సుమన స్తటినీకల్లోలములం గ్రీడింతు నవశ్యంకప్రతిభన్॥ ఉ॥ పైకొనుకాంతులే దగిలిపల్మరుభీకరలోభిగేహవల్మీకములందుఁ బాయనియమేయమదోద్ధత దుష్కవీంద్రద। ర్వీకరరాజికిన్ వివిధవిశ్రుతకావ్యకళావిశేషదీ । క్షాకుశలార్యతంత్రములు గారుడమంత్రము లెందు నారయన్॥ చ॥ వడియును బ్రాసము న్విడకుఁ వాఁడు ప్రబంధము పూని యేమిచె । ప్పెడి నగుఁ బాటగు న్సుకవిబృందము ముందట మాటలాడు వెం । బడి నవితంము దామెసులభస్థితితో నుచితస్థలంబులన్। బడిబడి వచ్చినిల్చి బహుభంగులఁ ద్రోవలఁ జూపకుండినన్॥ వ॥ అనిసకలసుకవిజనమస్కారంబును గుకవినికరతిరస్కారంబును గావించి యేనొక్కనవీనప్రబంధంబును సంధింపం బూనుసమయంబున॥ సీ॥ తనయశోమహిమ గంధర్వభామాహస్తవల్లకీసంగీతవర్ణనంబు। తనవదాన్యతయర్థిజనమనోరథదానపారీణగీర్వాణపాదపంబు । తనవిలాసంబు దంతావళగామినీదృక్చకోరకనిశాధిపమరీచి। తనభుజావిక్రమంబు తారిదుర్మంత్రిదండశూకాచ్యుతస్యందనంబు॥ తే॥ గాఁగ వెలసినచంద్రశేఖరపదార। విందసేవాకళాలబ్ధవిభవశాలి। మాన్యుఁడీమూరి యెల్లయామాత్యమౌళి । యుల్లమానందమునఁ బొందనొక్కనాఁడు॥ సీ॥ అలయుగంధరుసాటియగునీతికార్యక్రియాధురంధరుఁడైనయాప్తసచివు। అలపరాశరసూతిఁ దలపించు వేదశాస్త్రార్థకవిద్యాధురీణసూరివితతు। అలబాణుఁబోరయు కావ్యక్రియావైఖరిసారస్యనిధులైనసత్కవీంద్రులల పురందరసూతి గెలువంగ నూహించు విక్రమక్రమధుర్యవీరభటుల॥ తే॥ అప్సరస్త్రీలఁ బోలెడు నబ్జముఖుల। కలితసంగీతధారేయగాయకులను। మహిమఁ గొలువంగ నిజసభామందిరాంత । రమునఁ బేరోలగంబుండి ప్రముదలీల॥ మ॥ ననుఁ గౌండిన్యమునీంద్రగోత్రజును ధాంధస్సిందుకల్లోలతు । ల్యనిరాఘాటవచోధురంధరుని దేశామాత్యసత్పుత్త్రుఁ బా। వనచారిత్రు శశాంకమౌళిపద[illegible]లబ్ధసాహిత్యుస । ద్ఘనునిన్న-ధునిధేయుశంకరకవిన్ దాక్షిణ్యపుణ్యా

కుఁ॥ గీ॥ స్వామి తరావించి యర్ఘ్యాసనమునను నిచ్చి । తత్పరత మీఱ గంధాక్షతంబు
లాదిగాఁ గర్పూర తాంబూలకనకభూష। ణాంబరంబులు దనియ నందంద
యొసఁగి॥ తే॥ సప్తసంతానములలో యశస్కరంబు। కృతి యొకండావున నీవు నా వరిం
చినట్టి! నిరుపమాన హరిశ్చంద్రనృపచరిత్ర! మంకితము సేయు నా పేర ననఘచరి
త్ర॥ వ॥ అనుటయు నట్లకాక యని యంగీకరించి సరససంగీతసాహిత్యవిద్యావి
నోదగోష్ఠీవిహారుండును వసుంధరాభారభరణదక్షదక్షిణ భుజాచతుశ్శ్రవో
క్ష్మాత్కుండును నవార్యతరచతురశౌర్యహార్యత్కుండును మత్తమరాళ గామినీవి
శాలనయనచకోరసంపూర్ణపూర్ణిమాచంద్రుండును భోగదేవేంద్రుండును
పటురిపుమర్మంత్రిజవాఖర్వగర్వపర్వతకులిశాయమానకౌక్షేయకుండును న
న్నిసుకమనోరథార్థదాయకుండును శంభుసేవావిశేషలబ్ధవిజృంభమాణ శాశ్వ
తైశ్వర్యుండును శాండిల్యమునిచక్రవర్తి గోత్రప్రవర్ధనక్రియాధుర్యుండును న
గు నీడూరెల్లయామాత్యవంశావతారం బభివర్ణించెద॥ శా॥ కల్యాణాత్మక
మూర్తి జృంభితతపో గాంభీర్యధుర్యాత్ముఁ సా। కల్యామ్నాయరహస్యవేది బుధ
లోకస్తుత్యుఁ డంభోకభూ। తుల్యప్రాభవశాలి పంకరుహబంధుస్వచ్ఛ తేజస్వి
శాండిల్యుస్సంయమిచక్రవర్తి తగు వర్ణింపంగ నశ్రాంతముక్॥ తే॥ ఆమునీశ్వ
రువంశదుగ్ధాంబునిధికిఁ బూర్ణనిహారకిరణుఁడై వర్ణనీయు। మహిమ విలసిల్లె
సింగనామాత్యవర్యుఁ। డనఘ మతిబల్లిగురువప్రాంకుఁ డగుచు॥ క॥ దరలింగ
మంత్రితనయులు। సరసులు పెగడనయు గౌర సచివుఁడును గుణా। భరణుండ
మరయ్యయు సుస్థిరకీర్తుల వెలసి రర్థిచింతామణులై॥ చ॥ పెగ్గడనమంత్రిబం
ధుజవబృందము పేరోలనుండి శాసనుం। డగుమతిశాలి వీరసచివాగ్రణిపుత్త్రి
కఁ దిప్పమాంబికం। దగు మహిమస్వివాహమయి ధన్యచరిత్రులఁ గాంచె బుత్త్రు
లఁ। జగదభివర్ణనీయుల విశాలయశోవిభవాభిరాములఁ॥ సీ॥ స్వర్ణాదిలహ
రీకాసందోహవిమలయశస్ఫురచ్ఛ్రీశాలి భాసురయ్య। ధారాధరా మర
క్ష్మారుహాబ్జారాతివితరణగుణహారి వీరశౌరి। చేతోభవారాతి సేవాధురీణుం
డు భూతలాధిపమంత్రి పోతవిభుఁడు। సంగీతసాహిత్యచతురవిద్యాకళాశీలా
ప్రగల్భుండు లింగరాజు॥ తే॥ పెద్దలౌ ననఁ దనరిన పెద్దవిభుఁడు। మహిమ వెలసిరి
రాజన్యమాన్యులగుచుఁ। గల్పతరుపంచకము రీతిఁగ విజనాధి। యూథముల కిష్ట
ఫలమ్ములనొసఁగఁ జాలి॥ వ॥ వారిలోన॥ సీ॥ యాచకదారిద్ర్యహరణకారణగుణ
శ్రేణి యెవ్వాని విశ్రాణనంబు। శాతోదరీజనచేతోముదాపాది వర్ణితస్ఫూ
ర్తి యెవ్వాని మూర్తి। కపటశాత్రవమంత్రిగర్వపాథోరాశిబాడబం బెవ్వాని
బాహుబలము। దిగ్దంతిదంతకాంతిప్రహాసిప్రభావిలసనం బెవ్వాని విమలయశ

హరిశ్చంద్రోపాఖ్యానము - ప్రథమాశ్వాసము.

ము॥ తే॥ దండకారణ్యకాది సార్థమందు దాత్త దాయి । రూఢి సేవ్యాని చాటు హిరణ్య కీర్తి
శయ్యా। యుతేంద్ర మై పొందు సోకవిఖ్యాతిబల్లి । కురువ పెద్దనయను మద్మంత్రి త్రుంటె
రుండు॥ ఉ॥ అర్థివిజాధినాథుని నియంతటి వాడురు వైభవంబునన్। గద్దరి వైరు
లంపృణము నాగగనంగొను శౌర్యరేఖనే । ప్రొద్దును బాంధవార్థిజనపోషణ
మేమరం డెట్టి ధన్యుడో । పెద్దన దద్దయుం బ్రబలె విద్వదనీక వనీపకస్తుతిన్॥
తే॥ ప్రాజ్ఞులై కీర్తి గనినట్టి పట్టి మెట్టు। పోతనార్యుని పుత్రి నంభోజనేత్ర । కూరిమి
యంబ య్యోజికి హాసాంభాపదూటి। నింపు సొంపొంద బెద్దమంత్రీశ్వరుండు॥ చ॥
విసుతచరిత్ర లికి హేమకు బెద్దనమంత్రికి బ్రాభవాధిప । త్రనయులు సంభవించిరి
ముదంబున బాచయ దండనాథుడు। న్మనసిజ వాసవాత్మజ సమాన విలాసుడు శ్రే
గ్గ జయ్యయ। స్వినుత వివేక భూషణుడు నీరనయుం జరి తార్థుడెంతయున్॥ వ॥
అందగ్రజుండు॥ సీ॥ కాంతాజన స్వాంత సంతోషకర రూప మాసితల కాంతి బా
హాసణుండు। సకలిసందోహ సంస్తూయమానా క్రాంత విశ్రాణనక్రియా విబు
ధశాఖి। నిఖిల విద్యాకళా నిరవద్య వైభరి లీలావివేక నాళీకసూతి। భర్గకోటీర
త్రిమార్గగా గానగళ్ళోర్మి స్వచ్ఛ టాసన్నిభ స్వచ్ఛకీర్తి॥ తే॥ బంధుజాతపయోజా
తభాసహరుండు। భూరిగాంభీర్య పనయ విభూషణుండు । ప్రబలె వాణీశ వంశ
వారాశి తుహిన। ధాముడీ డూరి బాచప్రధానమౌళి॥ ఉ॥ యాచకలోకరత్నణస
మంచిత భూరి దయాగుణ క్రియా । ఖేచరపంశ సాపసమ్యగినయ నా జన
పంచభాణుని । ద్వావలు రాస్య నీశ్వరపదాంబు రూహద్వయ చంచరీక
ముం । బాచయమంత్రి పుంగవుని బ్రస్తుతి చేయుదు రార్యులెప్పుడున్॥
క॥ పెరిగడనమంత్రి యశోరుచి। నగడుహిమాచల కుసుబ ఋషినాయక కులము। న్నగ
భిద్దంతావళ సుమ। గగనధుని జలమున్ జంద్రకాంతోపలమున్॥ చ॥ మకరపతాక
నాకృతి హిమద్యుతి నిర్మల కాంతి విష్ణుసా। యకుని విభూతి బాండుతనయాగ్రణి
ధర్మగుణప్రశస్తి హాటకగిరి స్థైర్యవృత్తి గపటప్రతిపత్తుత మోదినేంద్రుబ। ల్లి
కురువ పెద్దమంత్రి సుతలీలను శంకరవీర నార్యునిన్॥ వ॥ వీరిలోన॥ చ॥ త్రి
ఘుడు చల్లపూడికొమ రాధిపకూరిమి పుత్రిని ప్రదినం। దనకెనయయిన పద్మనయ
న రాజెదలింగమ బెండకెట్లశా। సనుడగు పర్వతయ్య సుత జంద్రముఖిం బినలింగ
మాంబనిం। పెనరుచి వాహ మయ్యె విభవేంద్రుడు బాచయమంత్రి యున్నతిన్॥
సీ॥ అవనీసుర శ్రేణికిన్న త్తాన్న మొసగెడు మెలతలకీయింతి మేలుబంతి । ధవుని
యానతి యొక హాలవ మూలంఘిం పని సఖియలకీ భామ జన్మసీమ। పరమ పాతివ్రత్య
గరిమంబునో ండెడు తాటాకవతులకీ మేటి జోటి। ధన్యుల బుత్రరత్నముల గాంచి
న పుణ్యాత్ములకే ... ల్లితల్లి॥ తే॥ పుణ్యముల ప్రోగు గాంభీర్యమున్న

శైలపుత్రీమహితసౌభాగ్యగుణములమందిరంబు। వి ఖ్యాతలావణ్యలక్ష్మి కెనసికియాన
గ।లీలవిలసిల్లెబాచయలింగమాంబ॥ చ॥ పతితనపాలిదైవమనిభావనసేయు పు
రంధ్రిబంధుసం।తతులకుసంతతంబునుసుదాపధురాన్నములన్నపూర్ణయై
క్కృతిసంతుష్టిగానొసగునింపెసగంబినలింగమాంబకే। క్షితిప్రతిసేయ లేరుగా సీ
తాహలోచనలెన్నిచూచినన్॥ సీ॥ అనఘవర్తనుడు బాచనమంత్రివర్యుం
డుహరిణాక్షి పెదలింగమాంబవలన। నిద్ధతేజోనిధినెల్లయామాత్యునహో.
ప్రసమధీరుసోమఘనుని। బినలింగమాంబికావనరుహాక్షియందురసికశేఖరు బె
ద్దరామవిభుని। బినరామధీమణిప్రియవచోవైఖరిప్రతిభాసముగ్రుసిబర్వతన్న్యా॥
తే॥ గనియెవారలువంశమాకందవాటి। కావసంతులుహరిదంతకరటిదంత
కాంతినివహానుకారినితాంతకీర్తి। రుచివిభూషణులర్థార్థిఖచరపతులు॥
ఉ॥ రామభుజాబలాఢ్యునిపురందరవైభవధుర్యుబాంధవా। రామవసంతమూ
ర్తినమరద్రుమపుష్పగళన్మరందధా। రామధురోక్తివైభవధురంధరు నెన్న
దవీరమంత్రిశ్రీ। రామనదండనాయకునిరాజసభాభవనాంతరంబునన్॥ శా॥
ఈడూరికృతసాదరిరికలనాహ్వాద్యానవద్యంబులీ। యీడు లెల్లనమంత్రిశేఖ
రువచోహోవాకముల్తాండవ। క్రీడాకౌతుకజృంభమాణఫణిరాట్కేయూర
కోటీరగం। గాఢోలాయితనిర్జరోర్మిపటలీగాఢధ్వనిప్రౌఢికిన్॥ సీ॥ గాంగే
యవిస్ఫూర్తిగాంగేయవిస్ఫూర్తినమరదేహప్రభావిమలమతుల। బంచాననా
కృతిబంచాననాకృతిశాలుపాండుశౌర్యవిభూతులందు। నాగేంద్రవైఖరినా
గేంద్రవైఖరివిలవిల్లెబలవచోవిభవములను। హరిజృంభణంబున హరిజృంభ
ణంబునబొదలెలక్ష్మీయోగభోగమహిమ॥ తే॥ నతడుకరహాటలాటకర్ణాట
యవన।కుంతలావంతినృపసభాభ్యంతరాళ। సుకవిగాయకలోకసంస్తుత్యకీ
ర్తి। నిత్యుడీడూరిసోమనామాత్యమౌళి॥ మ॥ పెదరామయ్యనుబాచమంత్రి
సుతుగాంభీర్యాంబుధిం గామినీ। మదనుం బేరోలగనవచ్చు రాజసభలన్మించాకిని
చందన। త్రిదశక్ష్మారుహతారహారనిభకీర్తిస్ఫూర్తిసంపూర్ణన। ర్వది
శాభాగుని మేరుశైలధృతిగీర్వాణాధిపప్రాభవున్॥ క॥ వనరాశిఘనగభీరుని। బి
నరామనమంత్రివర్యుఖేరోలగనగదగుం।దనరారువేడ్కయాచక।జనరాధాత
నయుబాచ సచివాత్మజునిన్॥ క॥ పర్వతమంత్రిని హిమవ। త్పర్వతఘ
నధైర్యధుర్యభామాజనద్పు।క్పర్వతనూసౌందర్యుని। పర్వతరుత్యాగశీలు
బ్రణుతియొనర్తున్॥ క॥ అందగ్రజుండులోకా। నందకరుండొప్పునింద్రనందన
ఘోరా।న్నిందనలక్ష్మీనందన। సౌందర్యస్ఫూర్తియెల్లసచివుడుధాత్రిన్॥ సీ॥

భూరిసుదర్శనస్ఫూర్తిఁ గృష్ణునియందు దనయందుఁ గలుగఁ గదనరినాఁడు । చతు
రాననప్రౌఢి జలజాసనుని యందు దనయందుఁ గలుగఁ గదనరినాఁడు। ప్రజలభో
గోన్నతి ఫణివల్లభుని యందు దనయందుఁ గలుగఁ గదనరినాఁడు॥ తే॥ మతివితర్కితాం
పగేవలమంత్రిమాత్రుఁ। డేధనంజయబాహుశౌర్యాధికుండు। సత్యవ్రతక్రీ
డారిశాసనుండు। హితవచోహరిబాచయామాత్యశౌరి॥ వ॥ అమ్మంత్రినిధానం
బునకు నిజస్థానంబు॥ మ॥ అరవిందాసనవాసవాద్యమరలోకారాధ్యకరోట
కే। శ్వరకారుణ్యసదాభిరక్షితము భాస్వద్దీప్తిమద్భూసురో । త్కరనిత్యశ్రు
తిపాఠనిస్స్వనము దాత్తశ్రీనజస్రంబుని । ధ్ధరణిం బేరొందన నొప్పు గారొందనన్
గోదావర్యుప్రాంతంబునన్॥ సీ॥ ప్రాలేయశైలేంద్రబహుశృంగసంగతస్ఫాటి
కోపలప్రభాపటలములకు । జంద్రోదయారంభసంతోషితాంభోని
ధానతరంగఫేనములకు। వాసంతసమయగీర్వాణసర్వంసహాజాతశాఖాసుమ
వ్రాతములకు । వారిజాసనవధూవక్షోజపాటీర జంబాలచర్చావిచర్చి
కలకు॥ తే॥ విందులీడూరియెల్లపృథ్వీకళత్ర। దండనాథయశఃకాంతి మండ
లములు। దిక్సరోజాతలోచనాదీర్ఘకర్ణ। శోణముక్తాఫలభ్రాజికుండలములు।
శా॥ వేదార్థప్రతిపాదనప్రకటచిద్విద్యాధురీణుండు సా। ష్టాదఫేందుకళావ
తంసుడు సమగ్రప్రాభవాఢ్యుండునై। కేదారేశ గురుండు సత్కృపగటాక్షిం
పంగవర్ధిల్లుని । త్యోదారప్రతిభాగుణాభరణుఁ డీడూరెల్లనార్యుండిలన్॥
శా॥ చూడండన్యసుధాంశుబింబవదనాస్తోమంబు దానెట్టిచో । నాడం జాలఁడ
డసత్యవాక్యములు గర్వాయత్తులన్మత్తులం । గూడండెన్నఁడుఁ బూర్ణచంద్ర
సుమనఃకోదండరూపాధికుం। డీడూరెల్లనమంత్రిఁ బోలఁగలరే యెవ్వారు నిద్ధా
త్రుణిన్॥ చ॥ సరసజనాగ్రగణ్యుఁడును సత్యవచోంచనాధురీణతా। భరణుఁడు
నయినయట్టిఘనుబాచయయల్లనికీర్తికామినీ। కరతలమల్లికాప్రసవకందుక
మంబుసుహాభియాతిత। త్పరిమళలోలషట్చరణపంక్తియెలాంఛనమొప్పెఁజూచి
నన్॥ గీ॥ సరససారసదినరాజుసత్త్రిరాజు । లింగయామాత్యపుత్రినాళీక
నేత్ర। రూపగుణశీలనుతభవానీపురంధ్రి । నెలమివరియించె నీడూరియెల్లమం
త్రి॥ సీ॥ పరమపాతివ్రత్యగరిమ నరుంధతీ సంపూర్ణపూర్ణిమాచంద్రవదన।
సదమలసత్యభాషావిశేషంబుల రాజీవగర్భమరాళయాన। యపరిమితంబైన
యట్టితాలిమికల్మి ధాత్రీసరోజాతపత్రనేత్ర । శాశ్వతైశ్వర్యవిస్తారవిస్ఫూ
ర్తుల నమృతపాథోరాశియాడుబిడ్డ॥ తే॥ బాంధవాశ్రితభూసురప్రకరసంత
తాన్నవిశ్రాణనంబున నన్నపూర్ణ। యనఁగ నీడూరియెల్లనార్యునిపురంధ్రి
[illegible] నావిపావనచరిత్ర॥ ఉ॥ బావజరూపవిభ్రమవిభాసితుఁడెలన

మంత్రికిన్ భవా। నీవరవణిన్ నీమణికిన్ మణులకీర్తులుగల్గి రాత్మజుల్ । కోవిదవ
ర్గనియుతికిన్ కోమలమూర్తులు బంధులోకసం । భావనదక్షులెంతయును బా
చన్ యయుంగ అకింతమంత్రియున్ ॥ క॥ ఈదృగ్విధమహిమాయుతి। కాదిత్యాపత్య
శేచరాదిత్యాగవీ। సాదృశ్యవితరణశ్రీ। మోదితవిభుదేంద్రతతికి ముఖ్యస్థితికిన్ ॥

షష్ఠ్యంతములు.

క॥ ఆరాధితశంభునకును। సారిబలాన్వితఘనభుజాస్తంభునకున్ । దూరీకృతశ
త్రుంభునకుద। యారచనాబంధురతుణారంభునకున్ ॥ క॥ సతతాన్నదానసంర। క్షి
తనానాధరణిలోకగీర్వాణునకున్ । జతురవచోరచనాతి। ప్రతిభానుకవిత్వత
త్వపారీణునకున్ ॥ క॥ గురుచరణయుగళసేవా। గురుతాత్పర్యునకు మంత్రికుల
శ్రేష్ఠ్యునకున్ । గురుతరమతికిన్ గౌరీ గురుసన్నిభధృతికి వినుతకోవిదతతికిన్ ॥ క॥
మానిజనవంద్యగౌరీ। జానిపదాంభోజయుగళసదమలసతత। ధ్యానవిలీనస్వ
చ్ఛమనోనాళీకునకు సతతనుతలోకునకున్ ॥ క॥ పాటీరహీరహిమకర। కోటీర
తుషారహారగోక్షీరమరు। త్స్ఫోటకహాటకగర్భవ। ధూటీసమవిమలకీర్తిదుర్యో
త్స్నతికిన్ ॥ క॥ నిరుపమనృపకార్యధురం। ధరునకు శాండిల్యగోత్రునకు బాచమహీ
వరమంత్రితనూభవునకు। హరిహయవిభవునకు నెల్లనామాత్యునకున్ ॥ వ॥ ఆ
భ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంగడంగిన హరిశ్చంద్రచరిత్రంబను మ
హాప్రబంధంబునకు గథాక్రమం బెట్టిదనిన॥ ఉ॥ శ్రీతరుణీమనోహరవిరించిసమా
నమహాతపోధన। వ్రాతనివాసయోగ్యమమరద్రుమతుల్యసమస్తపుణ్యభూ। జా
తలతానికేతనవసత్పికముఖ్యశకుంతమెంతయున్ । ద్వైతవనంబు పొల్చు వసుధా
ర ణీహారినీలభూషయై ॥ చ॥ మదనవిరోధిదాపససమాజము పూజయొనర్చు
చాకమ। త్పదములు పుష్పగుచ్ఛముల పైభ్రమరింపవు చంద్రశేఖరున్ । మదమున
మజ్జనంబు మునిముఖ్యులు సేయక మున్న హంసము। ల్గదియంగంబోవు తామరకొ
లంకులకవ్వివినాంతరంబులన్ ॥ సీ॥ వికసితకుముదారవిందసౌగంధికవిస్ఫురజ్జ్వా
సనావిలసితంబు। చంచరీకమరాళచక్రవాకక్రౌంచబకసంచయారావభాసు
రంబు। తీరద్రుసుమగుచ్ఛనారనిర్యన్మకరన్దసమేతాంబురాజితంబు। మత్స్యకచ్ఛ
పమహామకరాదిజలజంతుసంతానసంచారసలలితంబు॥ తే॥ సతతకేళీవనాస
క్తసంయమీంద్ర। బాలికాకుచకాశ్మీరపంకసురభి। రంగదుల్లోలకల్లోలసంగ
తంబు ధూర్చిరమై పొల్చునొకకాసరోవరంబు॥ తే॥ ఆసరోవరతటమున నమరవిట
పి। కరణిసుడివానిపల్లవోత్కరలతాంత। చయశలాటుఫలాలులజాలవిట్టు। విగ
న్నొకకరసాలపృథ్వీరుహంబు॥ శా॥ ఆ మాకందము క్రిందధర్మజుండవనాభా
ససంశీలుడై। భీమాదుల్నిజసోదరుల్ బలుప్పడు। శేషుంబుతో గొలంగ గా। బా

మారత్నము చేరి ద్రౌపది మహాభక్తిన్బూజింపంగ నా । నామాసీంద కథాప్రసం
గముల నానందంబుతో నుండఁగన్॥ వ॥ ఆ సమయంబున॥ శా॥ కందూషీకృతవేద
శాస్త్రనిఖిలగ్రంథార్థసారుండు మా। ర్తాండానూనతనుప్రభాంచితుఁడు సుత్రా
మాదిగీర్వాణసేవ్యుండు హరికరిసిస్మాపోతము బుషివ్యూహాగ్రగణ్యుండు మా
ర్కండేయుండు మిత్రబాలశశిరేఖాశేఖరుండిమ్ములన్। సీ॥ భసితత్రిపుండ్రాం
కఫాలభాగముతోడ రుద్రాక్షమాలికారుచులతోడఁ । బల్లవారుణజటాపటల
ధారణంబుతోడ నవ్యపలాశదండంబుతోడ। నుత్తమవ్యాఘ్రాజినోత్తరీయముతో
డరమణీయదర్భాంకురంబుతోడ। నతినిర్మలస్ఫటికాక్షసూత్రముతోడ ధవళయ
జ్ఞోపవీతములతోడఁ॥ తే॥ బుణ్యకల్లోలవత్యంబుపూర్ణఘనక। మండలముతోడ వి
నయసంపదలు పొదల। గదిసి భజియించు వరశిష్యగణముతోడ। గరిమ నేతెంచె
బాండవాగ్రజునికడకు॥ సీ॥ అరుగుదెంచుటయుఁ దానల్లంత దవ్వులఁ బొడగాంచి
యెదురుగాఁ బోయి భక్తి। ననుజసమేతుడై యుండదండ పెక్కు వందనములొనర్చి
తోడ్కొనుచువచ్చి। పావనసలిలార్ఘ్యపాద్యాదివిధులఁ బూజించి కుశాసనా
సీనుఁ జేసి। హస్తాబ్జములు మోడ్చి యంతరంగంబున ప్రేమ ముప్పిరిగొన నేమమడి
గి॥ తే॥ సమ్మదము సముచితమృదువాక్యసరణి వెలయఁ। గోరి సుఖగోష్ఠి నడపుచుఁ
గొంత ప్రొద్దు జరిపి తత్తీసుతాగ్రణి సంయమీంద్రు। బల్కె ట్లని వినయసంపదలు
పొదల॥ శా॥ అర్కాభ్రాజిత తేజ కల్మషసమూహాంభోజహేమంతము। స్తర్కా
తీతమతిప్రభావసుమనస్సందోహకోటీరసం। పర్కానేకమణిప్రభాళివిలస
త్పాదాంబుజద్వంద్వ యో। మార్కండేయమునీంద్ర శక్యమె భవన్మాహాత్మ్యము
ల్పేర్కొనన్॥ క॥ విమలతపఃపరిపోషిత। కమలాసనకమలనాభకమలారికిరీ। ట
మహానుభావ నినుబోలమహాత్ముం బిమ్ము జగంబులను లేరరయన్॥ మత్తకోకిల॥ ఆల
పోతును జింకయున్ గరశాంకమున్ గజచర్మమున్। శూలముం జడనేటి దామర
చూలిఫాలికపాలమున్। ఫాలనేత్రము బూపచందురుజాపపేరున దాపుచున్
హేలమైజరియించు దేవుడ నీవు కేవలమౌని వే॥ క॥ ఇత్తాపసపుంగవులకు। ముత్తా
తవు నీవుగావె ముజ్జగములమీ। చిత్తముల కెఱుకపడనిన్యప్రోత్తమవృత్తములు గన
వెయూహింపంగన్॥ ఉ॥ కావున దొల్లి మీరరసి కాంచి నయట్టి నృపాలకోటిలో।
నీవసుధాస్థలిందొలుత నేమఱి రాజ్యము గోలుపోయి మో। దావహలీల గ్రమ్మఱ
బ్రజాభినుతిస్థిర నేలినట్టి ధా। త్రీవరు నానతీవలయు జేటపడం గృపతో మునీశ్వరా.
క॥ అని యివ్విధమున నడిగిన। విని మార్కండేయమౌని వృషభుడు కుంతీ। తనయా
గ్రజునకు నిట్లను। ఘనకరుణాపాంగదృగ్వికాసము లడరన్॥ క॥ మనుజేశ సివ్వునా
వేడిన మాటకు దేటపడగ జెందంబు ముదంబున బొందసుదుతరంబుగు। నన్నుమొ

పృథ్వీశు కథవివేకస్ఫురణన్॥ సీ॥ఆకాశవాహినీనీకాశ పర్యంత భూసరయూ నదీభాసురంబు। పవనభుగ్భువనవిహార యోగ్యానేక పక్షజాతావర్ణ వంబు సౌధశృంగన్యస్త జలజరాగ ప్రభాపాటలీకృతదిఙ్మభస్స్థలంబు। నికటలీలారామవికచనానావిధప్రసవసౌరభ్యవిభ్రాజితంబు॥ తే॥ కరముకొనియాడదగునహంకారవైరి। ధారుణీధరజలదసమీరణంబు। ప్రబలవిభవాకరము వీరభటనికాయము। కేసరిక్షోణిధరము సాకేతపురము॥ తే॥ ముక్తిదములైన పురములు మున్నుగాను వాల్గు। వానిలోన నగ్రగణ్యమైన సూక్ష్మమీద బరగదన మునిపురికను ప్రాసమగుచు నఖిలసిద్ధజనారాధ్యమగుచునయోధ్య। క ఆపంకజసంభవునకు। నాపవనభుగీశ్వరునకు నాగుహునకునో భూపాలపాగడదరమే। యాపట్టణమహిమ షోడశాంశమునైనన్॥ శా॥ ఆకాశస్పృగనేకభూరిశిఖరవ్యాసక్తవైమానికా। నీకంబప్పురి వప్రము ప్పైసగుపణి శ్రేణింపంగని ర్వా...లీలాకేళీరసజక్రవాళగిరి బోలన్నేర్పసందిల్లభా। పాకాంతు డుసృజించినిప్పినమహాశైలంబుచందంబునన్॥ శా॥ సాలస్థూలమనోజ్ఞశృంగఘటితస్వర్ణార్ధశీల ప్రభా। జాలంబుల్గల యంగనంబరమునన్ సాంద్రంబుగాబర్వినం। గాళిందీనది పోల్కిగ న్గానెడి వేడుక న్వ్యాప్తినోకాకయం। బాలోకింపు మనస శోభింతుసుధాకరేందుబింబాననల్॥ త్రే॥ వల్లగలుమలుదొరగలు కెందామరలును। సిలచరిశు క్రివిద్రుమలీలదనర। శీకరంబులు మౌక్తికశ్రీవహించ బరగుర త్నాకరము బోలె బురము పరిఘ॥ ఉ॥ శ్రీవిలసిల్లునప్పురివిచిత్రపుహర్మ్యతలంబులందు మంబు। భావరసప్రసంగములబల్కుచు జోకిత్రాశమంబు జెందురా। జీపదశామతే ఘుణాలకెలఘుర్మపయఃకణావళుల్। ఆర్పవగజేయునభ్రనదిలోపలి మల్లెచల్లదెమ్మెరల్। క॥ సురశిఖరిశిఖసమని। స్ఫురదున్నతశృంగఘటితశుంభన్మణికుంభరుచిపరిపూరితతాఖిల। హరిదంతరములు పురంబు హరిహరగృహముల్॥ తే॥ గగనగంగాంతరంగిణీకనకకమల। నారణగమనాగ్రజితకల్పితాతివ్యాప్య విమలశశికాంతసోపానవితతులనగ। బాలుపుగలఘోతగోపురములు పురమున॥ తే॥ దానవారిప్రశస్తిసెంతయును వెలసి। భూరిపద్మాభిరమ్యానిస్ఫురణగలిగి। ధేనుకాహితమతివసుదేవసుతుని। బోలునప్పురిభద్రతుండాలతతులు॥ క॥ నాకస్వామితురంగము। కోకసదప్రియునిరథము గాఢ్యంబులునే మోకాని యితరతురంగము। లాకటకములోనగలుగుహయాలకునెనయే॥ తే॥ తత్పురిస్యందనములయందములు హృదయము। వీథివిడుకొనిమలసుమీవిశ్వకర్మ। కమలవసబాంధవునిశతాంగము గుబేరు। పుష్పకంబును సృజియించెబాలుపు దోలక॥ క॥ గుణుబుద్ధుశాస్త్రపారాయణులుతనూదీప్తివైభవాధరితనభో। మణులువసిష్ఠమహోపణుల సార్వరములోని। బాహ్మణులెల్లన్॥ క॥ బాహాదండయుదని

ద్యా దీప్త నగాంగ గేయుల్ సింధువరాఢ్యేయుల్ ఉప్పొంగట్టుదు రాపురమున। భూష
మాణిక్యమజావిభూతికుహరుల్ కిరీటకుండలశివతో బహుంబైమైమైకే
వృషబాహుండరియాయుష్యేశ్వరాబహాసింపుడు। రత్నైశ్వర్యధుర్యుల స్ఫూర్తి వై
శ్యుల్ ఉ॥ భద్రపీఠీన సంపదల బ్రస్తుతికెగాంచినయట్టినూత్నక। ల్పద్రుమలుబాహు
సత్వబలభద్రులు సంతతవిప్రభక్తిని। శ్రేష్ఠులు సద్గుణాంచిత తదగ్రసము
ద్రములార్యతా।తులు ద్రులులత్పరింగలుంగ శూద్రుల దైత్యసురాద్రులెన్నఁగన్॥ క॥
చటులకింపంగవీధి నటులును రాణతివీరనవజయలక్ష్మీ। విటులుభయంకర
శౌర్యోత్కృష్టులు పరింగలుగుపిక భటులుబలంపటన్। ఉ॥ కీరకిశోరభాషలును గే
సరిపద్యములు ప్రఫుల్లపం। కేరుహపత్రనేత్రములు గెంపులనీనెడుతియ్యమో
విలిక్ వారణరాజయానములు వన్నెలుగాని విభూషణావళుల్। ల్పోరవిలాస
తతికి బల్మలువన్నెలుగావుచూడఁగన్॥ ఉ॥ క్రొవ్వినగట్టి నిబ్బరపుఁగుబ్బచనుంగవ
లున్న్యగంబులన్ నవ్వవిశాలలోలనయనంబులుఁబున్నమచందమామమైఁ। జి
వ్వకుఁగాలుద్రవ్వునుఁజెన్ని మొగంబులుఁగల్గి మవ్వపుంబువ్వలమెత్తులమ్మదు
రుపొందుగనప్పరిబువ్వలావికల్॥ సీ॥ దాడిమీఫలములఁదద్విజవితతులదట్టించుఁ
గుచములుద్ధంతములును। ధారాధరంబులఁదత్తటిద్వల్లులనదలించుఁగురులును
సింగములును। తామరసంబులఁదన్మృణాళంబులనాసీయించుమొగలుహస్తము
లును। సంబువిచికలఁదచావర్తకంబులనగువళిత్రయములు నాభితతులు॥ తే॥ క
లనపుష్పలదప్పరాగముల గెల్చు। వాలుఁగన్నులు తనువుల వాసనలును। గలిగి
యొప్పుదురప్పురాంగణములందు। లలితగతులైన వారవిలాసవతులు॥ ఉ॥ పౌర
సితంబినిజనులపయ్యెదలూయ్యెనతూలి పీనవ। క్షోరుహాలిప్తసంకుమదకుంకుమ
చందనపంకవిస్ఫుర। త్సౌరభముల్మనోజ్ఞగతిసారెకు గ్రోలి పటీరభూమిభృ।
న్నాసితమప్పుసన్నెలఁగుమందయమాజల్లఁదనంబుఁజూపుచున్॥ క॥ ఏతాదృశమ
హిమంబుల భూతలమునజనులచేతఁబొగడ్తోందిన సా। కేతమునకు నిధినివహాని
కేతనమునకధిపులమితకీర్తిస్ఫూర్తుల్। ఉ॥ మానుగ తత్పురంబగలుమాపుఁబ్రి
తామహామన్మథద్విష। ద్దానవవైరిమూర్తులను దారగతిన్విహరించు వేల్పు తే
జోనిధివంశకర్తలైయసూర్యుఁడు మేలొసగంగ నిత్యల। క్ష్మీనుతవైభవస్ఫురణఁజెం
దినదానకళాధురంధరుల్॥ సీ॥ వాసవనిభుడువైవస్వతుండనువికుక్షియును ని
క్ష్వాకునృకేసరియును। బాణుండునసరణ్యపార్థివుండును వైన్యుడుంధుంధుమారు
లుపరిపంథిజయులు। యువనాశ్వమాంధాతృకువలయేశులుపురుకుత్సాహ్వ
యుఁడు కాకుత్స్థవిభుఁడు। నంబరీషుడు త్రిశంకావనీరమణుండు సారపుణ్యుడు
హరిశ్చంద్రవిభుడు॥ తే॥ పణుతి జెందిరిజలజాతబంధువంశ। చూతవనచైత్రుల

తశుభచరిత్రు లహితజైత్రులు సకలలోకైకస్తోత్రులు। లబ్ధివలక్షితసర్వం
సహాధిపతులు॥ వ. వారిలోన. సీ. సత్యసత్యవ్రతస్తుత్యచారిత్రుఁడై గౌరిమనోనా
థుకృపాపడసి। సకలశాస్త్రవలోకజనురమాకాంతుఁడై రాజసూయమహా
ధ్వరంబొనర్చి। ధారాపరత్యాగధౌరేయుఁడై వనీపకుల దారిద్ర్యంబు బాయఁజే
సె। భుజగనాయకతుల్యభూరిదోర్దండుఁడై వసుమతీభరము స్వరముఁ వహించె॥
తే. వనిలోఁబరు చాల్గు మహాయుగములు। ప్రాజ్యసామ్రాజ్యపదవివిభూతి నెసఁ
డె సకలకకుబంతరాళప్రశస్తకీర్తి। చంద్రమూర్తి హరిశ్చంద్రచక్రవర్తి। ఉ॥
ఏను ఘనుల్ప్రియంబులమృగేక్షణలన్మణిభూషణంబులం। గానుకలిచ్చి కొల్తురతి
కౌతుకలీలలఁ జరింతురెంబులందు। భోసిధివేషితక్షితివిభుత్వము జెందిన రాజులెల్లనా।
భానుకులాగ్రణింగని సభ స్తుతికెక్కెనిభకేళికాపుణ్యులిరా॥ ఉ॥ కేళిదలిర్పనాక్షితిపకే
సరిబాహుపరాక్రమంబునం। గోలమసంగివైరిగజకుంభవిపాటనమాచరింప
గా। బ్రాలినముత్యముల్కదనరంగమునంగనుపట్టువీరల। క్ష్మీలలనాకరగ్రహణ
సీమరచించిన ముగ్గులోయనక॥ క॥ ఆతనిబాహాదండము। వాతాశనరాజసప్త
వసుధాధరది। ఖ్యాతంగకమఠకిటులకు। నాతతవిశ్రాంతియొసగునశ్రాంతం
బుక॥ సీ॥ సమధికబాహుపీఠమునసర్వంసహాయానంబున నమృతాకరుఁడు।
భూరిప్రతాపవిస్ఫురణహవ్యవహుండు తేజోవిభూతినంభోజహితుఁడు। నయ
నారవిందకోణంబున నిందిరవణితసూనృతవాణివాణి। ప్రచురవైభవకళా
పౌఢిజంభారాతి సౌందర్యరేఖ సత్స్వరద్వజుండు॥ తే॥ దారుజవసత్త్వవి
స్ఫూర్తిమారుతంబు। రమ్యవితరణసంపత్తి రాజరాజు। సతతమునునుండఁగాద
నసర్వదేవ। తామయత్వంబు దెలుపు చాధరణివిభుఁడు॥ క॥ కవిదారిద్ర్యమహాం
ధకారమడగెంగ లైన్సువ్యాధ్యభ్యుదు। రవకల్హారవరప్రతానములకున్ వ్యాత్వ
ము బ్బెవ్విలా। సవతీనేత్రచకోరకాతతి హరిశ్చంద్రుండుదిక్పూర్ణకీ। తిరవికా
సోజ్జ్వలకౌముదీపటల కాంతింజాల్గదీపించినక॥ తే॥ శసవిషాణంబు బ్రాహ్మణ
స్వాపతేయ। హరణబుద్ధినభఃపుష్పమనృతవాక్య। సరణివివరించిచూడనద్ధరణి
పతికి। హాటకగ్రావసమనిరాఘాటధృతికి॥ క॥ ఇంద్రనిభుండైన హరిశ్చంద్రమ
హీరమణుగృహిణి సాధ్వీమణిని। స్తంద్రమతిచంద్రమతియను। చంద్రాననచెప్ప
నొప్పు శచికింబ్రతియై॥ క॥ ఆదంపతులకునొకకూఁతు। నూజుఁడు శశిబింబనిభమనో
హరతనువి। భ్రాజితుఁడు లోహితాస్యుఁడు। భూజనసుతిభాజనైకపుణ్యుండర
యక॥ చ॥ గిరిసుతయుంపినాకియును గేకిపవాహును చేతలక్ష్మి యుక। సరసిజనా
భుఁడుం గుసుమసాయకుచేతబులోమజాపురం। దరులుజయంతుచేతప్రమదంబు
ను జెందినరీతి ధారుణిశో। శ్వరుఁడును సాధ్వియుంగనిరవారితసౌఖ్యములో హితా

స్యశ్రేణి॥ క॥ పతిహితమతిగల సచివ। ప్రతతులలో నునస్మరణి బఱుతింపఁగ నా।
స్మతిగన్న మంత్రిరత్నము। కృపస్మణ్యుఁడు గలఁడు సత్యకీర్తి యనంగన్॥ క॥ దేవేం
ద్రునకు బృహస్పతి। కైవడిదగు మంత్రియయ్యెఁ గమనీయయశ। శ్రీ వెలయు హరి
శ్చంద్రక్షితివరునకు సత్యకీర్తి చాల గహితుఁడై॥ క॥ జననియు జనకుండును నై। ము
నుజేంద్రుఁడు భూప్రజాసమాజంబుల నత్యనుకంపను బ్రోచుచును। పెనఁగు మహీ
శక్రమెల్ల నేలుచునుండెన్॥ వ॥ తత్కాలంబున॥ ఉ॥ శ్రీకరవైభవాఢ్యుఁడు హరి
త్పతిముఖ్యసుసర్వదేవతా। నీకశిరఃకిరీటమణినిర్మల పాదసరోజుఁడర్జునా। నేక
పవాహనుండు పవినిర్దళితాద్రిశిలీకళత్రుఁడా। నాకమునందు వేడ్కనొక నాఁడు
మహామహిమాభిరాముఁడై॥ సీ॥ ప్రవిమలచంద్రికాధవళ దుకూలాంబరము వ్రే
టుగాఁగ టిరమణఁగట్టి। నవరత్నమయభూషణవ్రాతములు గళశ్రవణహస్తా
లసరవిదాల్చి। మంజులవాసనాపుంజరంజితమైన చందనంబును దేహమందలంది।
తుమ్మెదగమికి విందులు సేయు మందారకుసుమదామము మౌళి గుదురుకొల్పి॥ తే॥
పృథులచింతామణిభద్రపీఠికాగ్ర। మున మహాతాశనసమవర్తిదనుజవరుణ। గం
ధవాహకుబేరశంకరులుగొలువ। గరిమ విలసిల్లె బేరోలగమున నుండి॥ వ॥ నితాం
తసంతోషంబు జెందింపఁ దానందనందనుండు కరారవిందాంగుళీనఖశిఖాంకురం
బుల గరంబు సంగీతప్రపంచపారంగతుండై విపంచి వాయించుచుం గర్ణపుటంబు
లకుఁ దీర్ఘసౌఖ్యంబు సంపాదింప నత్యంతసంరంభంబున రంభాదినిలింప వధూ
పరంపరలు నానావిధ మృదంగడిండిమాదిధ్వానానుకారి తాళకాహళ వేణుస్వ
ప్రిముఖనిస్వనంబులం గలసి చరణసరోజనూపురారావంబులు చెలంగ ననేకవి
ధనృత్యవిశేషంబులు చూపుచు నయనోత్సవక్రియాకలాపంబులొనర్ప బృందా
రకసందోహంబులు సేవాంజలిపుటంబులు ఫాలభాగంబులం గీలించి కైవారం
బులు సంఘటింపఁ బ్రియంబునం గదిసి సుపర్వవితంబినీజనంబులు కరపంకజసం
కలితకంకణఝణఝణత్కారంబులు తోరంబులై విజృంభింపం బూని చామరంబు
లిడఁ దదీయకోమలపవమానప్రకంపిత రోలంబనిభనీల కుంతలుండై యామఖవం
తుండు వసిష్ఠ వామదేవ వ్యాస వాల్మీకి పులస్త్యాగస్త్యజైమిని జాబాలి జమ
దగ్నికణ్వకౌశిక కపిలకశ్యపకౌండిన్యశాండిల్యగౌతమాదితపోధనవ్రాతంబు
లతోఁగూడి వినోదగోష్ఠిఁ దగిలియున్న యెడ నమ్మహామునులం జూచి యింద్రుండి
ట్లనియె॥ ఆ॥ మానులార స్వర్గమర్త్యపాతాళలో। కములయందు మీరు గన్న
విన్న వారు రెండు లేరు పరికింపఁగావున। వలయు నడుగ నొక్కపలుకు మిమ్ము॥
క॥ త్రిభువనములయందును భూ। తభవిష్యద్వర్తమానధరణీశులలో। నభిమతో
[illegible] వివరింపంగన్॥ తే॥ అటిరాజన్య

త్రిలోకైకమాన్యా! దిక్పాలకులవాకాంతి తియ్యవలయు। మీరలాండారుల
త్త్వాతిసాంప్రమతుల నిసితివపోనిన్వృతనిశ్చయాత్ములగుచు॥ వ॥ అనియిత్తెఱంగున
బుల్లోకుజాభతేజః పలికిన నవ్వాక్యంబులాకర్ణించియు నాకర్ణింపనియట్లయా
శ్చర్యనిమగ్నమానసులై యెక్కింపలేక॥ ఉ॥ ఊరకమూగలోయనగనుండిరగస్త్యవ
సిష్ఠగౌతముల్ ధూర్జటి భృగునారదుండుం జమదగ్ని పరాశరమౌని యేమియున్నో
రుమువల్కడ వ్యోజ్యపమందుపిహారిమునిసిగ్గుబిర్వగా। నేరకయుండెమాన్యులక
నింగగనంగొనుచుండెనత్రియున్॥ సీ॥ కశ్యపువదనంబుగనగొనెజాబాలియత
డు వారిదుని దేహంబుగోకె। నతడుశాండిల్యునినమరేంద్రుమాటకునుత్తరంబి
మ్మంటొ త్రిపలికె। నతడుభరద్వాజునల్లనయంగుళీసంజ్ఞనుబలుమాఱుసన్నజే
సె నతడుమాండవ్యమహాముని ప్రవదునిగనుగిలెసివెఱుంగ వెంటటంచు॥ తే॥ ని
ష్పిమంబున సకలబుషిశ్రేష్ఠులు నీవునీవని ప్రతివాక్యవినయంబు గానకన్యో
న్యవదనపంకజసమిత్రుణములు సేయుచునుండిరిభ్రమసినట్లు॥ వ॥ అప్పుడను ప
మాన విపులతపోగరిష్ఠుండును సకలమునిజనశ్రేష్ఠుండును భూతభవిష్యద్వర్త
మాన విదుండును నగు వసిష్ఠుండు సభాసదులకలకలంబు వారించి సునాసీరుని
గనుంగొని మహాద్భుతంబు గానిట్లనియె॥ ఉ॥ ఆకర్ణింపుము పాకశాసనసుపర్వా
నీకసంసేవ్య భూలోకాధీశుడగణ్యపుణ్యుడు కృపాలోలాత్ముకుండధీశ్వర। త్రి
కల్పద్రుమము మద్విధేయుడు హరిశ్చంద్రాభిధానుండు ధా। శ్రీకాంతుండొకడొప్ప
సూన్యవచశ్రీవైభవోపేతుడై॥ క॥ మధ్యమలోకాధీశుడ। యోధ్యాపురభర్త
గర్వితోగ్రారిన్ప। సాధ్యుండు సకలసుజనా। రాధ్యుండహిమాంశువంశర
త్నంబగుచున్॥ క॥ శరణాగతరక్షణ। కరుణాగుణధన్యుడగ్రగణ్యుడిలను।
వ్వనిసార్వభౌములకు న ధ్వరకృత్యసమగ్రవిమలతరఫలదుండిలన్॥ క॥ గంభీర
నోగ్రప్రతాపవిజృంభితుడైన్వృదిలందు నేడింటజయస్తంభములు బహుళయూప
స్తంభంబుల నిలిపెనతడు జంభవిరోధీ॥ తే॥ అప్పహాల్గ్రగణ్యుజిహ్వాగ్రరంగ। సీ
మనటియించువాణికి శేశయాతి। యతడయీరేడుజగములనరసిజూడ। నాడిత
ప్పనిత్యసత్యవ్రతుండు॥ తే॥ అనననాగ్గాధిసుతుండుక్రోధాస్ఫురుడగుచు। ఘోరజే
మూతపటలనిఘోషమునకు। గనలిప్రతిరవమిచ్చుసింగంబుపగిది। నిష్ఠురోక్తుల
బలికె వసిష్ఠుజూచి॥ క॥ దేవసభామధ్యంబున। నీవిధమునినీకుగల్లలేటికినాడన్।
భూవల్లభులకు నెపుడును భావాక్యములాడుటయొకజంబరయంగన్॥ ఉ॥ ఒత్తు
గమాంసమున్నదుగుటోగిరముల్ఘృతశర్కరాదులుం। గుత్తుకబంటిగా మెసగ
క్రొవ్విపధూంతతంత్రలీలన్। మత్తిలదేహముల్మఱచి మాటికి బొంకున్నవారికో
టికిన్। సత్తువలంపనెక్కడిదిసంయమునీకిటువల్కబాడియే. క॥ భూపతులెక డ

సత్యాలాపము లెక్కఁడ వసిష్ఠ లజ్జింపక యీ। తాపసులు వినఁగ నలుక శచీపతితో
మించి యాడఁ జెల్లునె నీకున్॥ తే। జగతిపై నగ్గిభానువంశజుల కెల్లఁ దలఁచి గాఁగ బు
రోహితత్వంబు సేయు। కారణంబున బెక్కుమార్గముల నలిక। యేసఁగ నతియ్యం
జెవవు నీవు నిచట నతని॥ ఉ॥ అంద నెసట్టివాఁడు గలఁ డాయన నూరక కల్ల ప్రజ్ఞలన్।
ఇుండఁ జేయ తైఱంగ కసమున్నతభంగిని హుంకరించి। సంక్రందునితోడ వాదిలివి,
ఒప్పఁగ నింద్రుఁ డడు నిన్ను బిచ్చి నీ. ఏందులకు త్తరంబు దగ నిమ్మని పల్కె నెసీకు నేటికిన్
క॥ నినుఁ డీ వెస వాక్యంబులు వీకలఁ బురందరునకు విసనంపైనం। గానిమ్ము మాకుం
జూడుము। హానిం ద్యము లనుచితంబు లాకర్ణింపన్॥ క॥ నావుడు వశిష్ఠ సంయమి।
యా విశ్వామిత్ర మౌని కలుక జనింపం। గా వీక్షించుచు నిట్లను। దేవేంద్ర ప్రముఖు లైత్రే
నా। తదనులు వినఁగన్॥ సీ॥ ఓయి విశ్వామిత్ర యూహింప కీరీతి బల్లదంబులు పల్క
బాతియగునె। యబ్ధిలంఘించిన హనుమంతు ముందఱ గణన నెక్కు నెకుప్పిగంతు
లెల్ల। వాఁడు సన్నిధి సాఁగి రాదు వేఁడైన నుసీదు ప్రౌఢతనంబు వాఁడు లేల। యలవైన
తేమయు నొసిలబిచ్చుకల నెల్లసరి చేసి యెన్ని వకరణిసినవు॥ తే। సాంద్రకీర్తి హరిశ్చం
ద్రచక్రవర్తి। సమము గానె న్నెదవు నృపాధముల నెల్ల। నతని సత్యంబులో సహ
స్రాంశమైన। గలదె తక్కిన ధారుణీకాంతులకును॥ ఉ। ధన్యుని భానుమతుకులసు
ధాజలరాశి శశాంకుని నిన్నగ। న్నాన్యసమాన్యుతో క్తిమణిమండన మున్నగుణ ధాము
రాజసా। మాన్యుని గాదలంచి యెసమ స్తముపర్వతతుల్యవంగబ। ర్జన్యసభాంత
రంబున నుసారెకు నింద యొనర్చె దెంతయున్। ఉ॥ కోంచక నీవు గర్వమున క్రూరత
యుంబొదలంగ మంచి నిందించిన యంత మాత్ర మున నేతదనూన యశోగుణప్ర
భా వాంచిత నిత్య సత్య మహిమాధిక ధైర్య గభీర్య శౌర్యముల్। కొంచము లయ్యెనే
యకట కోపమె కాని యెఱుంగ వేమియున్॥ తే। ఆహరిశ్చంద్ర సార్వభౌమాగ్ర
గణ్యుఁ। దొడరి దూషించెదవు విన దోషమనుచుఁ। గర్ణపుటములఁ బాడి పంకరు
హాయుగముఁ। జేర్చి శివ శివ యని యెవసిష్ఠమౌని॥ క॥ అప్పుడు విశ్వామిత్రుఁడు। మా
ర్పెఱిఁగొనునట్టి కోపమునఁ గన్గొనలన్। నిప్పులు రాలఁగ నమ్ముని। దప్పక వీక్షించి ప
లికె దారుణభంగిన్॥ ఉ॥ ఏటికి నో వసిష్ఠ తగదిక్కి యిసారెకు వట్టివాదము। ల్మాటికి
మాటికిం బెనఁచి మచ్చరికంబున వాఁడనీకు నా। హాటకగర్భవిష్ణుహరసుమాయుధ
వైరులతోడ నైనఁ దా। నోటమిఁ బొందు నేకలహ మొందినఁ గౌశికుఁ డెట్టి వేళలన్॥
సీ॥ ఒకనృపాధముని మదోన్మత్తుఁ జంచలు ననృతభాషాశీలు నధికజడునిఁ। బూని
యెంతో మేటిఁ బోలె బేర్కొని యెదు మాటికి నాతోడ మచ్చరమున। లవమాత్ర
మైన నాయవని బాలునియందుఁ బొడమని సూనృతస్ఫురణ మిగులఁ బ్రకటించి వ
చ్చ కాయకుఁ జేవఁ దెమ్ముచుఁ గీర్తించెదవు వదికి యఁ జెలంగి॥ తే॥ నీవ కాని హరి
[illegible]

...ంద్రుఁ డే నెఱుఁగనే। యాతఁ డేయూరు సత్యవాక్యప్రశస్తి। గరిమ యేయూ
రిసీమఁ బట్టి కట్టి పెట్టు। వాక్పతి శాంతి బొందంగఁ బలుకనీకు॥ సీ॥ నెవ్వఁడు విం
ధ్యాచలేంద్రు గర్వంబు సర్వంబు నడచె నిర్జరులు మెచ్చ। నెవ్వఁడు సక్రోధహే
తువీక్షణ నింద్రునొడ లెల్ల గన్నులై యుండఁ జేసె। నెవ్వాఁడు వేదంబు లేర్పాటుగా
వించి మున్నియుగ్రమ మొప్పనచ్చుకట్టె। నెవ్వఁడు హైమవతీశుతో నెదిరించి గ
ర్వం బిగురకాలఁ గన్నుఁ జూపె॥ తే॥ నట్టి కుంభజ గౌతమ వ్యాస భృగువు। లఖండప్ర
ఖ్యాపవించి యఖండగరిమ। దనరు నేనుండ వెండి యుదకిటు సట్టి। యిమ్మునీశ్వరా
లుండఁ గనీకేల పెనఁగ। క। ఈమానులకంటెను నీ। వేమిటనధికుండ వరయ నెఱిఁగింపు
ము సు। త్రాముని గోడను మునుకొని యేమిటికా కితివి గర్వమిటు లుండఁగనే॥ తే॥
వేయు నేటికి పార్వతీవిభుని యాన। గరుడ గంధర్వ యక్ష రాక్షస సుపర్వ। దండ
నూకావళుల లోని మందునకును। సూనృతాలాపనియతు లెచ్చోట లేరు॥ వ॥ అ
నుటయు నవంధ్యకోపాటోపంబున నరుంధతీమనోహరుం డిట్లనియె। క॥ మఱి బ
రికింపగ నాత్మ। స్తుతియును బరనిందయును విశుద్ధాత్ములు దా। మతి కలిషమం
ద్రుతగద। ద్భ్రతి మొదవ గనన్ను నే నెపొగడుకొనంగన్॥ తే॥ పంకరుహబాంధ
వుండు చుబాప తీమ। కలశజాతుండు నెఱుగంగ మలసూతి। మనతపశ్శక్తి తా
రతమ్యంబు లెల్ల। నిశ్చయింప దెయంతయు నేర్పు మెఱసి॥ తే॥ ఆహ్యడడిగిన పలు
కులకాక్షణంబ। యుచితభంగుల నొసఁగు బ్రత్యుత్తరంబు। నెట్టుకొని నీవు నాతో
డఁ బట్టి జగడ। మునకు నేటికి బూనెదు మూఢవృత్తి॥ ఉ॥ చంద్రకళావతంసుఁడు భు
జంగమభర్తయు నైన నాహరి। శ్చంద్రనరేంద్రు ప్రాభవము సన్నుతిసేయఁగ శ
క్తు లేశర। చ్చంద్ర పురందర ద్విరద చందన కుంద మరాళ మల్లికా। చంద్రి మృగేం
ద్రులన్ గెలువ జాలు తదీయ శోవిలాసముల్॥ శా॥ సత్యశ్రీనిధి రాజమాత్రుఁడె
హరిశ్చంద్రుం డహంకారవ। త్ప్రత్యర్థి క్షితిపాల సైన్యతిమిర ప్రాభాతమిత్రా
యమా। నాత్యంతోగ్రభుజాకృపాణజనితోద్యత్కీర్తిగంగానదీ। నిత్యక్షాళిత
సర్వలోకదురితానిక్కుఁడు వీక్షింపగన్॥ క॥ పరిహాసమునకునైన మమరికలలో
నైన గాక మఱపున నైనన్। ధరణిపయి హరిశ్చంద్రుడు। హరవార పరికింపనన్ఱ
తమాడెడువాఁడే॥ మ॥ మదిరాపానసమంబు గా దలచు సంపూర్ణాండవంశోత్త
ముం। డుదయాంభోనిధి పల్కు బొంకటలు దుష్టుం గూడి వర్తించుటల్। తుది జం
డాలుని నీతోడి సంగతి గజేతో వీధిభావించుస। ర్వదిగంత స్ఫుటకీర్తి మూలధనమై
వర్తించు నత్యున్నతిన్॥ క॥ పరశాతోదరులు సహో। దరులుం దల్లులును భూత
రయు మొల్లఁ పుఁడు। గరముల్లసిల్లు మిత్రుఁడు వరధర్మము దలచి చూడ వర్మమతనికిన్
తే॥ అంతకంతకు రోషంబులలమ ప్రియము। దక్కి నీ యొక్కటనగ నేనా కటనగ। వాఁని

మాటలనిటు జాలిఁ బెట్టఁ జేలఁ దగునె కౌశికుఁడు యొక తపస్వి విశదముగను॥ సీ॥ అపరది
క్కును సదపనుండు వాతికిస గాంగేయు శైలంబు గుంగఁబడిన । సొరిదినంభోనిధు
ల్వెసిఁ భవించి పదఁ డిమి చూలి వరంబు వస్తిపసిన। జంభారిదంబోళిసరణిఁ దాగె
టిన ధరణి మండలము సిడిముడిగిన। హవ్యవాహనుఁడు శైత్యంబు వహించిన బ్ర
హ్మాండభాండంబు పటిలమైన॥ తే॥ సాహరిశ్చంద్రమనుజేంద్రుఁ డనృతమా
డఁ జనిన నమ్మునివరు నిశ్చయార్థమునకు। గనలి వెండియు నిట్లను గౌశికుండు। ఘన
తరాంగారములకు సన్నగవ నెవెడల॥ తే॥ బావు రేసి దుపలుకులకీవు రంద। రాదీ
బ్బు రాక్షసులును సంయములు మెచ్చి। రింక జాలిం బ్రమలసితి వెంత సేపు। హాక్సురి
శాస్త్రి తబొందగ వచ్చు నీకు। క॥ పలుమరు నీ రీతి వృథా। కలహంబుల కేమి ఫలము గ
లిగెను నీ మాటలు మేము విశ్వసింపము। తెలియంగావలయు వాని వృథ సూనృత
ముల్॥ ఉ॥ ఏవిధి నైన బుట్టి కొనరే జలపట్టి ప్రశంకు పట్టినా। నావిధ లీలలం గపట
నాటకముల్ వచరించి దైత్యుల। శ్రీవిభవంబు మాపి చలచిత్తుని జేసియు సత్యవాక్య
ముల్। కేవలదుర్మనీషఁ బలికించిన బన్నిద మేమి చెప్పుమా। ఉ॥ ఎంతకు జాలిని ల్పెద
వృహీనత నాకెదిరించి నీవు నీ। పంత మెచూపు మా ధరణిపాలుని పాకికి బోయి యీ
తెలం। గంతయు జెప్పి దైన్యమహిమాస్పదు జేయుము వానరుంధతీ। కాంతుఁడున
వ్వియుట్లని యమె గాధిజనూజునితోడఁ గ్రోధియై॥ ఆ॥ ఇపుడు నాకు జేయ నేటికి నామ
హీ. కాంతుఁ డధిక దైన్యవంతు గానొ। నర్చి నాడు మున్ను నాశిక గర్వంబు। మాను
లేఁ ధృతిహిమాద్రియుతఁడు॥ క॥ కప్పురము పుట్టుతోడనె యొప్పుల పరిమళము గూ
డను దయించిన యా। చొప్పున సతము జనింపగ। నప్పుడె సత్యవ్రతంబు నంకురిమ
వ్యోక్॥ తే॥ ఆనరేంద్రుని సత్యమే నరసి చూడ కనిమిషాధిపుతోడ నే నాడ నింత। వె
డ్డగనేసికు నిట్లు గర్వించి నన్ను। జను నెయొకసకేతముల నల్లసములు వలుక॥ ఉ॥
నీవు నన్నిన్ను బోలెడు మునిప్రవరుల్వది వేలు గూడి మా। యావనరాశిముం చిహ్వ
ద మెయింబు గలంచి మహోగ్ర దుఃఖసం। భావితుఁ గాగ జేసినను భావములో నణు
మాత్ర మైన నా। భూవరవంశవర్ధనుడు బొంకమి కెంతటికైన జాలెదక్॥ మ॥ తన
సామ్రాజ్యము వాసి నంగులవధూత్తంసంబు వర్జించి నం। దనయుం డీగ్ని నహీనకృ
త్యముల చేత స్తుప్రశంబొందిన నీ। వనటంగుందిన వాన రేంద్రుఁడు సనోవాకా
యకమణంబులం। దనృతం బాడిన నా ప్రతిజ్ఞ వినుము విశ్వామిత్ర చిత్రంబుగక్॥ సీ॥ ప
లుమాఱు ననునీవు పరిహాస మొనరింప మేటి విప్రత్వంబు వీటిఁ బుచ్చి తపము నజప
మంత్రతంత్రము ద్దిగనాడి వేదశాస్త్రాభ్యాసవిధులు విడిచి। సంధ్యాద్యనుష్ఠాన
సత్క్రియల్ పోకార్చి కటినార చీరలు కట్టుటుడిగి। బోడి నైజన్నిదంబులు దెంచి పో
[illegible] తే॥ వారుణీపూర్ణ మన జక పాల పాణి
[illegible]

నగుచు ఖరవాహనుఁడనై యామ్యదిశకు। నభిముఖంబుగ గమనింతు నఖిలజనులు
రోసి తొలఁగంగ బీభత్సరూపమునను॥ వ॥ అనియివ్విధంబున నవ్వశిష్ఠమునిశ్రే
ష్ఠుండు పలుకు నిష్ఠురప్రతిజ్ఞావచనంబులు విని రెండవ కుసుమకోదండవైరియగు
నక్కౌశికుండు నాసికాపుటంబులదర మహోత్కటక్రోధమానసుండై యథ
స్థారంభవశీకృతంబగు సుధర్మామధ్యంబున లేచి నిలుచుండ పురందరాదిబృందా
రకబృందంబులు తాపసజనసందోహంబులు నమ్మదీయప్రతిజ్ఞ వినుఁడని ప్రచండ
రవంబున నిట్లనియె॥ తే॥ చలము దళింపఁగ నా హరిశ్చంద్రుఁ జేరి। భూరికోపాగ్ని
కింధనంబుగ నొనర్చి। పెక్కుమాయలు వన్నెగాంభీర్యధైర్య। హీనుఁ గావించి
బొంకింతుఁ బూనిదోసు॥ సీ॥ బొంకింపలేకున్న భుజగకంకణుఁ గూర్చి యనిలజ
లాహారినగుచుఁ దొల్లి। హిమవన్నగంబున నిరతహోమాసనములు తపము చేసిన సు
కృతంబులోన। నర్ధాంశము సఁగి లోకైకవిఖ్యాతిగాఁ దగఁ జతుర్దశమహాయుగ
ములవఱకు। బూజ్యసామ్రాజ్యవిస్ఫూర్తిఁ బొందించి తదనంతరంబ యాత్రిదివ
మునను॥ తే॥ రమణఁ బదునాల్గుమన్వంతరముల దాఁక। నముచిసూదనునర్ధాస
నంబునందు। నీరజారాతికోటిఁ నీరజాక్షు। నీరజాసను లెఱుఁగంగ నిలుపువాఁడ॥
వ॥ అనియివ్విధంబున నమ్మునికుంజరంబులన్యోన్యభీకరక్రోధాతిరేకంబులం బ్ర
తిజ్ఞ బలుకుటయు॥ ఉ॥ కుంభిని దిద్దిరందిరిగెఁ గుమ్మరిసారె విధంబున న్దిశా। కుం
భులు బ్రుమ్మొగ్గ మేరుగిరిశృంగము విరించి మతిం జలించె విశ్వంభరుఁ డెంతయున్ బెదరె
సాగరముల్ గలఁగంగఁ బాఱె సం। క్షుభిత తేజుఁడయ్యె గవి తారలు రాలె మహా
ద్భుతంబుగన్॥ తే॥ తలలు వేయును ముడిచె శేషభుజగవిభుఁడు। మానకదరంగఁ
జొచ్చెఁ బాతాళంబు। దిక్కులన్నియు నొక్కటి ట్రక్కలయ్యెఁ। బెల్లుబలిమంది
రంబు ఘూర్ణిల్లఁ దొడఁగె॥ వ॥ అప్పుడు శచీశ్వరుండు ప్రకంపితశరీరుండును వి
స్రస్తభయచేతనుండును విస్రస్తహస్తశతకోటియునై పేరోలగంబు చాలించె
బృందారకబృందంబులు డెందంబుల నమందంబులగు భయంబులం బొంది వికల
తం బెగడుపడుచు నొక్కరుండు చను తెరువునం జనక వేఱొక్కరుండు చ
నక నలుదిక్కులకుం బఱవం దొడంగిరి మునిజనంబులన్యోన్యముఖావలోకనంబు
లు సేయుచు హాహాకారంబులు సెలంగ జటాభారంబులు వీడి నేలఁ దాఁకఁ దూలి
యాడ నొండొరులఁ గడవ నాలస్యంబు దక్కి పడంపడి వసిష్ఠకౌశికుల భీషణరో
షపావకవిస్ఫులింగంబులభంగంబులై చతుర్దశభువనంబులకు దుర్దాంత తాపం
బు వాపాదించునని యుగ్గడింపుచు దిగ్గన నిజాశ్రమంబులకు జనిరి వసిష్ఠకౌశికులు
నంతరంగంబులఁ గోపంబులు గాఢతరంబుఁడఁ దమతమ నివాసంబులకుఁ బోయి
రంత॥ చ॥ ప్రసవితకింశుకప్రముఖపాదపజాలము పాంథలోకసంత్రసనపరిత్రా

పకారణమునందితకోకిలకీరశారికా। భసలముచందనాచలనభస్వదుదారము
వచ్చెఁజైత్రము। ద్యుసమశరప్రతాపముమహాభ్యుదయంబునఁబొందుచూడఁ
గన్॥ వ॥ ఇట్టిచైత్రారంభంబున॥ తే॥ మహితబహుయజ్ఞదీక్షాసముద్ధురుఁడైన। యా
హరిశ్చంద్రనరపతిసాంగనియతి। వెలయనొకయజ్ఞమొనరించివిప్రతతికి। భూ
రిదానంబువెట్టినవారితముగ॥ వ॥ పెట్టుటయుఁదత్సందేశంబుఁ నియానందిం
చికపటకృత్యనిత్యతానిపుణుఁడగునగ్గాధినందనుండు॥ క॥ నాతలఁపుంకనకూ
లం। బైతనరఁగమిషముగఁగ్రతుహాసూనృతవా। క్చాతుర్యహరిశ్చంద్ర। క్ష్మాతలపతి
కడకునేవృడచనియొదవేగన్॥ తే॥ చనిప్రియంబుననాశీర్వచనములొసఁగి। ప్రీతి
పుట్టించియజ్ఞంబుపేరుచెప్పి। యగణితంబైనస్వాపతేయంబువేఁడి। తివిరిబొం
కింతుమదిలోనిధృతిగలంచి" వ॥ అనికృతనిశ్చయుండయి॥ ఉ॥ బుధ్యరవిందసూతి
మునిపుంగవుఁడప్పుడమేగదేవతా। రాధ్యకుగర్వవత్సకలరాత్కుసవల్లభకైతవ
క్రియా। సాధ్యకునిర్జరీజవలసత్తనుమధ్యకుసర్వవస్తుసా। స్విధ్యకయోధ్యకుస్వామ
లసీరమహాసరయూప్రభోధ్యకున్॥ వ॥ చనియప్పురంబుగనుఁగొనిప్రవేశించిరా
జమందిరద్వారంబుచేరిమహావైభవంబునఁబేరోలగంబున్నహరిశ్చంద్రనరేం
ద్రుంగనుంగొనుటయునతండత్యంతసంభ్రమంబునఎదుర్కొనివినయపూ
ర్వకంబుగానమస్కారంబులొనర్చి॥ తే॥ విమలమతినర్ఘ్యపాద్యాదివిధులఁ
బూజలొసఁగియుగ్గాసనంబుపైనునిచికేలు। దామరలుమోడ్చిజేరిచి। ముదంబు
పొదల। మునిశిఖామణియిచ్చుదీవనలుగాంచి॥ క॥ దురితాంధకారనవభా। సుర
బింబక్రూపాపిధేయగాధేయమహా। పరమతపోధననీసరి। పరికింపఁగలేరుమును
లుప్రాభవచరితా॥ తే॥ బ్రహ్మతోడనుసహామించిప్రాభవమున। మించిప్రతిసృ
ష్టిచేసిబ్రహ్మిభవించి। విమలతరకీర్తిఁగాంచినవేదమూర్తి। వగుచుఁబొగడొం
దితివితాపసాగ్రగణ్య॥ ఉ॥ కౌశికమౌనివర్యకడఁకన్ననుధన్యునిజేయఁగోరివేం।
చేసితిరేఁగృతార్థఁమతిఁజెందితిసాంగమహాధ్వరక్రియా। కౌశలపుణ్యసంపద
లుగాంచితిమించితిరాజకోటిలో। వాసికినెక్కితిందగినవాంఛితమెయ్యదివేఁ
డుఁడిచ్చెదన్॥ వ॥ అనినవిశ్వంభరాకళత్రునకువిశ్వామిత్రుండిట్లనియె॥ క॥ నరవ
రరూపముఁదాల్చిన। పురుహూతమహీరుహామృపురుడింపఁగనీ। సరిలేరువన
ధిపరివృత। ధరణీచక్రంబులోవదాన్యులుధన్యుల్॥ క॥ వేలుపుటావునుగున్మైదు।
పాలడిగెడుగీతిధరణిపాలయశశ్శ్రీ। లోకయొకయల్పదానము। వాలాయము
గాఁగనడుగవచ్చితినిన్నున్॥ క॥ సితకరమౌళికిఁబ్రియముగ। గ్రతువొక్కటియా
చరింపగడఁగితినీవాక్రతుతంత్రముసాంగంబుగ। హితమతినీడేర్పవలయునిన్న
మలతిలకా॥ క॥ జనుఁడుకరినెక్కిదేహం। బనయమునిక్కించిరత్నమంబరముస

[illegible]|చవవిడిచినంతప్రోవిదు|ధనమిచ్చినయధర్వ్యముర్యథావిధినడచుఙ్॥ వ॥ అను
టయునా రాజన్యుండతిధన్యుండనైతినన్నుమీరడిగిన విత్తంబు చిత్తంబురంజిల్లఁ
దృరితంబయిచ్చెదగొనుండనన నగ్గాధినందనుండు శిరఃకంపంబుచేసిమహాశ్చ
ర్యంబునుఁబొంది యామహాయిమ్మహానుభావునియనూనదానప్రభావంబింతయొ
ప్పనేయనివర్ణించుచునమ్మహీవల్లభునకిట్లనియె॥ తే॥ క్షోణినాయకనీమన
శ్శుద్ధిఁదెలియ । వలసియడిగితిఁగాకనీవంటిదాత। నిందువేఁడఁబ్రసన్నుఁడై
యుండమాకు।నిట్టిసమయంబులవుధనం బేమిఁబ్రాఁతి॥ తే॥ చాలనక్కఱయొదవి
నవేళవచ్చిపుచ్చుకొనియెదఁ బ్రభునీవిచ్చువిత్త। మింకమాఱుత్తరంబునీవేమిప
లికి।ననుసదాశివునానభూనాథతిలక॥ వ॥ నీకుఁజిరాయుర్నిరామయంబులు
నభిరామక్షేమంబులగుఁబోయివచ్చెదననియచ్చోట ముహూర్తమాత్రంబు
నుండకయకనిజాశ్రమంబునకుంజనియెనంత నమ్మహీవల్లభుండునుల్లంబునఁబె
ల్లువితర్కించి॥ తే॥ విత్తమిప్పుడుగొనిచన్నఁజిత్తమునవి। చారదూరుఁడనైకడు
సమ్మదమున।నుండఁగాఁగల్గునప్పుడైనునిచెనతఁడు । క్రోధమతినెట్టితటివేఁడు
నోధనంబు॥ క॥ వనరుహగర్భునకైనను। వనరుహలోచనునకైనవనరుహారిపు
జూ।టునకైనదరముగావ।మ్మునివరుకోపాగ్నికెవిరిమొనకట్టంగన్॥ వ॥ అనిమ
నంబునందలంకుచునిరంతరపరిపాలితమహీమండలుండైయుండె నంతనక్కడ
నితాంతకపటక్రియాధౌరేయుండగు నగ్గాధేయుండు వెండియునొక్కకపట
మతంబువిచారించియతిత్వరితంబున॥ క ॥నూతనజవసత్వంబుల। నూతనతనువ
ర్ణములనునూతనగతులన్।నూతనభంగులనొప్పెడి। కైతవమృగఖగచయం
బుగల్పించెన్నృపా॥ వ॥ ఇట్లనల్పకుహనాచాతుర్యంబునంగల్పించిపంచినమ్మృ
గఖగవ్రాతంబులుగణనాతీతంబులై యెక్కడజూచినందామయై యుక్కుమి
గిలియొక్కమొగింబిక్కటిల్లి పెక్కుదెఱంగులనత్యంతభయంకరకృత్యంబులం
జెలంగిఫలితంబులగు కలమాదిసస్యంబులుమేసి పడద్రొసిమట్టిమల్లాడియునా
రామంబులనిక్షుదండంబులు ఖండంబులుగావించియు గదళీతరుషండంబులువి
దళించియు మల్లికామాధవీద్రాక్షాదిలతావితానంబులు ద్రెంచియుగొమ్ముల
గోరాడితటాకంబులుపటాపంచలుగావించియు గ్రమ్మియందందకెందమ్మికొ
లంకులగలంచికాఱియపెట్టియుగోష్ఠంబుల గోవత్సనికాయంబులనపాయం
బునొందించుచుజనపదంబులమనుష్యులబొందివిచదిపియు బహువిధంబులగో
లాహలంబుసేయుటయుహాలాహలవిషజ్వాలంబులచేత దేవదానవానీకంబు
లుంబోలెననేకంబులుమహీప్రజాసంఘంబులహీనభయంబుల మొఱలిడుచుం
జనిహరిశ్చంద్రనరేంద్రునింగనుంగొనిసర్వాంగసంగతోర్వీమండలంబులగుదం

డు ప్రణామంబు లాచరించిన భూసురు ల్సహస్రాశీర్వదించి యిట్లనిరి॥ సీ॥ సదయుండ వై నేటితుద నాకమును నీవు పెంపు దీపింప బాలించుచుండ। సిరి తేరి బాధల నెన్న డు షాండకసీ చల్లదనము వీడు వేడ్క। దల్లిదండ్రుల యొద్ది తనయులగతి నాశ్రము ము వసించె లోకమెల్ల జీవహించి। భవనంబులను వెడ్షిపైఁ దీయుదడ బహుగుణి లేని పా డియు గూడు గలిగి॥ తే॥ క్రీడమై నెండ కన్నును నీడ కన్ను। నెఱుగక వ్నలదమ్ములపౌ త్రులసుతుల। గూడి సుఖమున న్నవారము తోరపు లౌదవ। సత్యసల్లాపయో హరి శ్చంద్రభూప॥ ఉ॥ జారులుఁ జోరులు న్వితలసత్యవిదూరులుఁ గ్రూరులున్దురా చారులు లేరు యాచకులు సాధుల బాధలొనర్చు భీకరా। కారులు లేరు లేరు మలిక ల్మషచిత్తులు మత్తులున్నరి। శ్రీరమణాగ్రగణ్య విపరింపభవత్పరిపాలితావనిన్॥ క॥ క్షితి సకలసస్యవతినై। యతిసాంద్రంబుగ ఫలించు నపమృత్యువు లె। ట్టితఱిం బ్రభవింపవు కడు। హితముగ నెలమూఁడు వానలెలమిం గురియున్॥ చ॥ చిరతర దేవతాగృహపిశేషమహోత్సవకృత్యముల్పరం। పరలుగ సాగు నెల్లపుడుఁ బల్లవపుష్పశలాటుసత్ఫలో। త్కరములఁ బొల్చు పాదపనికాయములింక వునిమజ్జలాంబువుల్॥ సరసుల నేఱులం బిదుకఁ జాలఁగ గోవులు మధ్యపూరముల్। సీ॥ ఇట్లు వర్ణింపఁ గనిష్ఠుకొన్నాళ్లుగో లెదరింపఁగఁ గొలఁది గాక। బ్రహ్మకైననుగ ణింపఁగ రాని పెకువ న్నెల మెకంబులును బుల్లులును నేల। యీనినయట్లు కోటా నకోటులు గూడి నారుణతరని నాదము లు చెలఁగ। జెఱువులు తోఁటలు చేలు గాలువలును నేపెల్లఁ దూలఁగ రూపుమాపి॥ తే॥ యాతమందలఁ గొందలఁ బందఁ జే సి। జనపదంబుల మనుజులఁ జపుమండఁ। గదల మెలంగ శంకించి కాపురములు। వికిచి వచ్చితిమో పృథివీకళత్ర॥ క॥ ఈమృగబాధలు మాన్పద। యామతిమమఁ బ్రోవవలయు హాలహాలాగ్ని స్తోమభయ మడిపి యమరులఁ। బ్రేమ న్రక్షించినట్టి మృడునివిధమునన్। చ॥ అనిఁ గృపారసంబు హృదయాంబుజహంబున సంజనింపన। య్యిలకులరత్నమిట్లను మహీప్రజలందఱి యంగఁ జూచి మీ। కనయము నింత మాత్రమునకై భయమందుచునుండ నేలయీ। ఘనమృగభీతి మాన్పెద సుఖస్థితి మీకొడఁగూడు నట్లుగన్॥ వ॥ అనియభయప్రదానంబొసంగి యమ్మహీప్రజా సందోహంబుల వీడ్కొలిపె నంత॥ ఉ॥ పంకజగర్భసీమ మధుపంబులు వృక్షము లందు బక్షులుం। బంకరుహాక్షులందు రతిభర్తయుఁ జేరి వసింపనొప్పె వ। ప్పంకరుహాప్తుఁడ స్తగిరిపైఁ గడుమందము లైన రశ్ములన్। మంకెనపువ్వుగుత్తి క్రియ మండలమంతయుఁ గెంపులీనఁగన్॥ చ॥ తరుణవయస్కుఁడై నహిమధాముని మీంద మనంబునిల్పి యు। బసతి దమ్నవృద్ధుచుమానఁ దలంచినఁ జాలసిగ్గునం। ద్వారి తగతి న్నింగినవిధంబుఁ బశ్చిమవార్ధిగ్రుంకె భా। సుగుణుఁడగు మద్యుతి శశిన

గగవికాసకేళీవిషయంబునకు౯॥ క॥ అనుపమతేజోనిధియగు దినపాథుని మహిమ
రాశి దేవిని చందంబున సాంధ్యరాగదీధితి గనుపట్టె వినకింశుకప్రసవరుచి౯॥
క॥ హేలాగతి విరహులపై నోలి న్రతివల్లభుడు ప్రయోగించు మహా నీలోత్పల
శరజాలము పేలిక దిమిరంబు నిశలం బొరిబొరిం బర్వె౯॥ క॥ వ్యగనాభీపరిపూ
రిత నగభిన్నమణిపేటికరీతి నలినభవాండం బుగనుం గొనంగ నబ్బెను। మిగులం
దమస్సముదయంబు మెండుకొనంగ౯॥ తే॥ యామినీచంద్రవదన వియత్సురేం
ద్ర నీలమణిపాత్రలో పలనించినట్టి । విమలఘనసారశకలసంఘములసంగఁ బ్రబ
బలె వతారతవితతులంబరమునందు॥ వ॥ అంత॥ ఉ॥ శంకరమౌళిభూషణము సార
సమిత్రుతోడజోడు మీ । నాంకుని మేనమామ కలశాంబుధికూరిమిపట్టి యామి
నీపంకరుహాయతాక్షిప్రియభర్త వియద్గృహమధ్యదీపమే। ణాంకుడు గాన
నయ్యెను దయాద్రిపయింపమి రేభసింహమై॥ క॥ నిండారుకళల హిమకరు। మం
డలము ప్పారెనయనమహామోదవగనా। ఖండలదిక్సతిమౌక్తిక। కుండలముననవి
మలకాంతికొమరు దలిర్ప౯॥ శా॥ కాశాకాశధునీతరంగచయనీకాశవ్యాపన్నట్టు
మై। కాసంగాముదిచకోరగా సకలదిగ్భాగంబులన్మన్మథుండేసెం బాంథజన
వ్రజంబులపయి౯జృంభించిలీలాధను। ర్జ్యా శారద్యమునివ్వటిల్లఁ బ్రసవాస్త్ర
శ్రేణులం బెల్లుగ౯॥ ఉ॥ వారణలేక యొక్కొ మొగివాంఛలు దీరఁగ సాంద్రచంద్రి
కాపారణ సేయుచుం బొదలెం బాయని వేడ్కఁ జకోరవారముల్। కైరవబాం
ధవోపలనికాయములోలి ద్రవించె నేలు లై । జారులు చోరులుం గడువిచారము
నొందిరి పాంథవారిధుల్॥ వ॥ ఆసమయంబున హరిశ్చంద్రధరణీవల్లభుండు త
త్కాలోచితకృత్యంబులు నిర్వర్తించి నిద్రింపం దొడంగెనంత॥ తే॥ కాముకేళి
పరిశ్రాంతిఁ గన్నుమోడ్చి। వేడ్క నిద్రించు విటవిటీవితతి బెదర। గుక్కుటంబులు
కొక్కొరొకోయటంచుఁ। గూయఁ జొచ్చెఁ గఠోరనిర్ఘోషణముల॥ సీ॥ చంద్రుఁ
డగ్దపు బిళ్లఁ జందానఁ బశ్చిమదిశ నిల్చెఁ గాంతి మందీభవించి। యొక్కొ టొక్కటి చి
క్కెఁ జుక్కలా కసమున నాడ కాడకుఁ గడునల్పరుచుల । విటవిటీతతుల పైవిష
మాయుధుండు రోషమెడలి బాణాసనమెక్కుడించె। వనములసింధుజీవనములం
జెలరేఁగెఁ గలయ్యంగ బహుపక్షికలకలములు॥ తే॥ కా. తుటుడివో మెగ్గృహదీ
పకళికలెల్లఁ జక్రదంపతులలరెనిర్వక్రలీల। నంబుజంబులు విరిసి రోలంబములకు।
విందులొనరించెఁ బ్రాభాతవేళయందు॥ మ॥ ధరణీశ్వరరాజి మ్రొక్కి శతపత్రం
బు ల్విజృంభించి సత్పరణశ్రేణులకెల్లనామెతలు పెట్టం జక్రవాకావళుల్। పర
మానందముఁ బొందబింబరుచి బింబశ్రీవిడంబింపనం । బరరత్నంబుదయించె
జంభరిపుహర్మ్యస్వర్ణకుంభాకృతి౯॥ వ॥ అనిన విని కొంతేయాగ్రజుండటమీఁద

దివ్యత్రాంతరంబెఱింగింపుమనుటయు॥ వ॥ అమరానోకహదానదానవవిపత్తి స్తాంఘ్రిసేవాకళా। కమనీయస్థిరభావభావభవరాకాచంద్రనీకాశవా శమరాళప్రతిమానసిమాలయశస్సౌభాగ్యభాగ్యప్రభా। వమురారాతిసమా నమానవిభవవ్యాపారపాథోనిధీ॥ క॥ మందారదానగుణసం। క్రందనసమవ ర్తివరుణకౌబేరదిశా సౌందర్యయువతివిలసిత। చందనచర్చాయమానసదమ లకీర్తీ॥ చామరము॥ వసుంధరాధరేంద్రధైర్యవారిజాననామనో జసర్వభూత లేశమాన్యచారువర్తనానటత్। ప్రసూనబాణవైరిమౌళిభాగవిస్ఫురత్సుప ర్వసింధువీచిజాలతుల్యవాగ్విసర్గధార్భటీ॥

గద్య॥ ఇది శ్రీమదాపస్తంబసూత్రపవిత్రకౌండిన్యమునిచక్రవర్తిగోత్రస కలసుకవిజనానీకమిత్ర దేచనామాత్యకుమార వినయవివేకవిద్యాలంకారశం కరకవినామధేయప్రణీతంబయినహరిశ్చంద్రోపాఖ్యానంబను మహాప్రబం ధంబునందుఁ బ్రథమాశ్వాసము॥

శ్రీరస్తు.

శ్రీకంఠాయనమః.

హరిశ్చంద్రోపాఖ్యానము - ద్వితీయాశ్వాసము.

శ్రీలలితలోచనాబ్జవి। శాలయశోరుచినికాయసదమలసుమనః। పాళీ సంవాసితదిగ్జాలాధమ్మిల్లమంత్రిబాచయరెల్లా॥ వ॥ ఆకర్ణింపుము పాండ వాగ్రజునకుమారకుండేయుండిట్లనియెనట్లు భానుమంతుండు ప్రథమసానుమం తంబునఁ గనుపట్టుటయునటమున్న మేల్కని యవ్వసుంధరావల్లభుండు సం ధ్యాద్యనుష్ఠానంబులు నిర్వర్తించి మృగయావిహారంబునకుం జనువాఁడై పురం బునం జాటంబంచిన॥ తే॥ వేటనాణెక్యముపకాం వెండిగుండు। వాయువేగంబు వెఱికుచ్చుకాయగరుడఁ। డడవిపోతులరాజుచితాంగిబొండు। మల్లెయునవొప్ప పెకురునామములవాని॥ మ॥ బలుకోలత్రాసుమధ్యముల్మహదురోభాగంబులుం బెద్దమూ। తులునుంగల్గిమృగేంద్రడింభములకుందుల్యంబులై నట్టిజా। గిలపుంగు క్కలహేమశృంఖములన్గీలించికోటానకో। టులవేగంగొనివచ్చిరాటవికులా టోపంబుపాటిల్లఁగన్॥ చ॥ గొలుసులఁబట్టిలుబ్ధకులకుఁ దిత్తశక్తిఁ గుదించినిల్పఁ గా। బలువిడినంఘ్రిలన్నయులుపల్మఱుఁదవ్వుచువీకమైన। భస్థలిగబళింపబా

బహువిధంబుల మోరలు మీఁదికెత్తికు। కరులు ఘనఘాంక్రియాధ్వనుల గాఢతరోద్ధత
నించెదిక్కులన్॥ సీ॥ కలుకులైనట్టి జుంజురు వెంట్రుకలు నిర్లుగవియు మేనులు కెం
పుగన్నుగవయు। గుఱుచ జేవ్రులు బొల్లు కురువిందపూసపేరులు నొంటియట్టచె
ప్పులు నుగలిగి। వలలును జెట్టుక్రోవులు బెద్దయుఁ గులుచదెబ్బలును బోనులు దీమము
లును। వసులు గసులు పోగువాఱు వెంట్రుకత్రాళ్లుబలు విండ్లునమ్ములు బల్లెములును॥
తే॥ బందివాటులు సీఁటెలు బట్టెసములఁ। బట్టకోలలు నాదిగా బహువిధముల।
సాధనమ్ములు ధరియించి శబరపతులు। వచ్చిరా ఖేటకక్రియావ్యసనరతులు॥ సీ॥
వ్యాఘ్రంబునైనను శీఘ్రబత్తరమిడి పొడిచెదమీఁటెలపూపు చెడక। శరభంబునై
నను సరభసంబున డాసి పదము లెన్నిదియైనఁ ద్రుంచెదము పొదివి। సింగంబునైనను
భంగంబు నొందించి జీవంబుతోన తెచ్చెదము పట్టి। భేరుండమును నైననోరెండసి
యుకనలి చేసెదము చాలబలిమి వెలయ॥ తే॥ సాహసంబున మత్తగజంబునైనఁ। గ
రటి తొండంబు తెగనటికెదము దేవ। నేఁడు చూడుము మావేఁట నేర్పులెల్ల। ననుచు
బంతంబులు ఆకకొండ ఆడిరవుడు॥ మ॥ తలచుట్టన్ జడసొల్లియంబులును నీలిద్దట్టీలు
జేకట్టుదం। డలువాకట్టులు ముప్పిడుత్తైకములన్నాకొల్పువశ్యంపు మం। దులునం
జోఁపుడుఁ గోలలుం గుఱుచ చేదుడ్లున్నుగ్రంబులై। చెలువారన్భటకోటి వచ్చె
మృగయాశృంగారమేపారఁగన్॥ వ॥ ఇవ్విధంబునన పరిమితకిరాతవ్రాతంబులు
సముద్భటభటానీకంబులుఁ జనుదేరనమ్మానవాధీశ్వరుండు దానును మృగయావి
హారసముచితశృంగారవేషం బంగీకరించి పుత్రకళత్రామాత్యసమేతుండై। ఉ॥
ధనదుని పుష్పకంబునకుఁ దా నెనవచ్చునటంచు లోకముల్। గనుఁగొనియెన్నఁ బొల్పె
సఁగి విద్రుమమౌక్తికవజ్రశిలకాంచనమయమున్ సువేగహయసంఘటితంబును
నైన తేరుసొం। పొనరఁగనెక్కి మిక్కిలి సముత్సుకతం బురబాహ్యసీమలన్॥ క॥
మాతలి దలఁపింపంగల। సూతుఁడు దనరథము గడపు చోబహుగతులం। జాతు
ర్యంబులు చూపఁగ। నాతని నేర్పులకుఁ జాలహర్షము వొదలన్॥ వ॥ కౌబేరదిశా
ముఖుండై కొంతదవ్వు చనియంతట॥ మ॥ కనియెన్ భూతలనాథుఁ డాటవికరాకా
చంద్రబింబాననా। జననిత్యోచితపుండరీకగవయస్తంబేరమాఖేటమున్। ఘన
శృంగాటమువర్షదోమిషపటలీగజన్నిద్రశాపేటమున్। వినుతానేకనికుంజకూ
టము మహావింధ్యాటవీవాటమున్॥ ఉ॥ మారుతపూర్ణకీచకసమాజరవంబులు
వమర్దానదీ। నీరజభృంగగానమృదునిస్వనవైఖరితోడఁ గూడియుం। పారఁగన
స్వనీనని వహంబులకున్ శ్రవణోత్సవక్రియా। గౌరవముల్ఘటించు నాధికంబుగ
విం ధ్యవనాంతరంబులన్॥ వ॥ వెండియుఁ బుండరీకతుండాలగవయగండభేరుండ
కంఠీరవసారంగభూదారభల్లూకలులాయప్రముఖనిఖిలమృగనికాయభయద

కరానూనధ్వానబధిరితకకుబంతదంతావళకణ్ఠీరవమహారాంతరాళంబును తింత్రిణీ తమాలతాళవటకుటజకపిత్థాశ్వత్థకోవిదారసిందువార మందారనింబ మందచందనమాకందమాతులుంగలవంగజంబుజంబీరవకుళక్రముకపనస బదరీమధూకమాధవీకింశుకశింశుపాశోకాదినానావిధపాదపశాఖాశిఖావిహారమాణమయూరకోకిలకీరశారికాకలవింకకపోతఖంజరీటకాకఘూకాద్యనేకశకుంతసంతతిప్రబలనినాదమేదురంబును నైయరుణగభస్తికిరణ పరంపరలకుం బ్రవేశింపదరంబుగాక కరంబుసాంద్రంబైయిసుకచల్లినంగ్రిందరాలకయిరులు గవియుచుంబసరుడాలువింధ్యవసుంధరాధరపరిసరారణ్యంబుదరిసిమృగంబులు మెలంగుపట్లరసిముల్లుతారువేయించిప్రోగువారించివలలు ఐదెరలునెత్తించిబోనులుదీమంబులునొడ్డించి॥ మ॥ ఘనబాణాసనమెక్కువెట్టిపటుదోర్గర్వంబఖర్వంబుగా।వనధిధ్వానముకంపమొందించుగుణనిస్వానంబుగావించియు।బ్బున నేసెన్ఘనభీకరాశుగతతుల్పుంఖానుపుంఖంబుగా।వనజాతాప్తకులాగ్రగణ్యుడుమృగవ్రాతంబులంగూలఁగన్॥ వ॥ ఇవ్విధంబుననత్యంతభయంకరంబులగు శరంబులంబఱపి వంగరంబుభీతిల్లియెల్లమృగంబులుతల్లడిల్లిపెల్లార్చఁగెనట్టియెడ॥ తే॥ మేదినీనాథశరహతమృగసమూహ। ఘనకళేబరజనితరక్తప్రవాహ।వితతి ప్రవహించెగైరికక్షితిధరేంద్ర।సానుసంభూతనిర్ఝరచయముఁబోలె॥ క॥ అంతటమృగయాకేళినిరంతరపరితృప్తినొందియవనీశుఁడతి। శ్రాంతుండైసెలవిచ్చినఁ। బంతముపఁగినాతపతుబుభటసంతతులన్॥ క॥ ఉవడిఁబెల్లార్చుచుఁగే।సరిశాబకసదృశరూపజయసత్త్వభయం। కరములగువేఁటకుక్కలఁ।బరపిడిచిన సవివధించెబహుమృగతతులన్॥ వ॥ తదనంతరంబవారునిబదచిహ్నంబులవెంబడిఁజనికుంజంబులదూఱిపొంచియున్నమెకంబులదుంచియువిశాలంబుల గుజాలంబులంబడఁజోపితగుల్లఱచికొనియుదీమంబులనొడ్డి యేమఱుపాటునంబొదివియుండవిసనకమఱియును॥ తే॥ స్థూలపవముగిడ్డులగుడువేసడములును బు।బాజుజలకట్టెజాలియుపైలయుఁబుజునోరణంబునునాదిగాఁబేరువడిన। వేఁటడేగలగిజికొనవిడిచికడిమి॥ తే॥ గ్రద్దయునుగాకికొఁజునుగక్కెరయును। గూబపావురంబుబెగ్గురుకొక్కెరయును।గొంగలావుకయాడేలుగుమ్మపెలిచ।పొట్టిపిట్టయుననఁగల్గుపులుఁగుగములు॥ క॥ తూలించివిపినమెల్లను। గాలించితదస్త్రవారిఁగ్రవ్యచయంబుల్। దేలించితనిసివేఁటలు। చాలించినరేశ్వరునకుసమ్మదమొదవన్॥ క॥ చమరీవాలములుగురం। గమదములుగజదంతములునగరికిటిసంజా।తములగుముక్తాఫలములు।నమితంబుగఁదెచ్చియిచ్చిరతివినయమునన్॥ వ॥ ఇచ్చిన నవిగాను యుంగైకొని।పియంబునంజం।దమతికిసమర్పించియావేఁటకాండ్రకుఁ

శ్రీసదనంబొసంగియబ్జసరుహాక్షకులుండు సరసవివేకరతుండు నత్యంతహి
తుండు మునినగు సత్యకీర్తిఁ గనుంగొని॥ తే॥ అనఘవర్తనవినుమృగయావిహార
కారణంబునఁదూరమే తేరవలసె। మనకునీ రాకసఫలమా మార్గ మొకటి। తెలియ
జెప్పెద సమ్మదస్థితిఘటిల్ల॥ లయగ్రాహి॥ కల్ల దెసదాగతినటల్లహరిదైత్యరిపుభ
ల్లమకుటప్రసవవల్లరిసముద్యత్ఫుల్లకుముదాబ్జనవహల్లకవసద్భ్రమరముల్ల
మునఁగౌతుకము వెల్లిగొనఁగన్నుల్ । చల్లఁగఁబయోధిప్రియువల్లభఁగనుంగొన్న
ముక్కొల్లలుగ ముక్తిరమ సెల్లపుడు మజ్జ। త్సల్లలితచిత్తులకుఁ బెల్లొసఁగు జహ్ను
మునితల్లజముతో రుతటినల్ల చదలేటికిన్॥ శా॥ తత్తీరంబున నిష్ఠమైఁ దపము దాఁ త్త
ప్రీతిగావించు భా । స్వత్తేజోరమణీయునంబుజమహాభూసంకాశునంహాకిప
యోభృక్ప్రశ్వసనుం బ్రసన్నగుణగంభీరున్వశిష్ఠున్ దయాయత్తస్వాంతున
రుంధతీవిభు సపయాఃకాంక్షుఁ జూడందగున్॥ క॥ అనిన్నృపతిదంశనాథుని । య
నుమతమునన రిగి కాంచెనను రాగము నెమ్మనమునఁ బెనఁగొనుచుఁడఁగ। ననుప
మముహసిష్ఠమౌనియాశ్రమ మెదురన్॥ వ॥ కనితత్ప్రదేశంబున॥ మహోద్రుగ్ధర॥
వరరుద్రాక్షప్రభూషాప్రజరుచిరతనున్యా వ్యఘ్రచర్మోత్తరీయుం। బరమధ్యా
నాంతరంగ ప్రణిహితశివునిన్ బద్ధపద్మాసనస్థున్। గరవిన్యస్తాక్షదాముం గనద
రుణజటాకల్పుభస్మాంగరాగున్ । జిరకాలోపార్జితాతిస్థిరవిపులతపశ్శ్రీగరి
ష్ఠున్వసిష్ఠున్॥ వ॥ కనుంగొని ప్రముదితస్వాంతుండై యమ్మహీకాంతుండు నిజకిరీ
టకోటిసంఘటితహరినీలరోలంబంబులు తదీయచరణారవిందంబులు చుంబింపస
ర్వాంగాలింగితమహీమండలుండై దండప్రణామంబులాచరించి కరకమలంబు
లు మొగిడ్చి నంగనుంగొని యమ్మునివల్లభుండిట్లనియె॥ చ॥ అపగతబుద్ధినింతమృగ
యావ్యసనంబునఁ గేళిసల్పఁగా। నృపులకు నీతిగాదు ధరణీశ్వరభార్యయు నీవు భీ
కరా। తపసమయంబునన్బహువిధంబుల దుష్టమృగంబులున్నయి। వ్విపినములం
జరించుట వివేకమె యాత్మఁదలంచి చూచినన్॥ క॥ సప్తోపాయధురీణత। సప్తవ్య
సనములు వదలి సదమలబుద్ధిన్। సప్తాంగరక్షణుండయి। సప్తాశ్వకులేంద్రమెలఁ
గఁ జనునరపతికిన్॥ క॥ మునిజనవినుతంబగున। మ్మనువంశంబునఁ జనించి మఱవంద
గునే। మను జేశనీతిమార్గము। వినునీతిజ్ఞునకు రాజ్యనిభవము వొదలున్॥ తే॥ ఇచ
ట వాలస్యముఁ జేసిన నిపుడపురికి। బొమ్ము వేగంబయింకొక్క బుద్ధివినుము। వ॥ ఉచిత
ప్రియుఁగౌశికమౌనియాశ్రమంబుపొంతకుఁ బోవకుమనుజనాథ॥ క॥ వుడమిం
గ్రోధులకానతి। వడిఁబెట్టినవాఁడతండు పరికింపంగాఁ । గడుఁగుటిలవర్తనుం
డెవ్వఁడు నాతని పేరికూరనంజకుమున్న పా॥ క॥ పరరంధ్రాన్వేషియు నిష్ఠురచ
రిత్రుఁడు నరయఁగాధిసుతుఁడతనివనంబు బహుణాంశువంశసాతిపై। తెసవైనను

వలనఁ జూర్ణఁగ ధీరవిచారా॥ వ॥ అనియుపదేశించి వీడ్కొల్పుటయు నావృత్తాం
తంబంతయుం దెలిసి విశ్వామిత్రుండు హరిశ్చంద్రమహీకళత్రుని దనయాశ్రమం
బున కరప్పించు నుపాయం బంతరంగంబునఁ జింతించి యనల్పకపటకౌశలంబు
ననొక్క మాయామృగంబును గల్పించి నదియును॥ సీ॥ నవఫేనరుచి నవ్వి ధవ
శానసంబులను నల్లఁగల్వల గెల్చు నయనములును। బద్మరాగప్రభఁ బగటు కర్ణంబు
లు కాంచనదీధితి మించు తనువు। మౌక్తికకాంతుల మలపించు చాలు తుహినం
బుతో డుతదొరయు కడుపు। మరకతచ్ఛవులఁ బురడించు ఖురములు పవనంబుఁ దలఁ
కించు పటుజవంబు॥ తే॥ గలిగి లీలావిహారంబు కారణముగ నవనిఁ జరియించు పం
కేరుహారియంక। మృగము గతినుండుటయు సంయమీశ్వరుండు। దానిఁ గనుఁ గొ
నీ కడు సమ్మదమునఁ బొంది॥ వ॥ హరిశ్చంద్రధరిత్రీవల్లభు సల్లన యొలయించి మదీ
యాశ్రమంబునకుం దెమ్మని పంచిన॥ క॥ తనతను కాంతుల దిక్కుల। మునుకొని
మెల్లెడలఁ బర్వు మఱియుచుఁ జనియె। ఘనచిత్రమృగము చయ్యనఁ। బనిపడి భూ
వరుని దృష్టిపథమున నిల్చెన్॥ చ॥ నిలిచిన భానువంశజుడు నివ్వెఱఁ గంది తదీయ విభ్ర
మంబులు పలుమాఱు చూచుచు నపూర్వమృగంబిది దీని మేను బి। ట్టలయర యంబు
నందఁ బమియల్లన ప్రాణముతోన పట్టి నిర్మలమతి యైన లోహితకుమారునకిచ్చె
దఁ గేళిసల్పఁగన్॥ వ॥ అని సారథిం గనుంగొని॥ ఉ॥ అల్లదె పైఁడియిఱ్ఱి ముదమారఁ
గఁ జూడుము దానిఁ గూడని। వెల్లవిధంబుల న్రథము హీనజవంబునఁ దోలుమన్న
భూవల్లభు రాజ్ఞ సూతుఁడనివార్యగతిం దగఁదోలె వాయువే। గొల్లసి తాశ్వ
యుక్తమయి యొప్పగు స్యందనంబు చయ్యనన్॥ వ॥ ఇవ్విధంబున రథంబు దోలిం
చిన మహారాయకుండు డాయం బోవుటయు నమ్మాయాకురంగంబు నిరాయాసం
బున॥ సీ॥ బంధనం బెడలి భూభాగంబుఁ జేరియుచ్చాలీలవిహరించు గాలి యిఱ్ఱి।
కుందేటితోఁ బొత్తుగూడక వచ్చినయాడు రాజబింబంబునడిమి యిఱ్ఱి। వీరభద్రు
నికృపవెండియును ద్యాప్తమైన దక్షమఖంబులోని యిఱ్ఱి। కుధరనందనవెండికొ
నీ విసర్జించిన చేతోభవారాతి చేతి యిఱ్ఱి॥ తే॥ ననుకరించుచు మిగులఁ బెంపగ్గలిం
ప। మంచిమురువు ఁ బరువు చుమదముముదము। పొదలఁ గనుఁగొను వారికిం బులు
కటిల్ల। నల్లనల్లన నడయాడెఁ బినవముగ॥ సీ॥ చేయూఁక కుప్పించి చివ్వన దాటు
చు గొమ్ములచే బయిచ్చింపుకొనుచు। బిత్తరంబులు గాగ బెదెముల్వారుచు మరిగిన
కై వడి మలసికొనుచు। గసవుపోచలు కసిగాట్లు గాగొఱుకుచు వివృతాస్యము
నజారవిడుచుకొనుచు। రికురికున దోక ద్రిప్పి జాడించుచు ఖురపుటంబు
లదలఁ గొట్టుకొనుచు॥ తే॥ నిగిడి పాఱుచు నంతంత నిలువబడుచు। నోడలికం
జూచికై చెట్లనొరసికొనుచు। సదరి యొక్కెడ మిన్నక బెదరిపడుచు। గువ

లయేశ్వరు నెలయించికొనుచు నరిగె॥ వ॥ ఇట్లరిగి విశ్వామిత్రుని యాశ్రమంబు
ప్రవేశించి మొఱంగి చనం జూచు దాని తెఱం గెఱింగి రోషించి కనుంగవ గెంపు జని
యింప నాత్రిశంకునందనుండు విశంకట భుజాబలంబున శరాసనం బెక్కు వెట్టి
మౌర్వీరవం బొనర్చి దర్వీకరభీకరంబగు శరంబు దొడిగి తెగసిండందిగిచి దృష్టిము
ష్టిధారేయుండై యేయుటయును వ్రేటునం దూలక వాతూలజవంబున నక్కు
రంగంబు కౌశికు సమ్ముఖంబునకుం జని యదృశ్యం బయ్యె విశ్వంభరావల్లభుండు
నాయిఱ్ఱి పసలంబడి వెఱ్ఱితనంబున నవ్వనం బెల్లం ద్రిమ్మరినవాఁడు గావున నితాంత
నిబిడాతపాక్రాంతుండు నుత్కృష్టిపాసావంతుండును నై మందశ్రమంబునం బొం
డిశీతలజలాన్వేషణాభిలాషియై చనిచని ముందట సీ॥ మందారజంబీర మాతులుం
గలవంగ కేతకీ చంపక కింశుకముల। మాకంద చందన మాలూర ఖర్జూర కోవి
దార మధూక కురువకముల। జంబూ వటాశ్వత్థ నింబ నీప కపిత్థ తాల తమాల హిం
తాలములను। దింత్రిణీ పాటల తిలకామలక దేవదారు పున్నాగ కర్బూరములను॥
తే॥ మఱియుఁ దక్కిన పావన క్ష్మారుహముల। బహువిధంబుల పూఁదీఁగె పందిరుల
ను। బ్రబలి విలసిల్లు కౌశికాశ్రమముఁ గాంచె। నుల్లమలరంగ మేదినీవల్లభుండు॥ తే॥
మానవాధీశ యా పుణ్యకాననమునఁ। దోయదశ్యామ ముని హోమధూమవితతి।
యంబరంబున నభినవంబైన నల్ల। పట్టు జగజంపు గొడుగు విభ్రమము వొసఁగు॥ ఉ॥
పంకజసూతి కైనఁ దలఁపం గడు నద్భుత మావహిల్లనే। శాంకకులాగ్రగణ్య విను
మాగమశాస్త్రపురాణముల్ నిరాతంకమునం బఠించు నెడఁ దాపసపుత్రులకుం
గవృళ్లొగిన్। వంకలు దీర్చి చెప్పు గోరవంకలుఁ జిలుకలు నవ్వనంబునన్। సీ॥ కడుఁ బ్రీ
తిఁ జన్నిచ్చు బడిఁ దప్పి తిరిగెడు లేడిపిల్లలకు బాలెంతపులులు। కంఠీరవంబులు గంధ
సింధురములతోడ మాటికిఁ జెలులాడుచుండుఁ। జిట్టెలుకలు గములతోఁ జెలుములు
వాటించుఁ బ్రియమున బావురుఁబిల్లి గములు। నీలకంఠంబులు లాలనం బొదవ బా
టించు గుంభీనస డింభకములఁ॥ తే॥ గ్రొండగొఱ్ఱియ పిండును గ్రోఁతిగమియు। మం
తనములుండుఁ బొరపొచ్చె మింత లేక। సాళువంబులుఁ బక్షులఁ గేలిసల్పు। గాధి
పుత్రుతపోవనవీధియందు॥ వ॥ ఇట్టి విచిత్రంబులకు బాత్రంబగు నవ్విశ్వామిత్రుత
పోవనక్షేత్రంబు నిరీక్షించి తదభ్యంతరంబున॥ సీ॥ సంఫుల్ల హల్లక జలజాత మకరం
దపానలోలాళినీ గానరవము। వీచిడోలా కేళి విశ్రాంత విలసిత చక్రవాక మరాళ
సముదయంబు। సతత కేళీసక్త సంయమి బాలికా స్తనకుంకుమారుణ స్వచ్ఛజల
ము। ప్రవిమల శశికాంత పాషాణ కల్పిత సోపానమార్గ సంశోభితంబు॥ తే॥ పవ
నకంపిత తీరభూభాగ విటపి పుష్పగుచ్ఛ పరాగ విభూషితంబు। మకర కచ్ఛప జల
జంతునికరయుతము। భూవిభుఁడు గాంచె నొక్క సరోవరంబు॥ తే॥ కాంచి మా

నవనాథుఁడుఁ గనయసుతుఁడు। దానుదత్తీరభూమిరథంబుడిగ్గి। దండనాథుఁడు
కరముకై వండయొసఁగ। సరసిఁదఱికివినిర్మలజలములుగ్రోలి॥ వ॥ కృతావగాహ
నుండై తత్సమీపప్రదేశంబునఁ బదీపించు పుష్పితమాధవీలతామంటపాంతరం
బునఁ గిసలయతల్పంబునఁ జంద్రమతీసతీలలామంబున్నదూరుపీఠంబుపధానంబు
గా శయనించి బాలరసాలపల్లవప్రకల్పితతాళవృంతంబున శీతలమందవాతూలం
బుసోఁకఁగ దిసివిసరుచుండ నాయకుఁడువదనారవిందంబవలోకించి॥ క॥ సడమలబ
హుపుష్పలతా। సదనవసద్భసలగానఝుంకారములన్। ముదమొదవించుచును
న్నది। యిదియేమునియాశ్రమంబొ యెఱుఁగఁగవలయున్॥ తే॥ అనుచుఁబలుకు
చుండంగనచటికపుడు। కుశసమిత్పర్ణఫలములు గోయనొక్క ఋషికుమా
రుండువచ్చి మహీశుతోడఁ జెప్పెనిది కౌశికునివనక్షేత్రమనుచు॥ ఉ॥ చెప్పినమేది
నీరమణశేఖరుఁడుల్లమునందు నెంతయున్। ముప్పిరిగొన్నభీతి మునిముఖ్యుఁడు గా
శికుఁడేమి సేయునో। యప్పరమేశుఁడే యెఱుఁగునంతయు నిక్కడఁ జూసి వేగనే
చొప్పనఁబోదమింక మనసుద్ది యెఱుంగకయుండనాతఁడున్॥ క॥ ఎక్కడి హేమ
శరంగం। బెక్కడిమృగయావిహారమెక్కడివిపినం। బిక్కడికేటికి వచ్చితి। మక్క
టమిక్కిలిప్రమాదమయ్యెన్నకున్॥ తే॥ నవవిరించియరుంధతీనాయకుండు। మ
ఱచితప్పియు గాధికుమారుఁడనము। చూరకుమీవని చెప్పె విశుద్ధబుద్ధిఁ। గోరినామీఁ
దివాత్సల్యగుణముపొదల॥ క॥ ఇచ్చోటఁదడయవలవదు। చెచ్చెరఁబురికేగుమను
చుఁజెప్పననేలా। వచ్చితినిమృగమువెంబడి। వచ్చునెపిధిఁగడవనెంతవారలకైన
న్॥ తే॥ ఏమిసేయువారమెక్కడికేగుద। మేదికార్యచింత యింక మనకు। మిగుల
మోసమయ్యె మృగయావిహారైక। కారణమున నేమిగాఁగఁగలదొ॥ ఉ॥ ఆముని
సార్వభౌముని దృగంతములించుక బేర్పురించినన్। హేమగిరీంద్రమైన ధృతినే పఱి
బిట్టుచలించు మ్రొగ్గు ని। క్ష్మామజయూథమైన నడుసంఘములైనను రాలు నాసు
ధా। ధామదినేశులైనఁ గడుఁదల్లడమందుదు రేమిచెప్పఁగన్॥ తే॥ శర్వరీశకళా
మౌళిగర్వమైన। నడఁచుకౌశికమౌని కేననఁగ నెంత। యబ్ధిలంఘింపనోపిన యుల
ఘుబాహుబలునికతిదుష్కరమె చౌటిపడియ దాఁట॥ చ॥ మలయజశైత్యయు
క్తములు మానసముల్వెలయోష్ణభానుమం। డలకిరణాతితీక్ష్ణములు నాలుక లెప్పు
డుమానికోటికిం। దలఁపననుగ్రహించినఁబితామహుఁ జేయుదు రల్పునైనఁ బే।
రలుకవహించి రేనికడునల్పుని జేయుదురప్పితామహున్॥ ఉ॥ ఇప్పుడువోయియ
మ్మునికులేశ్వరుఁడల్గకమున్నె చేరి వా। తప్పక సన్నుతించుచుఁబదాబ్జములకుం బ్రణ
మిల్లియుండమో। చప్పుడు సేయకీక్షణమసత్వరవృత్తిఁ దొలంగిపోదమో। యి
ప్పటికేదికార్యమది యుద్ధమతిం దగునాచరింపఁగన్॥ వ॥ అనివిచా[illegible]

తహూనసుండై యున్న యమ్మానవేంద్రుఁ గనుఁగొని యమాత్య శేఖరుఁడగు స
త్యకీర్తి విశుద్ధబుద్ధి క్రియాపాటవంబు దేటపడ వినయాలాపంబుల నిట్లనియె॥ క॥ భూ
కమలాప్తకులాగ్రణి మీ కేటికి నింత చింత మిన్నక వినుఁడు స్తోకమతిని వివరంబుగ
నాకుం దెలిసిన తెఱంగున విన్నవింపఁ దుక్॥ శా॥ భూపగ్రామణి వధికల్పక మహాం
భోరాశి గాంభీర్యరేఖా పారీణుఁడవ ద్రిధీరుఁడవు లోకస్తుత్యసత్యవ్రతాలాప
శ్రీవిభవోజ్జ్వలుండ విది యేలా చింతతరికించితిక్ । నీపైనన్నెను వారలుం గలరె
యో నిత్యప్రతాపోదయా॥ అదియునుంగాక॥ తే॥ శత్రుమిత్రత్వములు రెండు సమ
ముగాఁగఁ జూచి నిందాప్రశంసలఁ గ్రుక్కఁబడక యుబ్బ నొందక యుండవు లనాం
ఓఁచి పొగు మానసులకు నేల నృపులతో మచ్చరంబు చ॥ జనవర నీకుఁ గౌశికుఁ డెసన్నభ
య మేటికి నింత యాత్మలో నునువఁగ నా మునిప్రవరుఁ డుల్లసన్నంగృపవికల్పిల్ల
మీ జనకుఁ ద్రిశంకు నావరు విశంకట శౌర్యుని బొందితోడనే । యనుపఁడె దేవ
తాపురికి నారసి చూడ మహాద్భుతంబుగన్॥ క॥ విశ్వామిత్రుఁ డీ మీఁదన । విశ్వాసం
బేల నీకు వివరింపంగా । విశ్వార్థదాయకుండవు । విశ్వంభరఁ గలుగు మౌనివిత
తుల కెల్లన్॥ తే॥ సారవతనయి మద్విచారతమము । వరవివేకకళాదివాకరుని
చేత । నడఁచి యొకింత సేవు సౌఖ్యాన్వితముగ । నిద్రఁ బొందుము నిర్నపాయము
ద్రఁ జెంది॥ వ॥ అని పలుకు ప్రధానాగ్రగణ్యు సమగ్ర మనీషా విశేష భాషణంబు లా
కర్ణించి యమ్మహీకాంతుం డచింతావివర్జితస్వాంతుండై సంతాపంబుడిగి
నేత్రకమలంబులు ముకుళించి ముహూర్తమాత్రంబు నిద్రించి వాక్రువ్వ రాకర్ణిం
పఁదరంబుగాని భయంకరంబగు దుస్స్వప్నంబుం గాంచి బిట్టు బిట్టిపడి కలవరించు
చు ధైర్యంబవలంబింపలేక నలుదిక్కులు చూచుచు బాష్పజలపూరిత నేత్రుండును
బ్రకంపిత గాత్రుండును నై యొండెఱుంగక యున్న యన్నరేంద్రుం గనుఁగొని చం
ద్రమతి యతిత్వరితంబున॥ క॥ కెంజాయలనీనెడు కర। కంజంబునఁ గంకణములు ఘు
లుఘులు మనఁ భూమింజయుని వెన్ను చఱచుచు । నంజక భ్రమ యెల్లఁ దెలిపె నతిశ
యధృతినై॥ తే॥ ఘటితనిర్మలధూరిముక్తాఫలప్ర। కాండసౌభాగ్యనిర్జితగ
గనసింధు। కంకణంబైన నిజహస్తకంకణంబు। కడఁకనూడి చిరత్న గాఁబడిసి వైచి॥
సీ॥ ప్రాణేశ యేమఱుపాటఁ బూర్వంబిట్లు బిట్టు మేలుకని యేలయిట్టిపడెదు। శర
ణాగతారాతిజన పాలభయహరణాతిదక్షుఁడవు సమగ్రమతివి। దుర్వారమద
భూరిగర్వాంధ పరిపంథి బాహాబలారణ్యపావకుఁడవు। సప్తపారావారసంవే
ష్టితక్ష్మాచక్ర సంరక్షణ విచక్షణుఁడవు॥ తే॥ నిత్యసత్యవ్రతస్తుత్య నిరుపమాన।
సారగంభీరవాచా విశారదుఁడవు। ప్రబలధైర్యసుపర్వపర్వతమవీవు। భ్రాంతిఁ
బొందంగఁ దగునె నీకింత లోన॥ క॥ అని తన భ్రమఁ దెలిపెడు సతిఁ। గనిదుస్స్వప్నం

బుగంటిఁ గమలాసననే। వినిపింతుఁ దత్ప్రకారము। విను మీవని తెలియ ధరణివిభుఁడి
ట్లని యనెన్। సీ॥ గణిమయుఁ బగుసభామంటపంబున వైభవోన్నతి నేఁ గొలువున్న
వేళ। రోషారుణేక్షుఁడై రుచిరార్క తేజుండు ధరణీసురుం డొకఁ డరుగుదెంచి।
యదలించి ధరణిపై నస్మత్కిరీటంబు పడఁదన్ని నా తలఁబట్టి తిగిచి। కరమఱిసి దణ్డ
యావృత్తిఁ బురము వెల్వడఁదోలఁ బహువిధాపత్పరంపరలఁ జెంది॥ తే॥ యీశ్వరా
నుగ్రహంబున నేచిపిదపఁ బూజ్యసామ్రాజ్యవైభవస్ఫురణఁ గంటి। నను చుదు
స్వప్నపద్ధతి మనుజవిభుఁడు। సర్వమును జంద్రమతితోడ సరవిఁ జెప్పె॥ ఉ॥ చెప్పిన
సంతయుస్వికు శేశయలోచన కౌతుకంబు పె। ల్లొప్పమి నెంతయు న్భయము
నొందియనొందని యట్టులాత్మలోఁ। గుప్పళిగొన్న ధైర్యమునఁ గొంకక భూరి
వివేకశక్తివా। తప్పక పల్కెఁ ఛేరి వసుధావగుతోడఁ బ్రియోక్తివైఖరిన్॥ క॥ ఏత
న్మాత్రంబునకో। భూతలపురుహూత యింత పొలుపఱిమతిలో। భీతిల్ల నేల చెప్ప
వఁ। గౌతుకమొదవంగ వినుఁడు కలతెఱఁగెల్లన్॥ చ॥ అలుకజనించి వచ్చిన ధరా
మరవర్యుఁడు గాధిపుత్త్రుఁడు జ్వలచుకుటంబు దన్నుటలు చయ్యన రాజ్యవిభూ
తిఁ బాయుటల్। పలుచఱుఁ దన్నిమిత్తమునఁ బ్రాప్తము లౌను బహుప్రయాసము
ల్। గలుగు శశాంకమౌళికృపఁ గ్రమ్మఱ రాజ్యరమావిశేషముల్॥ వ॥ అని చంద్రమ
తి హరిశ్చంద్రుమనస్తాపంబు మాన్పి యూరడించుచుం డెనంతనచ్చట॥ క॥ కోపం
బున వెండియుఁ గపటోపాయంబొకటి యాత్మ నూహించుచు మా। యాపారీణ
తమీఱఁగ। దాపసవర్యుండు గాధితనయుఁడు వేగన్॥ క॥ మాతంగకుంభకుచము
లు। మాతంగకరోపమానమహితోరువులున్। మాతంగయానములుగల। మా
తంగవధూయుగంబు మహిమ సృజించెన్॥ క॥ అన్నలినాక్షుల వాలుం। గన్నులకె
దిరింపలేక తమునఁ గాదే। పన్నినభయమున బేడిస। లెన్నఁడు జలదుర్గభూముఁ
లేమఱ వెలచున్॥ చ॥ శివశివయావిలాసినుల చిక్కని చక్కని గుబ్బచన్నులున్। ధ
వళమరీచిబింబమున దల్పు మొగంబులుఁ గెంపుమోవులుం। గువలయకాంతిసంప
దల కుంగుదురైచ వెడందకన్నులున్। యువజన ధైర్యమూలములనొక్కటఁ బెల్ల
గిలంగఁ జేయు వే। సీ। కోదమ తేఁటులఁ దెచ్చి విదియచందురుఁ దెచ్చి విషమాస్త్రు
సింగిణివిండు దెచ్చి। కలువపూవులు దెచ్చి ఘనచంపకము దెచ్చి దాడిమీబీజసంత
తులు దెచ్చి। జలజరాగము దెచ్చి శష్కులీకలు దెచ్చి ధవళతాంబూలపత్త్రములు
దెచ్చి। శంఖంబు దెచ్చి బిసంబులు దెచ్చి నిర్భరశాతకుంభకుంభములు దెచ్చి॥ తే॥
పుష్కరోర్ములు నావర్తపులినములును। గదళికాస్తంభములు శాలిగర్భములు
ను। జిగురులును దెచ్చి కానిస్సృజింపరాదు। కమలజునకైన నాహంసగామినులను॥
క॥ ఆసీలవేణులకుఁ గల। గానకళానైపుణంబు గంధర్వసతుల్। జాననలకు లేదింత

య్యు। వీనులపండువులు సేయువిశదస్వరముల్॥ క॥ చండాలత్వముదక్కఁగ। నొం
డెబ్బయు వెలితలేనియొప్పులకుప్పల్। గుండలిపతియును జాలఁడ। ఖండమతిం దద్విలా
సగరిమ నుతింపఁగ॥ వ॥ ఇవ్విధంబునం గనుపట్టు చండాలబాలికాయుగంబు సృజి
యించి మాని శుండాలంబాసిల వేణులకిట్లనియె॥ సీ॥ పాటించి వినుఁడు నాపలుకులు
తెలియంగ గంధసింధురరాజగమనలార। చిత్తరివన్నెలు సెట్టిమీ చెంతయున్నాస
పరిబాగులఁ బాసఁగ నరిగి। జలజాప్తకులవార్ధిచంద్రు హరిశ్చంద్రు సద్భక్తి దర్శిం
చి సంస్తుతించి। సంగీతవిద్యాప్రసంగముల్ వచరించి మృదుమధురోక్తిసంపదలనె
ఱపి॥ తే॥ వివిధలాస్యక్రియాకళావిధులు చూపి చేరి సంతోషితస్వాంతుఁ జేసి యత
ని। నడుగరానిపదార్థంబులడిగి ధైర్య। హీనుగావించి బొంకించి యేగుదెండు॥ వ॥
అనుటయు వల్లెయని యప్పల్లవాధరలమ్మనిపల్లభునకుఁ బ్రణమిల్లి వీడ్కోలు సముల్లా
సంబున॥ సీ॥ చైతన్యమొందిన శాతమన్యవశిలాసికురుంబసాలభంజికలనంగ। సం
పూర్ణపూర్ణిమాచంద్రాస్యలై సంచరించు నీలోత్పలశ్రీలనంగ। జంగమత్వము
గాంచి సౌభాగ్యవిస్ఫూర్తి నుతిగన్నతాపింఛలతికలనగ। బాలుపుదీపింపఁ గ్రొ
దిగావించిన మకరకేతనుని ధేనుకలనంగ॥ తే॥ బదతులాకోటినినదసంపదలఁగ
దిసి। గిలుకుమెట్టెలచప్పుళ్లు గులుకరింప। గలికిరాయంచకోదమలగతులసొబగు।
వేలునొసపరినడకఁ జేగుదెంచి॥ క॥ చండాలికలసమాయుధ। శుండాలికలూరు
విజితసురుచిరకదళీ। కాండాలికలమృతాకర। ఖండాలికలాన్నపాలుఁ గనుఁగొని
వేడ్కన్॥ వ॥ అనుపమానవినయపూర్వకంబునం బ్రణామంబులొనర్చి కరకరమ
లంబులు మొగిడ్చి॥ మ॥ జయమార్తాండకులావతంసవిమతక్ష్మానాథనానాచసమూ
చయపాథోనిధికుంభసంభవసమస్తద్వీపవిన్యస్తభూ। రియశస్సంభవిజృంభ
మాణమతివర్ణింపన్సమర్థుండెయ్యా। వ్యయమై యొప్పభవన్మహామహిమయవ్యా
శానాధీశుఁడుఁగ॥ ఉ॥ నీరమణీయవైభవము నిర్జరవల్లభు గెల్చు నీమహా। దార
తపారిజాతవసుధారుహముం బ్రహసించు నీశుభా। కారము చంద్రమండలిముఁ
గైకొనకుండ నటంచు సూటికిన్। సూరిజనుల్నుతింప నినుఁ జూడఁగ వచ్చితి
మయ్య వేడుకన్॥ గీ॥ విపులధవళాతపత్రితవిమలకీర్తి। మండలుండవు మహితలా
ఖండలుఁడవు। నిన్నుఁ గనుఁగొనఁ గంటిమిన్నృపవరేణ్య! మత్పురాకృతపుణ్యకర్మ
ములకతన॥ క॥ వీణెలు వాయింపంగఁ బ్ర। వీణత్వము గలదు మాకు వినిపించెదము।
క్షీణతరగానవిద్యల। జాణలు గానలను మెచ్చి సంస్తుతిసేయన్॥ వ॥ అనితదీయ
హృదయానుకూలభావంబెఱింగి యాలీలావతులు గంధర్వనితంబవతులకుం బ్ర
తిబింబంబులై యత్యంతవిడంబంబున॥ సీ॥ వీణెలగవుసెనల్ వెడలించి చెఱఁగులమొ
టుఁగు రాఁగాయలమీఁదు దుడిచి। కుచకుంభముల మోపికొని తానములకును

జకఁగాఁ బవడఁపుసారెలొత్తి। శ్రుతిగూడఁ దంత్రులు సుడిగోళ్ల మీఁటుచు జీవా
ళి పట్టించి చెలఁగు రత్న। కంకణస్వనలతోఁ గరపల్లవాంగుళులల్లార్చుచును నేత్రు
లెల్ల మెఱసి॥ తే॥ మొనసి శ్రుతులేడు మూర్ఛనలను। గలుగు ముప్పది రెం
డు రాగముల వాని। మిశ్రముల శుద్ధసారంగ మేళనముల। మంద్రమధ్యమతారక
మానసరణి॥ శా॥ గానత్వైచ్ఛఁ గఁబాడింపుదోలకంగాఁ దాళమానంబులన్।
శ్రోణీరాథజయాంకసంకలితముల్ప్రాళాదిగీతావళుల్। వాణీపాణిసరోరు
హాంగుళినఖవ్యాపారలీలారణ। ద్వీణాసంచితపంచమక్వణకళావిఖ్యాతకంఠ
ధ్వనిన్॥ తే॥ ఆనవీనవివేష గానామృతమునఁ। బొదలి యెంతయు నాశ్చర్యమొదవ
నవుడు। వల్లకీదండములఁ బుట్టెఁ బల్లవములు। హారమణిపఙ్క్తి కరఁగి నీరయి స్ర
వించె॥ వ॥ ఇవ్విధంబునఁ బాడిన నవ్వెలివాడ చేడియల నిరుపమాన గానవిశేషం
బులకు బరితోషంబునొంది హరిశ్చంద్రధరిత్రీవల్లభుం డుల్లంబున సంతసిల్లి వార
లకనేకమణిమయాభరణంబులుం గురంగమదకర్పూరకాశ్మీరగంధసారతుషార
నీరాదిసారభద్రవ్యంబులుఁ బ్రియంబెసంగ నొసంగి వీడ్కొలుపుటయుఁ జూచి
మందహాసంబు చేసి యగ్గోసంగిపడంతులమ్మహీకాంతునకిట్లనిరి॥ గీ॥ పదార్థం
బులేల ధాత్రీశ మాకు। వివిధభావజ్ఞ మతకళావేది వీవు। బడలితిమి చాల నిబిడాత
పంబు చేత। నీసితచ్ఛత్ర మొసఁగి మన్నింపవలయు॥ చ॥ ధరణితలేశ నీ గొడుగు ద
క్కఁగఁ దక్కిన వస్తువుల్పరం। బరలుగ నెవ్వి యిచ్చినను బర్విన తాపము పాయ నే
ర్చునే। పొరిఁ బొరిఁ గాయు నెండఁ గడుఁ బాకెఁ, శరీరము వేఁడిమాయెడ.। గరు
ణవహింపఁగాఁదగు నఖండితదానకళాధురీణతన్॥ క॥ అనుటయు నామాటెత
లంగనఁగొని యుత్సాహముడిగి ఘనకోపముతో। మనుజాధీశ్వరుఁ డిట్లనుఁ। గను
గ్రేవలయందుఁ గెంపు గడలుకొనఁగన్॥ క॥ పుడమిఁ బయిఁ దొల్లి యీగతి। నడిగిన
యాచకులుగలరె యనుచితమతిమీ। రెడదల నిబ్బరికింపక। గొడుగడుగుట యె
ట్లుకండ్ర క్రొవ్వుననన్నున్॥ క॥ ప్రేమంబున యాచకులకుఁ। గామితవస్తువుల నొ
సఁగు కాలమునందున్। భూమీశులకిడరానివి। చామరయుగళంబు గొడుగు చ
ర్చింపఁగన్॥ చ॥ కడునభిలాషమీరు నడుగంగఁ దలంచిన చామరంబులున్। గొడు
గును దక్కఁ దక్కిన విగోరఁదు వస్తువులెవ్వియైన నే। నెడపక యిత్తు నావుడును హీ
నకుతూహలముప్పతిల్లన। న్నడంతులు పల్కిరిట్లనుచు భానుకులోద్భవుతోడఁ జ
య్యనన్॥ ఉ॥ శీతలవస్తుసంతతుల చేత నడంపఁగవచ్చుఁ గొంతయా। యాతపతా
పఖేదము ధరాధిప మన్మథబాణఘాతసం। జాతవియోగతాపమునఁ జాలఁ గృశ
త్వమునొందు మమ్మున। తొఁకతుకలీల నీ బిగువు కౌఁగిటఁ జేర్పు రతిప్రసంగతిన్॥
వ॥ అనుటయుఁ గర్ణపుటంబులం గరంబులు చేర్చి యవ్విమలచరిత్రుండు శివస్మరణం

బుచే స్త్రీప్రచండరోషంబునఁ జండాలబాలికం జూచి మీరలర్థిన్ ముద్రాధారిణుల
నితరసాత్కారంబు సేయ నేరక యూరకున్న నింగితం బెఱుంగక మదిరాపానవికా
రంబున శరీరవిస్మృతిం బొంది విప్రలాపంబులు పల్కెదరని వెండియు నిట్లనియె॥
తే॥ వర్ణ్యచస్పృశ్యలకుఁ దగరు మీరు। మీకుఁ గౌఁగిలియిమ్మన మెలఁతలార। పలుక
నాలుక లెట్లాడె భయము లేక। తెలియ మీజాతి యెంత బుద్ధియును నంత॥ క॥ చూచి
నమీయందిప్పుడు। యాచకముద్రావిశేషమాత్రంబున్। దోఁచదు మీ రెక్క
డిమా। యాచండాలాంగనలో మహాద్భుతమరయన్॥ క॥ ఆయతకారుణ్యంబున
నీయపరాధంబులును సహించితిఁ గనవ। న్యాయోక్తి లేమి పల్కెన్। గోయుదు
నాలుకలు మిమ్ముఁ గొంకక యలుకన్॥ చ॥ అనుటయు వాసరోరుమహదశాత్ములో
కింతయు శంక లేకయు। బ్బునమదగర్వము ల్పొదల భూపతి డగ్గఱి పెక్కుభంగు
లం। గనుఁగవలాగ్నుమున్వివిధకాముని కారవిధానకృత్యముల్గాని కొనిచూపుచు
న్నతియుఁ గోరియకారణహాస్యలీలలన్॥ సీ॥ పారిఁ బోఁకగింజలఁ దప్పు జంబు లెగ
యఁగేళీసరోజాతము ద్రిప్పికొనుచుఁ గడకంటిచూపుల బెడఁగొందు వీనులతో
డవులో వ్యానచకోరంద్రోచికొనుచు। దోర్మూలరోచు లుద్రుళ్ళు గింశలు వెట్టఁదివ్వు
టమైఁదఱుములు దిద్దుకొనుచు। నాసపరిబాగు గానాసలఁ గసూరికాతిలకంబు
లాయ్యనతీర్చికొనుచు॥ తే॥ వలుదనునుగుబ్బచనుదోయి వెలికిఁదోఁపఁ। జిలుఁగు
వలిపెంపు బయ్యెదచెఱఁగులొత్తి। పొసఁగ లేఁజెమటారంగ విసరికొనుచు। మస
లుచుండిరి శృంగారమహిమ చెలఁగ॥ క॥ ముద్దులు గురియుచు మురియుచు। సిద్దపుట
ద్దములలోన నీడల యొప్పుల్। పెద్దయుఁ జూచుచుఁ బైకొని। గద్దతితనమున విలాస
కళలు దొలంకన్॥ ఉ॥ విందులు గాఁగఁగాఁ బుటవీధులకుఁ బికనాదలక్ష్మికిం। బొం
దులు గాఁగఁ బల్లవిక పుంగవమోదకశోభివృద్ధికిన్। మందులు గాఁగఁ జొక్క
చనుమందమనోహరవిభ్రమంబులం। జిందులు వాఱుచుం జిరుగు చేతులఁ దాళ
ములొత్తి యాడుచున్। తే॥ ధరణిపతి డాసి నరవాలతెఎకుఁదామ। తివిరి మో
హించి వచ్చిన యువతిజనుల। రతులఁ జేల్పక పూని తిరస్కరించు। టరసి చూచినఁ
గారాదు పురుషులకును॥ ఉ॥ కావున మమ్ముఁ బ్రేమమునఁ గౌఁగిటఁ జేర్చి రతిప్రసం
గలీలావిభవంబు నన్నుపహులకశాసిపుణత్వము మీ అనన్యథా। భావములు జ్జగించిని
రపాయసుఖస్థితిఁ బొందు రూపరే। ఖావిధుబింబ మన్మథుని గర్వము సర్వముఁ బా
యునట్లుగన్॥ క॥ అంభోజముకుళసముకుచ। కుంభంబులు రాయిడింపఁ గోరిక
లలరన్। బుంభావరతుల నిసుఁగడు। సంభావించెదము మాకుఁ జను వీవలయున్॥
తే॥ మానవాధీశయీలతో మందిరంబు। రవ్యమైయున్నది చ్చోటు రతివిహార।
యోగ్యమీరీతిఁ దడయంగను చితమగునె। రమ్ము విరహానలమున కోర్వంగ లేము॥ వ॥

అనియివ్విధంబునం బ్రేలుచువాలుఁగంటుల మహీపాలు కేలు కేలం గీలింపన ద్వే
గించుటయు నాలీలావతులతలం బెట్టించి గినిలింప పతిప్రతిమానుండగు నబ్బ్రాను
పంలాభరణంబు తాలిమిఁ దొఱంగి యమ్మాలెతలనుదంబుడి పెదననిదర్వీకరశీకర
తరకశాఘాతంబులం గాయంబులు జర్జరీభూతంబులు సేయం దొడంగినం గ
నుంగొని యమ్మాత్యప్రంగవుండగు సత్యకీర్తి కదియం జను దెంచి కరసరోజంబు వట్టి
పెమ్మెట దొలంగం దిగిచి పోవైచి మనంబునం గారుణ్యంబు పూరించి నిలిచి॥ మ॥
జననాథోత్తమ యేఁడు మంద్ర సముసీచందంబునం బగ్రతం। గినియం బాడి యే
శిక్షకర్హ మెవితర్కింపన్న రోజేక్షణల్। వినుమీవల్లినదుర్మదోద్ధతమహావిద్వేషి
రాజ్యశ్రీ సైన్యాసికాయంబుల మీఁదఁ గాక తగునే యుష్యపదేశంబులన్॥ క॥ త్రిద
శేంద్రసదృశ నవీ। సుదతుల వారింపఁ బూనుచో నవ్వదలంపన్। వదనాగమరంటి
కోదశుల। విదళింపఁగఁ బూనునట్టి విధమై యుండున్॥ సీ॥ ఈ వెలందులకలప
మ్మ్యోగలభి యమభూమీతలాధీశుల కేశనములె। యీ పంకజాక్షుల యెలవంక
బొమలహంకారవద్వైరుల కామునకములె। యీ కీరవాణుల కోకస్తనంబులు
మత్తారిగిరిదుర్గమండలములె। యీ రాజముఖుల మృదూరుదండంబులు కపటవి
ద్వేషులకనికరంబులె॥ తే॥ ఈ పడంతుల కడకంటి చూపుల హిత। మనుజనాయకసు
నిశితమార్గణములె। వీరి గోపింపదగునె యుర్వీకళత్ర। కృపదలిర్పఁగఁ జూచి రక్షిం
పవలయు మ॥ వలదీరోష మమానుఁడీతగదు వాక్యంబులాలింపుఁ। డర్థులబ్రి
తృత్యులరీతిఁ జూచిన మహాదోషంబు పాపించును। జ్వలత్కీర్తిశ్వరయాచకప్రకర
ద్రక్షాంతము యీ వేళ న్వలయున్నాక శేముషీపథమున స్వర్తింప శాంతస్థితిన్॥
తే॥ అనుచు హితబుద్ధి మతిని ప్రియంబు మీఱ శాంతుఁగావించి మరలించె సచివుఁడు
వధిపు। నంకుశంబున సూఁదిన యంతభద్ర। దంతి మరలించునట్టి చందము దలిర్ప॥ క॥
పదనంతరంబ ప్రియము న్సదమలవాగ్వృత్తి వెలయఁ జంద్రమతియుం బె। ల్లా
ప వెడమతినై పుడమున। హృదయేశ్వరు మోమునుచూచి యిట్లని పలికెన్॥ సీ॥ ఎన్న
నైనను వింటి మేమ హీతలమునఁగనకసారంగంబు గలదనంగ। నాయి త్రి వెంబడీన
విముసనిచ్చోటికేగు దెంచితిమి విహీనబుద్ధి। నెక్కడి మాలెత లేతెంచిరీ తా
పసాశ్రమభూములకుఁ జితంబు। చండాలబాలికాజనములకేటువంటి చక్కద
నంబెట్లు సంభవించె॥ తే॥ విశ్వసింపంగఁ దగునె వివేకులకును। భూమిపాలక యి
ది గాధిపుత్త్రుకపట। కృత్యమింతయుఁ గాకున్న నిట్టియద్భు। తము లిగలుగంగ నే
ర్చునే తలఁచి చూడ॥ క॥ అప్పుడు వసిష్ఠమహాముని। విపులకృపాగరిమ బుద్ధివిల
సిల్లంగా। నుపదేశించిన పలుకులు। నృపవర తారాఁణమయ్యెనిపుడిచ్చోటన్॥
అనిపలుకుచుండ మాతంగకురంగలోచనలకడఁ దలంగిచని॥ సీ॥ మురువేది

వాడినమోముఁదామరలును గడు నొప్పిపొందిన కాయములును। కొప్పులువీడి చి
క్కులుపడ్డ కురులును వీతరాగము లైన వాతెఱలును। జఘనమండలమున జాఱిన
చీరలు ఘనరక్తసంసిక్త కంచుకములు। కరఁగిన యంగరాగములును మిగుల ఖండ
ములైన కర్ణతాటంకములును॥ తే॥ బాష్పధారలఁ దోఁగిన పయ్యెదలును। ప్రీలిము
క్తాఫలంబులు రాలుసరులు। కలసి నాదంబు లెడలిన కంఠములును। గలిగి యత్యంత
దైన్యంబు గ్రందుకొనఁగ॥ క॥ త్రిజగత్పవిత్రుసేవక। జననేత్రుఁ దపోవిశిష్ట గాత్రు
సముద్యన్నిజతను తేజోవైభవ। విజితప్రాభాతమిత్రు విశ్వామిత్రున్॥ చ॥ కని
మునిచంద్ర యీధరణికాంతుఁడు మమ్ము మహోగ్రకోపియై। కినుక మనంబులో
మిగులఁ గీల్కొనఁ దోఁతుల మొత్తు కైవడిం। గొనకొని మొత్తె సమ్మెటలఁ గొంకక
నిర్దయవృత్తిఁ జేసి మొ। త్తినఁగడు నొచ్చి వచ్చితిమి దిక్కు దలంపఁగ నీవు నావుడున్॥
శా॥ ఏమేమీ మిము ఘోరవధముఁ దుదాసెం తేనహంకారియై భీమస్ఫూర్తిఁగ
శాభిఘాతముల చేబిట్టలన్ నొప్పించెనే। యేమాడ్కిన్ ధరియించువాఁడొ యిఁక
నూహింపంగఁ గల్పాంతవే। ళా మృత్యుంజయ ఫాలనేత్ర శిఖిలీలం బన్వమత్కో
పమున్॥ వ॥ అని త్రిపురాసురవీరుల పయింగవియు ఫాలలోచనుం డనుం బోలె
నాభీలరోషావేశంబునం గరకమలాక్షమాలిక నేలంబడవైచి కనత్కపిలాంగా
రశంకనంకురింపం జేయు దృగంతంబు లంతంతకుం గెంపులీనుచుండ సమీపవాసు
లగు తాపసజనంబుల మనంబులు తల్లడిల్లఁ బ్రచండదండంబు కేలంబూని జటాభా
రంబు దూలియాడఁగ టిమండలంబున వల్కలాంబరంబులు వీడం బండ్లుగొఱుకు
చుఁ బదంబులు దాటించుచుఁ జనుదెంచు విశ్వామిత్రుం గనుంగొని హరిశ్చం
ద్రుఁడు మృగేంద్రంబుఁ గనుంగొనిన కరికలభంబు చందంబున నత్యంతభయంబు
నఁబొందె॥ ఉ॥ మనసామ్రాజ్యవిభూతులెల్ల నిఁక నిమ్మౌనీంద్రుచేఁ జాలనా। శనముం
బొందకయుండ నేయని మనస్తాపంబు దీపింపనా। య్యనఘాగ్ర్యాయుతుఁడైయె
ధుర్యుఁ డనుచు సాష్టాంగంబు దండంబు పెట్టినఁ గోపంబునఁ దన్నె భూరమణుకో
టీరంబు బీరంబునన్॥ ఉ॥ తన్నినమానసాబ్జమున ధైర్యము కింతయు జాఱనీక యు
త్యున్నతభక్తితో వినయ ముబ్బఁగ వెండియు మ్రొక్కి తెల్విమై। నన్నరనాథపుంగ
వుఁడు హస్తసరోజయుగంబు మోడ్చియు। ద్యన్నవభాను తేజుఁడగు తాపసకుం
జరుఁ జూచి యిట్లనున్॥ చ॥ అనఘచరిత్ర మీమృదుపదాబ్జము మామకరత్నయుక్త
కాంచన మకుటంబుతో నొరసి చాలఁగ నొప్పివహించె నేనొన। ర్చిన యపరాధ
మేమి యిటు సేయఁగ నానతి యిందు నావుడున్। మునికులముఖ్యుఁ డిట్లనియె మో
మరుణాంబుజకాంతినీనఁగన్॥ శా॥ ఓరీ రాజకులాధమా నృపులు లేరో వేఁట రా
రో మద। క్రూరాభీలమృగాదులందు నమరో ఘోరాటవులేవా మా। యూరా

షంబుఁ గలంచి జంతుతతి నాయుం జేసి యస్మత్కుమా। రీరత్నంబులు వేఁడవచ్చి
నను వారిన్ సోఁదినావేమిరా॥ క॥ ఒక పాదమునఁగ నేటికి। సకలాంగంబులను నోర్చె
సాహసవృత్తిన్। మొక మోడక నీ చేసిన సకులటికృత్యములు మాకు జెప్పింపంగన్.
క॥ ధరణీశ చంక దుడ్డుచు। శరణార్థియును నెదు మాటసరివచ్చె మునీ। శ్వర బాధ
కము గునీదు శ్చరితము పరికింపమి గులసాహసివర యున్॥ చ॥ ఇలఁగల రాజులెల్ల
భజియింపమహాప్రతిఁ జక్రవర్తివై। యలరుట యెల్ల తాపసజనాశ్రమభూ
ముల కెగ్గు సేఁత కే। తులువ భ్రష్ట వివేకమతి దుర్నయమార్గ యనివ్విధంబునన్। మే
లఁగఁగ నిను నెవ్వఁడు సమిద్ధమతిన్ సెలవిచ్చె జెప్పుమా॥ ఆ॥ అసిమిలో నిదొకటి
యమ్మెడిదొకహటి। నీ చరిత్ర మెల్ల నేఁడు తెలియు। వచ్చె మాకుఁ గపటవర్తనుఁడ
వు నీవు। చేసి నిన్ను విశ్వసింపఁ జనునె॥ చ॥ నృపతులు తొంటివారలు విజృంభణలీలఁ
జయూస మేతులై। విపినములన్ వినోదగతి వేట మెయిం జరియించుచుండరే। తపసు
లయాశ్రమంబులకుఁ దద్దయు నీవలె విస్మరక్రియం। గృపహృదయంబులో వదలికీ
డుదలంపరుగాక యెన్నడున్॥ క॥ మా యాశ్రమసారంగముఁ। బాయక వెను వెం
టఁదగిలి బడలించుచుఁ గ। ర్వాయత్తచిత్తమదమున। న్యాయంబా నీకు మద్వనంబు
చూరంగన్॥ చ॥ అలరులు రాల్చు చందలిరుటాకులు ద్రుంచుచుఁ బక్వమైన స। త్ఫల
ములు గోయుచున్ వివిధపాదపశాఖలు పట్టియూఁచి ప। క్షుల బెదరంగఁ దోలుచు
విశుద్ధసరోవర వారిపూరముల్ గలచుచు గాసిసేయు పలుగాకులమాన్ప వునీదు
భృత్యులన్॥ వ॥ అదియునుంగాక॥ మ॥ మరి నాపెంపుడుకూఁతులై వెలయు నీ వ
తంగవామాక్షులం। గరిణీయానలఁ బల్లవాధరల రాకాచంద్రబింబాస్యలన్। సర
సాలాపకళావిలాసనిధులన్ సంగీతచాతుర్యలం। గరుణాహీనతఁ బట్టిసమ్మెటలష
లహంగొట్టగాఁ బాడియే॥ తే॥ ఆశ నర్థింపవచ్చిన యట్టివారి। కీప్సితార్థంబు లి
చ్చుట యెల్ల మాని। నెట్టుకొని బిట్టు వాపోవఁ గొట్టు టెట్లు। రాజ్యమదమున నన్నుఁ
దిరస్కరించి॥ క॥ వికసితశిరీషకోరక। సుకుమారశరీరసారశోభాన్వితలన్। మ్రొ
క మోటమింత గలుగక। యకటా మోఁదంగఁ జేతులాడెనె నీకున్॥ ఉ॥ . మామక
రోషవహ్ని పలుమాఱు నను బ్బఁదోడంగెఁ బేర్చెని। వే మెఱుఁగింక నా యెదుర నె
క్కడికేగుదు దుర్మదాంధయా। హైమవతీమనోరమణుఁ డడ్డము నిల్చిన నిల్చ సం
దియం। బేమియు లేదు పూనినిను నిప్పుడె ప్రాభవహీనుఁ జేసెదన్॥ వ॥ అనిన నమ్మ
హీపతి సంవర్తసమయ సమవర్తియుం బోలె మహోగ్రమూర్తి యై యున్న
యమ్ముని చక్రవర్తిం గనుంగొని తదీయ తను ప్రభాపటలంబు మిఱుమిట్లు గొలుప
భయభ్రాంతుండై యేమియుం బలుక నేరక నివ్వెఱపడి యూరక యున్న నాభూ
[illegible] దేశంబు [illegible]

కవతిఁ యగుసత్యకీర్తి యిటనియె॥ సీ॥ మనుజేశ నీవుమూఢునిరీతిని జెలమిన్నక క్రమఁ బొందియున్నవాఁడ। వాపదప్రాపించునప్పుడు ధైర్యంబువిడువకమిగుల వివేకబుద్ధిఁ। జెలివిమై మెలఁగంగవలయు మానుషమున దైవికమటమీఁదఁదప్ప దెవుఁడు। గావుననిమ్మౌనికంఠీరవముఁ జేరి ప్రార్థింపుమేనపరాధిననుచుఁ॥ తే॥ గాలకూటవిషాగ్నులఁగడచునితని। భీషణంబైనదుర్వారరోషవహ్ని। యితనిపేర్విన్నఁదలఁకుదురేమిచెప్ప। హరివిరించిపురందరాద్యమరులైన॥ క॥ తానుప యిందూఁచిచూచిన। వానికికంకణులకెత్తువచ్చునితఁడో। వాసరవల్లభవంశజ। యీసంయమిఁబోలఁగలరె యెచ్చోఁదపసుల్॥ మ॥ కరుణాపాంగసరీక్షణస్ఫురణనీగాధేయుఁడొక్కింతయా। దరవృత్తింగనుఁగొన్న యంతటన మోదంబారఁగల్యాణముల్। దొరకున్ మానవలోకసంతతికి నస్తోకప్రభావుండు భూ। వరయీపుణ్యుఁడునగ్రగణ్యుఁడరయ వ్రాచంయమశ్రేణికిన్॥ ఉ॥ నావుడుఁదెవ్విఁబొందినరనాథశిఖామణి ప్రేమహ స్తరా। జీవయుగంబు మోడ్చిముని శేఖరుఁగన్గొనియో మహాత్మనన్। గావఁగదయ్య నావలనఁగల్గిననేరములెల్ల మాటికిన్। భావములోఁదలంపకయపారకృపారసమాననుండవై॥ క॥ మీకినుకకెదిరినిల్వఁగ। నాకుఁదరంబగునెత్రిభువననుతశశిరే। ఖాకల్పశేషతల్పులు। నాకంపమునొందిభయమునందుదురనినన్॥ తే॥ తనయుఁడజ్ఞానియైచేయుతప్పులెల్లఁగన్నతండ్రికిలోఁగొనికరుణఁగావఁ। జనదెయటుతూఁటిమూరకుఁజంద్రహాస। పెత్తుదురె యేల నామీఁదనింతకినుక॥ తే॥ మూఢమతిఁజెందియపరాధములుగడంగి। నేనొనర్చితిఁజాలనజ్ఞానిననుచు। వానినన్నిటిలోఁగొనివత్సలతన। నుగ్రహింపుముమానిజనాగ్రగణ్య॥ శా॥ మీగోపంబనుశేషపన్నగము నామీఁదన్వడె నాగనో। కారుణ్యాత్మకనేమహాభయమునంగంపించుచున్నాఁడనన్। జేరన్మ్రని బలికాతలపైఁ జేచేర్చియార్చినా। నేరంబుల్హృదయంబులోనిడకమన్నింపంగదే మ్రొక్కెదన్॥ తే॥ ప్రాపుశరణంబువేఁడెడువానినెట్టి। దుష్టశాత్రవునైనశిష్టవర్య। యెగ్గులెన్నకమతిభయంబెల్లనుడిపి। ప్రోచుటయయుత్తమంబుకార్ణ్యమతిని॥ తే॥ తాపసోత్తరునీదుచిత్తంబునాదు। భాగ్యమింద్రాదిదేవతాప్రణుతిఁగన్న। నిన్నుశరణంబువేఁడెదనీళ్ళముంపు। పాలముంపుమువేయును బలుకనేల॥ వ॥ అనిహరిశ్చంద్రుండు సుతసతీసమేతుండై మహీతలంబునఁజాగిలిదండప్రణామంబులతిప్రేమంగావించి లేవకదీనభాషణంబులనన్యథాశరణం నాస్తి త్వమేవశరణంమమయనుచుఁబ్రార్థింపఁగొంతసేపునకునమ్మునిదంతావళబాక్షింతదయనిజస్వాంతంబునంగీలుకొల్పి శాంతభావంబువహించుచునారాజశేఖరునిమహాభావంబుమదిలోమెచ్చుచునతనిశిరంబుకరంబుననెత్తిలేవెత్తిలేవనెత్తి లేవెత్తి యిట్లనియె॥

తే॥ నీవు చేసినదోషంబు నీకయుండె దీర్ఘరోషంబు మాకు నింతేసి యేల। మొగ
మునందున్న నీదైన్యముద్రఁ జూచి। కరుణ జనియించెఁ గాచితి ధరణినాథ॥ క॥
ఘనుఁడవగుకతన నీ చే।సినదుండగములు సహించి చేపట్టితి నే। మనుజేశ యిం
క నాచె।ప్పిన వాక్యం బొకటి సేయు ప్రియము దలిర్పన్॥ ఉ॥ శ్రోణితలేశ నాయను
గుఁ గూఁతుల వర్ణనసేయ నోపున। ప్రాణసివువ్వబోఁడులను బల్లవపాణులఁ
క్షీరరుసైకత। శ్రోణులఁ గీరవాణుల మరున్మణివేణుల సర్వలోకక।ల్యాణుల నీకు ని
చ్చెదఁ బ్రియంబున వారిఁ బరిగ్రహింపుమా॥ క॥ నా పలుకుల్లంఘింపక। భూపా
లక వారిఁ బ్రీతిభోగినులను గాఁ। జేపట్టి మమత నేలినఁ। గాపట్యము లేక నిన్నుఁ గా
చెద నెపుడున్॥ తే॥ సూర్యకులవర్య నీమనస్థయిర్య మెఱుఁగ। వలసి యూరక పలి
కినపలుకు గాదు। మాకు నానందమొదవ సమ్మానవతుల। నాదరక్రియఁ దగఁ బెం
డ్లియాడవలయు॥ వ॥ అని యివ్విధంబునఁ బలుకు నమ్మునీంద్రు వాక్యంబులమ్మౌలైక
ర్ణపుటంబులకు నసహ్యంబులగుటయు నమ్మహీవల్లభుండుల్లంబున నదల్లడిల్లి
డిల్లపడి యెల్లవిధంబులఁ గపటకృత్యంబులు గల్పించి యికనెల్లరితపసి సేయును
పద్రవంబులా సాదింపక యున్నె లవుదొలంగి పోవనీయండే గాంచిన దుస్స్వ
ప్నఫలంబు మిన్నక తొలంగునే యని కౌశికునిం గనుఁగొని॥ తే॥ క్షత్రియత్వంబు
వర్జించి సంయమీంద్ర। తగునె నాకిప్పుడీ మాటలెతలవరింప। నంటఁ గా రాని యు
న్వయంబకట యెట్లు। తెలియకీ మాటమీరానతిచ్చితిరిట॥ సీ॥ అనిన విశ్వామిత్రుఁ
డవనీకశత్రునిఁ గినుక జనింప వీక్షించి పలికె। వివరించి చూడ భూవిభులకుఁ దప్పవు
ఘనతర నిరయదుఃఖములు ధరణి। నాథ రాజ్యాంతాసినరకాణి యని పలుకు సల
లితస్మృతివాక్యసరణి వినవె। కావున నాయాజ్ఞ నీవెలివాడఁ జిగురాకుబోఁడుల
దగవరించి॥ తే॥ పూజ్యసామ్రాజ్యసౌఖ్యసంభోగమహిమ। చెందుటయు బుద్ధి దీ
నికిఁ జింతయేల। నెమ్మిఁ బరలోకసౌఖ్యంబు నమ్మి నేఁడు। దొరకు లాభంబు విడుచు
వేఁదుఱుగలఁడె॥ ఉ॥ నేరవు సౌఖ్యమొంద ధరణీప యజీర్ణముఁ బొందు నంచు
నాహారము మాని పెల్లొదవు నాఁకటిచేఁ గృశమై చరించుటల్। సారవివేక చేతల
పంజయ్యనసీ యెలదీఁగెబోఁడులన్। గౌరవలీలఁ గైకొనుము కాదనుమీ మతిసం
శయింపఁగన్॥ తే॥ పసిఁడి మేడలలోన బూఁబాన్పులందు। బొసఁగ నీ యిందువద
నలఁ బొంది తేని। బొందితోడ నెజంభారిపురికి నను తం। ననఘ వర్తనుఁడగు భవ
జ్జనకునట్లు॥ తే॥ అనిన మనుజేంద్రుఁ డిట్లను మునివరేణ్య। మతుల లాచారమెడలి యా
మానవతులఁ గూడియుండుట వివరింప నోడ విడిచి। వదరుపట్టిన యట్లపో త్రిదశ
వంద్య॥ తే॥ కులము దిగదాచి యీ మాటలెతలవరించి। కాంచు గీర్వాణలోకసౌ
ఖ్యంబులొల్ల। బంతమున రాజ్యమైన వర్జింతుగాని। చలముకొని యెన్ని చెప్పినం

గుణమునిమౌని॥ సీ॥ అనిశభూవరరత్నమగుఁ గాక నీవింకఁ దిరుగఁ గాడినమహా
దేవుఁ డాన నీసర్వరాజ్యంబు నేఁటికో వజిఁ దీతఁడ యొక మాకిస్తు ధారవోసి। సా
మ్రాజ్యసంభోగ సౌఖ్యంబు మాకోర్కి నీకారణంబున నేఁడు దొరకె। గరిమఁ దో
రణములఁ గట్టుకకి తేవాసిజనులఁ బంపులయు సంతసమున తే వసుధ ప్రజలకుఁ
దగ వానవాలు గాఁగ। నెలమి నీయుఁ గుళ్లీయకము చూపనపు నాయు రైశ్వర్య పు
త్రపౌత్రాభివృద్ధిఁ బొందుమా చంద్రతారకశశ్వాణ వెలయు॥ వ॥ అనుటయు వి
శ్వామిత్రునకు విశ్వంభరాకళత్రుం డిట్లనియె॥ మ॥ తగ మీయూనతి సేయుకం
టెను బళ్లోస్తబైనపుణ్యంబలి జగతింగల్గునె వాక్బంధురతపస్సామ్రాజ్యసిం
హాసనంబుగు సుప్రాభవలీల నెక్కి మిగులం బొల్పాది బ్రహ్మర్షివై। దిగధీశ
స్తుతకీర్తిఁ గాంచినమహాతేజస్వివీ వారయక్॥ క॥ మీకోర్కిఁ సలుపఁగలుగుటఁ శ్రీ
కరబహువృయ్యగ్యచిరతరలక్ష్మిఁ జేకొనుటగాదె మునివర। యాకల్పము గాన
నేఁగృతార్థుండ నైతిఁ॥ ఉ॥ శ్రీకరదివ్యచుండమునిశేఖర మెన్నటి దాఁక ము
న్నమీ। రేలిన భూమి గాదె యిది యిమ్మెయి నన్ననఁ నేల క్రమ్మఱం బాలన సేయ చరింప
మఱిఁ బాయక వాంఛజనించె నే సభా। పాలల నామనోరమణ సన్నిభ గైకొనఁ డె
ల్లరాజ్యముక్॥ తే॥ తెల్లముగ మన్నవశ్యద్ధిఁ దెలియఁ గోరి। పలికెద రు నాకు మీకేమి
ప్రాంతియస్థిరంబులైనట్టియీ నహీరాజ్యసుఖము। లనినధరణీశుఁ జూచి యమ్మ
నివరుండు॥ మ॥ నెలవిం బొలుఁగ నవ్వుచుం బకైవాత్తేశించి యీ నేర్పుమాటలు
మందఱ సాగి రావు పెఱచోటం గాని భూపాల రా। జులలోనన్ని నుసత్యవా
క్ష్ణి యతుండంచుం జెప్పఁగా నాజ్ఞగం। బులయందున్నిన చుందు మప్పలుకు దాఁ
బొంక వ్యేనీపట్టునక్॥ సీ॥ ఇనవంశమున్నీ నీవిచ్చేదనని పల్కి జాఱవాడఁ గనీకుఁ
జను నె యిపుడు। మిన్నకచవనిత్యానిన్నని ధ్యాలాపశీల తారతుఁ గాఁగఁ జేసి
కాని। వృషభుపల్కితి వా స్తిమీ రేఁగఁడఁ నినను బోయెద మా టలు వేయు నేల। యని
పల్కి చూడంగ నా వేళఁ జంద్రమతీకాంతభూకాంతు దిక్కు చూచి॥ తే॥ తపసి
గావించుక పటకృత్యంబుల నెడి। యెదురలఁ దగిలితిమిఁ క నేల యొండు తలఁపు। లేమి
పలుకం గఁ జూచినభూమిరమణ। బొంక దొరయని ధైర్యం బు పూనవలయు॥ క॥
మీరిఁక నేమియుఁ బలుకక। ధారుణి యంతయును గాధితనయునకిచ్చటక్। ధారా
పూర్వకముగనని। వారితమతి నానతిండువసుధాధీశా॥ క॥ మితభాషణుండు సం
భృత। విత తార్థచయుండునగుట వివరింపఁగ సూ। నృత సంపదయును వితరణ।
చతురతయును గోకాదెసజ్జ నుఁడె. దుక్॥ చ॥ మనుపర యోచన నృపముఖ్యు
ల నేకులు చప్ప చేసినక్। జనవర వారిలోన విలసన్మణి పారగు లెవ్వరైన సొం పునఁ
దమ వెంటమంటి మొన మోపఁగఁ జాలిన యంత మేరయుం। గొనిచని రేధరాతల

ముకొంకతమీయిల దానమిచ్చుచోన్॥ క॥ భూమితలమెల్ల మాయా। వామనవ
టుమూర్తికైన వనజాక్షునకుం। బ్రేమంబున బలి యొసఁగఁడె। యామరతరువి
తరణక్రియాదీపితుఁడై॥ ఉ॥ ధీ ధిరైనశిపుత్రనకతిప్రియలీల ధరిత్రియొక్కఁడెక్కఁడన్। జే
నేఁడుమీరయిచ్చినఁ బ్రసిద్ధయశస్థితివాఁడు పూసియుం। భోగధివేష్టితక్షితివిభుత్వ
మమీరఁగఁ దానమేల భూ। దానముఁ బోలలేవు మఱి దానములెవ్వియు మానవే
శ్వరా॥ క॥ దశదానంబులలో పల। పశదాధికమహిమ నొప్పు వేల్పులలోనం బశు
పతిగతి భూదానము। వశమే తత్ఫలము తెలిసి వర్ణింపంగన్॥ క॥ వసుధేశ పా
త్రదానం। బొసఁగంగాఁ గల్గెమీకు సర్వీచక్రం। బసదృశవితరణమహిమం। బెసఁ
గంగా ధారఁ బోయుఁడెలమి దలిర్పన్॥ వ॥ అనిసుజహృదయానుకూలంబును నఖి
లభువనభరితయశోమూలంబును సత్యసత్వాలవాలంబును గాఁబలుకు నన్నిలవే
ణివాక్యంబులాకర్ణించి యమ్మహీకాంతుండు సంతోషితస్వాంతుండై॥ క॥ ఆ
హా యీ సతి విహిత। వ్యాహారము లెంతయొప్పె ననుకూలవరా। రోహాలుగలిగినఁ
బతులకు నూహింపనలభ్యవస్తువొకటియుఁగలదే॥ క॥ తనచేయుధర్మమున
ను। మనమున వేఱొండు తలఁపు మాని ప్రమోదం బొంగఁగూడ మెలఁగ నేర్చిన। త
నుమధ్యయొకవాని పాలిదైవంబరయన్॥ వ॥ అనిపలికి తూర్ణంబుగ సువర్ణకలశం
బులఁ బావనజలంబులు దెప్పించి దేవబ్రాహ్మణక్షేత్రంబులుదక్కఁ దక్కిన ధాత్రీ
తలంబు సర్వంబును మామమహేశ్వరప్రీతిగా మీకు సమర్పించితినని యేర్పడం బ్రి
యపూర్వకంబుగాఁ గౌశికునకు ధారవోసె నయ్యవసరంబున॥ సీ॥ సాంద్రసౌరభ
ములసకలదిక్కులయందుఁ గురిసెను మందారకుసుమవృష్టి। దివినాదితేయవాది
త్రనిర్ఘోషములు గర్ణసౌఖ్యంబులుగఁ జెలఁగె। గంధర్వగానముఖ్యక్రియా
సహితంబులప్సరోనృత్తంబులతిశయిల్లె। సంకనరుంధతీహృదయేశుఁడెసఁగి యిం
చునభోవాణివాక్యములు చెలఁగె॥ తే॥ నపుడు గాధిసుతుండు ధరాధినాథుఁ
జిత్తసమ్మదమొదవ నాశీర్వదించి। వింతగాఁ బెంచి దుగ్ధాబ్ధివీచికాస। మానవాహా
పరంపరామహిమ వెలయ॥ వ॥ అనినవిని కౌంతేయాగ్రజుండట్టిమీఁదివృత్తాంతం
బెఱింగింపుమనుటయు॥ మ॥ కరహాటాంధ్రకళింగవంగరవణీకర్ణాటపాంచాల
బర్బరహూణసింగమనాల తాంతశరసౌరాష్ట్రాంగకాంభోజఘూర్జరసౌవీర
విదర్భకోసలపయోజాతాననాదర్పకా। కురుకాశ్మీరమరాటలాటవిలసత్కో
కస్తనిషన్నమథా॥ క॥ మందరపర్వతధీరపు। రందరవిభవాభిరామ రతిరమణకన।
త్సుందర కైలాసశర। కంధరసంకాశవిమలకమనీయయశా॥ స్రగ్విణి॥ లింగ
మాంబాసుతా లేలిహానైకపా। దాంగదధ్యానలీలాత్మగాంగేయగ। ర్వాంగ
నానతకీహరిజిహ్వస్థలీ రంగసారంగదృగ్రాజిమీనధ్వజా॥

గద్య ✻ ఇది శ్రీమదాపస్తంబసూత్ర పవిత్రకౌండిన్యమునిచక్రవర్తి గోత్ర సకలసుకవిజనానీకమిత్ర దేచయామాత్రకుమార వినయవివేకవిద్యాలంకారశంకరకవి నామధేయప్రణీతంబైన హరిశ్చంద్రోపాఖ్యానంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము. ✻

శ్రీరస్తు.

శ్రీకంఠాయనమః.

హరిశ్చంద్రోపాఖ్యానము - తృతీయాశ్వాసము.

శ్రీమహనీయప్రాభవ। హేమాచలరాజధైర్య్యహితబంధుజన।స్తోమా మరధాత్రీరుహ।భామాజనపుష్పభల్లబాచయమెల్లా॥ వ॥ ఆకర్ణింపుము అప్పాండవాగ్రజునకుమారకుండే యుండిట్లనియె॥ క॥ ఆపగిదింగౌశికుఁడిమ।హీపతిపీడొనుచుమునికులేశ్వరుఁడరిగెన్।భూపాలకమణి యునయోధ్యాపురమునకేగిసముచితస్థితినుండెన్॥ ఉ॥ ఆమఱువాడు కౌశికమహామునియుగ్రకృతకాల్యకృత్యుఁడై। ప్రేమదలిర్పశిష్యజనబృందముఁగొల్వవసుంధరాధిప। గ్రామణిపురానిబాలకసమకట్టునపాయము చాత్మలోపలన్। వేమఱునగ్గడించుచును వేడుకనయోధ్యకువచ్చెఁజెచ్చెరన్॥ సీ॥ వచ్చిసర్వంసహావరుఁ గాంచిదీవింపనత్యంతభయకంపితాంగుడగుచు। గద్దియడిగ్గిభూకాంతుండుసాష్టాంగదండప్రణామంబుతగనొనర్చి। మణికుంభపూర్ణనిర్మలజలంబులనర్ఘ్యపాద్యాదులిడి మధుపర్కమొసఁగి।సకలవైభవముల సామ్రాజ్యసింహాసనాసీనుఁ గావించియుతుణంబుతో సచివసామంతకింకరజనులఁబ్రజలు। వేగరావించివారితోఁ బశదవాక్యసరణిఁ గౌశికునకుమహీచక్రమెల్ల। ధారవోసినమాఁగనెమంతయును జెప్పి॥ క॥ లోకములకెల్ల నేలిక। యీకౌశికమౌనివర్యుఁడీతనిపదనా। ళీకములుఁగొల్చియుండుఁడు। ప్రాకటతాత్పర్యమినయభక్తులుపొదలన్॥ తే॥ సుతసతీయుక్తముగనేను ధృతితలిర్ప। విపినభూములకేగెద వేడ్కననిన। నధికశోకాతురాత్రైవారల వనిభతన్ నడుగుఁదమ్ములకెరఁగియిట్లనిరిబెదరి॥ ఉ॥ సల్లలితప్రతాపఘనసత్యవచో... వాకలాపమీ చల్లదనంబునంబ్రకీసమ్మదమొందఁగ నేటిదాఁకనే। మెల్ల [illegible]

నుంటిమి యేపు చూపుమిక॥ క॥ దారుణశార్దూలము లమునను సారంగములట్లమము
విచారింపక యీ క్రూరుఁ డసకునప్పగింపఁగ। నేరూపున బుద్ధి నోడ మెఁగ్గ పవదలీ
స్రుపా॥ సీ॥ రుచిరాగ్రపల్లవారుణజటాపటలంబొ పాండుభసితత్రిపుండ్ర
కంబొ లాలితమృద్రాక్షమాలికాజాలంబొ హారిసారంగచర్మాంబరంబొ సు
రుచిరస్ఫటికాక్షసూత్రవితానంబొ మండితదండకమండలువులొ మహాసిద్ధజ
పహోమములు మంత్రతంత్రంబులొ తరుణదర్భాంకుర స్తబకచయమొ॥ తే॥ తపము
సంతతమౌనముద్రావ్రతంబొ కందమూలంబులొ వ్రతోపకరణచయమొ। యీ
డి ఫలనేపాయుకుందు సంయముల కేల। వసుమతీనాథసామ్రాజ్యవైభవములు॥
ఆ॥ ఇతనిచిత్తవృత్తి నెఱిఁగి మే మేరీతిఁ గొలుచువార మధికకోపి యితఁడు। విపి
నములవరేణ్యమీ వెంటఁ దోడ్కొని। యరుగవలయు మమ్ముఁ గరుణ ననిన॥ ఉ॥ తో
యజగర్భతోడఁ దులఁదూఁగఁగ నొప్పెడు పుణ్యమూర్తిగా। ధేయుఁడు మీరలీ
తనియుదీక్షమహత్వమెఱుఁగలేరు గాఁక। గే యవసుంధరాధరము గెంటిన గెం
టునమర్త్యసన్నుతా। మేయతపఃప్రభావమున మిక్కిలికోపి మునీంద్రకోటి
లోన్॥ తే॥ బ్రతుకవలసినఁ బ్రతికూలభాషలుడిగి। వాదు విడివినయమున నడవ్వఁ
డనుచు నుచితభంగుల వారలను నడించి। మనజనాథుండు మునిశిఖామణికి మ్రొ
క్కి॥ చ॥ వినయము కోడ భూప్రజలు వేయువిధంబుల సేవ సేయఁగాఁ। మునికుల
ముఖ్యవైభవసమున్నతి రాజ్యము సేయుచుండెఁ గనేఁ జని మొదనన్న లేనగవు సారె
కు వానంపకజ బున్। జననము నొందనిట్లు ఒక సంయమివర్యుఁడ వార్యవైఖ
రిన్॥ చ॥ ఇలకునధీశ్వరత్వము వహించిన నాకు ధరించుటొప్పఁగా। నలబడి నేఁగు
మీకివియసహ్యము లేటికిఁ దాల్పనిండు నిమ్మలమతినంచు నాత్మననుమానము లేక
తదీయరత్నభూ। షలునిఖిలంబు గైకొని యొఁజయ్యననిదియుచిత్తవృత్తియై॥
తే॥ కైకొనినఁ దాల్మి గలఁగ భూకాంతుఁడవుడు। సుతసతీయుక్తుఁడై గాధిసూ
నుపాదపద్మయుగళికి మఱియు భక్తి మ్రొక్కి। పురము వెల్వడియల్లనసరుగు
నెడను॥ సీ॥ త్వరితబున్పృష్టఁ గూడఁబఱతెంచియల్లన నలుకజనింప సంయమివరే
ణ్యుఁ। డలరాజునిని మేముయజ్ఞార్థ మడిగిన ధనము సీమీఁద నేయునిచినార। మా
విత్తమీయక పోవంగఁ జూచెదు బిఁదివివేకములోని చేతలంప। ధరణీశ మఱచి నిఁదలఁ
పింపవల దెయ్యద్రవ్యమునకుదురా శ యేల॥ తే॥ ఋణముదీర్పక యుండుటగు
ణము కాదు। మంచివారికి విదివివేకించి చూడ। నందులో పలమిగుల బ్రాహ్మణుల
సొమ్మునపహరించినఁ బ్రాపించు నత్యఘంబు॥ క॥ భూవల్లభ ముని ధరణీ [illegible]దేవున
కొడఁబడిన స్వాప తేజముపిదపక్ష। వే వేగనీకయుంకిలి। గావించినఁ దలఁపద్దాని
కల్లసమ్ములొప్పవన్॥ తే॥ ఎఱుఁగకోదవించె నేనియ్యునినకు లేశమిప్షదత్తాపహార్య

ణముగ్విశ్వాసనకు| జాలఁగల్మషమొదవుసంశయములేదు। మఱచిసర్వంబుఁబట్టినఁగ అపకున్నె। చ॥ అనిననృపాలుఁడమ్మునికులాగ్రణిఁ పల్కెదుక్రూరవాక్యముల్ పసకర ముఖ్యముల్ యాత్మఁగడు వేదననొందుమనోమహాత్మ। ద్ఘపతరరాజ్యసంపదలు దా చ సర్వమునీకునిచ్చితిన్। వసివివహింపకిట్టుదగునాయపరాధములెన్నమాటికిన్ । చ॥ ఉడుపతిమౌళిమూర్తి వసియొండుదలంపుఁబమానిభక్తినీ। యుడుగులఁగొల్చికీర్తిమహామాధ్యుఁడనయ్యెదనంచునున్నా నా। యెడహృదయంబులోఁగృపప్రవహించితపోధనవర్యసారెకుం। బెడదలుచుట్టియుప్పుబట్టుఁ బెట్టకయుంటెటఁదృష్టిబాంచుమీ॥ వ॥ అనిబాలకురంగంబునాలోకించి నాభీలశార్దూలంబునుం బోలెనమ్మునిశార్దూలంబు రోషాకారంబువహించి హమ్మనిచదకించియిట్లనియె॥ తే॥ నెయ్యముసడఁదోల్గి నీవుమాకిమ్యకొసిన। ధనము వేఁడినఁ ట్లాడఁదగునె నీకు। సత్యవాచాధురీణత జరపెదేని। విత్తమంతయుఁ దెచ్చి వేవేగనిమ్ము॥ క॥ ఇల బూన్పద్రవ్యమునకు। నెలవుగనిచ్చితివెఁజము చెప్పుమునిమా। టలునేటిదాఁక సన్నుతం। బుబహారమువు నేడిఁ దేలబొంకఁగనీకున్॥ చ॥ అనటయుమేదినీరమణుఁ డామునివర్యుతలంపెఱింగినె. మ్మనమునధైర్యసంపదలుమాటికిఁ బాదుకొనంగ జేరివం। దనమొనరించియోమునిజనస్తుతయిప్పుడు జోకఁజేసిమీ। ధనమొసఁగంగలేనిపరితాపమునన్ మిము ట్లుపల్కితిన్॥ క॥ సంశయమేటికియోముని। వంశాగ్రణియిచ్చెదన్ భవద్విత్తము నేఁ। ద్రింశద్వాసరములకహా । మాఁశుఁడుచంద్రుండుసాక్షియట్లీకున్నన్॥ సీ॥ కొంచకమమువిక్రయించినైననుమీధనంబుఁ గైకొనుఁడుసర్వంబువసన। నట్లకాకనిమానవాధీశుఁడుపోకనియరిగిసత్వరగతి మరలివచ్చి। యుర్వీశపౌఢమెనాకొకవిచారముసమువహింతఁబగువిత్తమను దినంబు । నన్నుపానమ్ములకై నీవువెచ్చంబుఁ జేసిననంతయు మోసమరయ॥ తే॥ ననుచుఁదనశిష్యవితతిలోనధికకోపి వివిధమాయాప్రకారప్రవీణబుద్ధిఁ। బరుషభాషణుఁడుదయభయదచరితుఁ। గరినచిత్తునిశరుసినక్షత్రకునిని॥ వ॥ అనంగానికదియుంబిలిచి తదీయకణంబునఁగొన్నికపటక్రియావిశేషంబులుపదేశించినీ వీనృపకుజుకువెనువెంటఁజని యాయానెలవులంగూడంబకినధనంబుసర్వంబు నువ్యయంబుసేయనీయక ప్రియంబుదకిరయంబునంగైకొనుచు రేలునుంబగళ్లునుంబాయక నిరంతరపథపరిశ్రాంతులంగుందించియు తృష్ణాపాసాపరవశత్వంబునొందించియుఁ దార్మ్దూలించియు దైనంబుగీలించియు గాంభీర్యంబు వదలించియు ఘనతరక్రోధంబునదలించుచుఁ ద్రింశద్వాసరంబులకునిరవశేషంబుగనితండొడంబడినధనంబుఁ దెమ్మనినియమించియమ్మహీపాలునాలోకించి॥ తే॥ ఇతనిమీవెంటఁదోడ్కొనియేగిభక్తి గొనలుసాగంగననఁగనఁగొనిన

యట్లు కనుఁగొనం దగు నా యాసమునకునోర్వ । లేఁడు సౌఖ్యంబు జరఫుఁడీ నేఁడు మొదలు॥ ఉ॥ అని నక్షత్రకుని నప్పగించి నృపముఖ్యుఁ డున్నమదుష్కృతిలో । ఘనదైన్యంబున నూళ్లు వెంట నడుగంగా సీనుని వేవిధం । బున నావిత్తము జోకఁ జేసెద వ్రతిశ్రేష్ఠ యందవ్వంచి యల్లనాక్రింతనెబునగ జెప్పఁదగునీలాగున్నిరీక్షించెదన్॥ ఉ॥ ఊరక దీనతం బొరయ కోర్ధరణీశ్వర యింక నైన నా । కూరిమి కూఁతు లంగమల క్షోరకవిస్ఫురణాపహాసివ । శ్రీమహభారసంచలితసూక్ష్మతమోదరులర్వరించిని స్వారవిశేష రాజ్యరమ సర్వమునిచ్చెదఁ బూను నావుడున్ । వ॥ వనజాతాసనధీశ్వరుఁడు దేవబ్రాహ్మణక్షేత్రముల్ । పనిలేవేమియుమాకుమున్నె విచరింపంగ తృప్తి దేశంబులన్ । ధనమార్జించిర యంబమీ ఋణము సత్యస్ఫూర్తిఁ దైఁ దీర్చెదన్ । ననుబల్మాయుఁ మిన్నకేమిటికి సంతాపంబుఁ బొందింపఁగన్॥ తే॥ దయమనంబునఁ దలఁపకె తలఁచి తలఁచి । వట్టికుచ్ఛితములుపన్ని పలుదుమన్ము । వెతలఁ బెట్టఁగ దగి సాగి వెడలఁడు । కిరుకఁ జాలింపుఁడేను మీకింకరుండ॥ క॥ అసికౌశికనాడబడ జె । ప్పిన రేశ్వరుఁడు రాగరాత్మఁ బెంగొను ధైర్యఁ । బున మతియేమియ బలుకక । వనితాసుతసహితుఁడగుచు వనభూములకున్॥ చ॥ మునివరుఁ డుండి నేశకులముఖ్యుని నిమ్మెలచి త్తశుద్ధికిన్ । మనమున బాపురే యనుచు మస్తకమూచుచు దానయోగ్యకుం జనినయమార్గ శీలత బ్రజాపరిపాలనమాచరింపస । జ్జనతతు సత్యకీర్తిప్రియసంగతోనియమించి చన్యాసన్॥ వ॥ పురంబు వెడలి యద్దృశ్యాకారుండై ధారుణీశ్వరు వెనువెంటఁ దరలి చనుచున తండఁ రుగు తెరువున నతిదుర్గమంబుగా భీషణపాషాణకంటకానేకవల్మీకతరుపుంజంబులు నిర్మించియు నెట్టుకొని తీవ్రాతపంబు గాయునట్లు గాను ష్ణకిరణుని గట్టడ చేసియు వాపీకూపతటాకపద్మాకరతరంగిణీ హ్రదవ్రాతంబు లుశుష్కభూతంబులు గావించియు దుస్తరతుషారధాతురత్వంబును జెందిన వన్యంబుల గుఫలంబులుగొని భక్షింపం బోయిన నత్యంతతిక్తంబు గాఁ జేసియు నిరంతర భయంకరంబులుగా దుష్టమృగసముత్కరంబులం గల్పించియు నిర్దయస్వాంతుండై బహువిధంబుల నంతరాయంబు లొనర్చుచుండె నయ్యవసరంబున । సీ॥ వదలి క్రొమ్ముడి వీకి వాడి మాల్యంబులు వేమాఱు మూఁపులపై వ్రేలియాడ । నీరముల్ ద్రాఁబుచో నెడలేమిను త్తరీయాంచలములు కంటకావృతముగ । ఘనతర ఆతపము చేఁ గందిన మైదీఁగ నవిరళఘర్మబిందువులు వాఁడమి । సోనలై సాజ నాశ్రుజలపూరంబులు పాలిండ్లపై దిగి పాఱుచుండ॥ తే॥ నందనునిఁ జంకనిడుకొని నడచి నడచి । యలసి యడుగొకయామడై యరుగుదెంచు । చంద్రమతిఁ జూచి యా హరిశ్చంద్రనృపతి । యుల్లమునఁ జింత నెంతయు నుప్పతిల్ల॥ సీ॥ భాసురమణిమయప్రాసాదని శ్రేణులెకఁ గంగ నోపదీయుండు వదన ।

కో చలశశికాంతకుట్టిమ స్థలములు మెట్టంగనోపదీ వెఱుంగంబోఁడి । మందిరా
రామ సీమాసమీపంబుల విహరింపనోపదీవిప్రుఁ మోస్థి। పోషితనవకీరపోతంబుఁ
గా గేలఁ ధరియింపనోపదీహరిణనయన॥ తే॥ నగము లేరీతి వారోహణంబుఁ జేసి।
మునిసియే మాడ్కి గమనించి మోదపనేల । భయదకాంతారభూము లెబ్బంగిఁ
దఱిసి కోమలుఁ నీచందమున నెత్తుకొనియుఁ వచ్చె। సీ॥ తుమ్మెదగమి గెల్చు ధమ్మిల్ల
బంధంబు చెదరి కుంతలములు చిక్కువడియె। శశిబింబకాంతికిసదనమైకనుపట్టు
వదనపద్మము వసివాళ్లువాడె। క్రొక్కారు మెఱుంగుఁగైకొను తనూవల్లి నిబిడాత
పంబు చేసొబగుదూలె। కెందమ్మిపూవులఁ గెలువంగనూహించు మృదుపాదతల
ములు పగులంబోకెను। తే॥ పచ్చిపగడంపుఁ గెంజాయపగటు మోవి । పరిలిబీటఁ
లువాఱ విభ్రమము గతిగె। తరళనేత్రకు నాకిమిత్తము ననకట। యవిరళంబైన
యాయాసమావహిల్లె॥ వ॥ అనిచింతాక్రాంతుండై కాంతారత్నంబును అడిం
చుచుఁగరాంబుజంబు నవలంబంబుగానొసంగి నిజభుజాపీఠంబునం గుమారు
నిసికుకొని ధైర్యంబఱు మాత్రంబున జెదరనీకచనుచుండె అంత॥ తే॥ దీనగతిలేని
బడలికఁ దెప్పుకొనుచు। కపటవర్తనుఁడైననక్షత్రకుండు బెట్టునిట్టూర్పుఁ బుచ్చు
చు మిట్టిబిట్టు। నేలఁగూర్చుండఁబడి మహీపాలుఁ జూచి॥ చ॥ అలసితనింకనొక్క
యడుగైనను నేనడువంగనోపమైఁ। గలయగఘర్మబిందువులుగ్రమ్మెఁబదంబు
లఁబొక్కలుబ్బె శీ। తలసవిధక్షమారుహవితానమునీడకువచ్చెఁ జేర్పు భూ।త
లపతిముఖ్య దేహమున దాహభరంబు జనించె నెంతయుఁ॥ తే॥ నీకుమ త్రావ గ్రిణ
రక్షావివేకమాత్మ।న భవించినయేవివిశ్వంభరేశ। మేటిజవమున నరిగి యెచ్చో
టనైన। విమలజలములు దప్పికి వెదకితెమ్ము। సీ॥ అనిన మహీకాంతుఁడత్యంతదు
ర్వారచింతాపరంపరాక్రాంతుఁడగుచు।జనపదబైనగోష్ఠంబైన నొక్కటి వెద
కిచేరకయు డవిఘ్నము య్యె। మునికుమారకుఁడింక మూరెఁడు మేరయుఁ నడవలే
ననుచునట్టడవిలోనఁ। గదలకయున్నాఁడు గడు ప్రమాదము పుట్టె పథపరిశ్రాం
తి యెబ్బంగినణఁగుఁ॥ తే॥ బైతరువుకానఁగాఁగనీ బ్రహ్మచారి। నేలతోడనె పంపె
మునీంద్రుఁ డకట। యేమి పాపింతునో యింక నీశ్వరజ్ఞ। గడవచ్చునె యెంతటి
ఘనునకైన॥ క॥ అంతల్లడించుచుండఁగ। నినకులవల్లభుఁ జూచియిట్లను హృద
యంబునఁ దాల్మి కలిమి వొడమఁగ। వినయోక్తులఁ జంద్రమతి వివేకస్ఫురణన్॥ మ॥
ఒరవద్యస్థిరసూనృతోక్తిరచనాసిద్ధిప్రథాశ్రితలే। శ్వరనక్షత్రకుఁ డెంతయుం
బడలెఁ దీవ్రంబైన యెండం దనూస్ఫురణం జెల్లనడంగెనింక నడవం బ్రొద్దేమియున్
లేదు భూ। సరబింబం బపరాబ్ధికిం జని యెఁగె జాయన్విడంబింపఁగన్॥ తే॥ ము
నికుమారుండుడస్సిన మోసమరయఁ । బెంపుదూలంగనింక నడపింపరాదు। పు

త్రకుని నైష్ఠవిడిచి నిఃక్షత్రకునిని। నెలమి రక్షింపవలయు నేడిచట నిలిచి॥ ఉ॥ శీతల
నిర్మలాంబుకణసేచనకృత్యములాచరించి ధా। త్రీతలనాథ యొకటికిఁదివ్య
నిపద్మము బెట్టి పల్లవ। వ్రాతవినిర్మిత వ్యజనవాయువులల్లన సోఁకధీర తన్ స్వ
తమతిని వ్యజింపఁదగవీతపరిశ్రమఁ జేయుఁడీశనిన్॥ చ॥ అనవుడునట్ల కాకయని
యమ్మునిశేంద్రుఁడు నెమ్మనంబునన్। మునిసుతరత్నము ప్రవణముఖ్యకృపావిభవం
బునఁ జటికిం। బెనఁగొను నీటికందువ యభీష్టమతి న్వెదకఁదలంచి కా। ననతరువీ
ధులం గలయనాలుగుదిక్కులుఁజూచుచున్నడన్॥ వ॥ వెనువెంటఁదోలి యాదృ
శ్యాకారుండై చనుదెంచు విశ్వామిత్రుండత్యంతకోపాటోపంబున నమ్మహీపతి
కినంతరాయంబులాపాదించును పాయంబు నిజస్వాంతంబున జింతించి దంతఘా
తకుండను వాఁకట్టసిగాట్లుఁ దనమాయాపాటవంబున గల్పించి యానక్తంచ
రునకిట్లనియె॥ తే॥ తపసి దపరాధ్విగ్రుంకు నంతకున్ద్రిశంకుసుతుని మాయలఁ
బెట్టి యుచ్చోటఁ బ్రి। దారుణంబైనయల్ల బేతాళవటము। క్రిందవసియింపఁబను
ప మీరేయిఁ యతని। ఉ॥ హాలహలానలప్రతిమఁ డవ్వటభూజమునందునున్న బే।
తాళుఁడ ఖర్వగర్వమున దైవతకోటులనైనఁ బట్టియా। భీలగతిన్వధించు నని సే
రొక్కనమర్త్యులనేమి చెప్పగా। దూరలము జింకలం బొడి విచిత్రతను విధంబునం
ద్రుంచుము గతన్॥ వ॥ కావున నీప్రయోజనంబు సమకూర్చుమనట యమ్మహాప్ర
సాదంబని యాక్షణంబ। సీ॥ రవ్యభూతిత్రిపుండ్రములలాటంబున మహితరుద్రా
క్షదామంబులతుతి। విమలసారంగచర్మముకటీరంబునఁ బాటలఘనజటాపట్ట
మౌళి। సురుచిరస్ఫటికాక్షసూత్రంబు కరమునఁ దరుణదర్భాంకురతతులు వ్రే
ళ్ళ। నవకంపుఁ దామ్రకుండలములు వీనులఁ బొందుగా నుదరబంధంబునను నుఁ॥ తే॥
జెలువు దీపింప భానుమండలముతోడ। దనతనూదీప్తివితతి మంతనములాడ। గప
టవృద్ధతపోధనాకారుఁడగుచు। మానవాధీశుఁడరుదెంచు మార్గమునను॥ వ॥
మనోహరతపోవేదికాగ్రంబున వ్యాఘ్రచర్మాసనాసీనుండును సమీపవిన్యస్త
దండకమండలుండును ముకుళీకృతనేత్రకమలుండును మిథ్యావిరచిత జపధ్యా
నతత్పరుండును నై యుండుట యమ్మార్గవశంబున వచ్చి కనుఁగొని యమ్మహీవ
రపుంగవుండు నతనినిక్కంపు మౌనిగాఁ దలంచి వినయపూర్వకంబుగా నమ
స్కారంబొనర్చి కోరకితకరసరోరుహుండై యిట్లనియె॥ చ॥ విలయకృశానుతు
ల్యమగు వేడిమి నీ బిడాతపంబుచే। కిటితపియింపఁజేయ నతిఖేదము నొందె శరీ
రమెల్ల మీ లలితకృపావలోకనములన్ననుగన్గొని హామనంబుశీ। తలముగఁ జేసివ
త్సలతదద్దయుఁ బ్రీతినఁ గ్రహింపరే। ఉ॥ ఓ ఋషివర్య దుష్టమృగయూథసమన్వి
తనిర్జనమ్యకాం। తారములందు మీగమనపథంబులు దిమ్మరివత్తు రాకతోఁ।

దారవిశేషపుణ్యమునకం తంబునం బావక పాదపద్మముల్। చేరంగంగంటినొక్క ద
రిణ జేరితిఁ దీర్థమ్ముఁడనైన వానృపుఁడున్॥ తే॥ పెద్దయును బ్రాద్ధునకు నేత్రబిసరుహములు
విచ్చి భూభ్రుసంజ్ఞఁజేసి భూవిభుని దిక్కుఁజూచి మాయాపరిజ్ఞానసురుచిరోక్తి వ
హించి మసిట్లను బ్రహ్మఋషిమానికరణి॥ క॥ ఎంతయు బడలితి పథ। శ్రాంతిమహాకాం
త పెంపు సడలి భవద్వృ। త్తాంతంబంతయుఁ దెలిసితి। మంతర్వీక్షణకళామహా
త్వమువలనన్। సీ॥ సాంద్రకీర్తి ప్రథఁ జక్రవర్తిత్వంబు గనినహరిశ్చంద్రమనుజప-
తివి। నీవు ప్రదాతవై యఖిల రాజ్యము నొక్క తాపసవరునకు ధారవోసి। యతనికి
మున్ను సుఖార్థమిచ్చెదనని పలికినవిత్తంబుపడయఁ గోరి। పురము వెల్వడి సతీపు
త్రయుక్తుఁడవై వారణాసీపురికరుగుచుండ॥ తే॥ ధనమునకుఁగాఁగ నీమీఁదఁ దప
సియాజ్ఞ। బైతమువచ్చిమునిశిష్యుఁ డొచ్చి। ఘనపిపాసాతురుండైనఁ
గాంచి జెగడి। వచ్చితివినీరు వెదకభూవరలలామ॥ వ॥ అనుటయు నత్యాశ్చర్యంబు
నంబొందిహరిశ్చంద్రుఁడతనికిఁ బునఃపునఃప్రణామంబులాచరించి మహాత్మా నీచర
ణారవిందంబులు సేవించినఁ దత్కరత్కణార్థంబు భవదీయాశ్రమంబున నేఁడు వి
శ్రమించెద ననిమతియునిట్లనియె॥ ఉ॥ ఈవనవీథుల నెవ్వదకి మేన జలంబులఁ దెచ్చు
నంతకున్। జీవము నిల్వనోపఁడల సెన్మునిపుత్త్రుఁడు దప్పిఁ జెందితే। జోవిజితా
ఖినాకపయశోదురితంబులు రాకయుండమీ। పావనకుండికాజలము పారక
పార శిరంబోయఁగాఁ దగున్॥ చ॥ అనవుడు మందహాసమున నక్కపటాత్ముఁడు భూ
మిపాలుతో। ననియె దినేంద్రవంశజ రహస్యమునన్మనివృత్తిపూనికా। వనములను
న్నెనూ నెలవున వ్వపియుంపఁగ రాదు మీకు నె। మ్మనమున మాకపాయము గుమాని
నులంగనుఁగొన్న దాసినన్॥ వ॥ సలిలంబల్పము మత్కమండలువు లోసర్వంసహా
ధీశ త। జ్జలపానంబున మానినందనున కేచందంబునం దీఱెడిన్। దలపైపర్విన దప్పి
యుప్పలుకు దాఁ దరికించినం బుద్ధి నే। తెలియంజెప్పెద నీటికొందువ మనోదేశం
బు మోదింపఁగన్॥ సీ॥ విను మిచ్చటికిఁ గూఁత వేటుదూరంబునఁగలదొక్క హ్రద
ము నిర్మలజలంబు। తత్తీరభూమి విస్తారశాఖల చేత విలసిల్లు నొక వటోర్వీరుహం
బు ఛత్రకళత్ర నతచ్ఛత్రకసహోదరుఁడైయల్లనల్లన చటికరిగి। మార్గపరిశ్రాం
తి మానునట్లుగఁ బేరుఃపానంబొనర్చి యా పాదపంబు॥ తే॥ క్రిందవసియింపు మీ
రాత్రి న్నృపవరేణ్య। యుచటుదకగ్గఁ గనీకు నన్యప్రదేశ। మిరవు గాదని చెప్పియద్దు
శ్యుఁడ వ్వెంగపటసంయమి నైననత్తం చగందు। క ఆ మెడనా నాపత్తిని। కా
యములు కిశోరయుతము గా మేఁతలకుం బోయినవిష రలివచ్చికుల। లాయంబు చే
రేఁగల్లకలధ్వను లెసఁగన్॥ క॥ మనుజపతి పొందు దుఃఖము। గనుఁగొనఁగాలేక చ
నైన క్రైవడిఁజని మొం। దనకిరణనికరమెుయ్యో। గొప్పన మణుమాచుఁదపనబింబము ప

రాంబుధికిన్॥ సీ॥ కందరపటలసంకాశంబులగు నంధకారముల్ ఘోరముగఁ బెట్టె దిశల।
వ్యోమసీమం బెల్లఁ దామసమై తారకస్తోమము గ్రుండె శోద్యోతపాదలె। విరహార్తిశి
ఖల చేవేఁగిర థాంగపరంపరల్మి గుల దుఃఖింపఁదొడఁగె। భీకరానేకవల్మీకరం
ధ్రంబులు వెడలి చరించె దర్వీకరములు॥ తే॥ పెల్లు ఝిల్లీవిరావముల్ పిక్కటిల్లె। మి
గులఁ దలచుఁగ ఘూకముల్ మెలఁగె నాడెః। బిడముగ శాకినీ డాకినీ పిశాచ భూతబే
తాళసంచారములు సెలంగె॥ వ॥ ఇట్టిభయంకరనిశాసమయంబున నమ్మహీరమ
ణుండక్కటపటతపోధనుండు చెప్పినవటవిటపిచక్కటికిం జనసమకట్టి పట్టిం దన
భుజంబునం బెట్టుకొని నత్పుత్రకుని వీఁపునఁ గదియించి చంద్రమతిం జెట్టఁబట్టుకొని
నిజభుజాదండమహోగ్రమండలాగ్రప్రభాపటలవిరళీకృతదుర్గమమహాసాం
ధకారుండై చనిచని॥ తే॥ మత్స్యకచ్ఛపభీకరమకరనికర। సంకులంబును వన్యేభస
లిలపాన। గళగళధ్వానపూర్ణదిక్పథము నైన। హ్రదముఁ గన్గొనె నదుకట్టె
దుర నృపతి॥ మా॥ తోరములై వికసించిన కైరవతోయరుహంబులు షట్పదఝం
కారములుం బహుళంబుగఁ బక్వడు క్రౌంచరథాంగబకవ్రజసంచారములున్వ
టసాలరసాలకుచందనభూజవితానలసత్తీరములుం గడుసొంపు దలిర్పను శింప
దగున్ హ్రదముజ్జ్వలమై॥ వ॥ ఇవ్విధంబున నున్నహ్రదంబుం గనుంగొని॥ సీ॥ తత్తీర
భూమినం దలసిల్పి వారికి సలిలపానక్రియాసౌఖ్య మొసఁగి। తానును బ్రక్షాళితశ
రీరుఁడగుచు సాయంకాలవిధులు సయ్యనఁ దీర్చి। మధురంబులైన నిర్మలజలం
బులు గ్రోలి యధ్వపరిశ్రాంతి నపనయించి। ధైర్యవివేకగాంభీర్యముల్ హృదయా
రవిందంబులో పలసందడింప॥ తే॥ మానినందనునకుఁ జంద్రమతికి లోపి। తాస్వ
నకుని ద్రపోవనహా స్థలంబు। వెదకఁదగునా యొయ్యనవదనమెత్తి। కోరినలుది
క్కులను గనుంగొనె డికతతీని॥ ఉ॥ ఓలిన నేఁ ఘూకనివహోగ్రరవంబులఁ గోట
రాంతరా। భీలభుజంగపూత్కృతులఁ జెల్లుగ నొక్కటఁ బికరిల్లఘూ। తాళికి
సాలయంబు వు రారికి నైన భయంబుఁ జేయు బే। తాళవటంబుఁ గాంచె నసుధా
తలనాథుఁ డుపీతభీనమై। క। బహువిధశాఖాపటలీ। పిహితాఖిలదిక్తటంబు బే
తాళవటం। బహిమకరకిరణసముదయ। విహారదుర్గమజటంబు వీక్షించె నదక్ష
వ॥ ఇట్టిదారుణబహుపాన్మహీరుహంబు నిరీక్షించి యవ్వసుంధరాధ్యక్షుండు॥
తే॥ కడఁగి సాహసమొదవ శంకావిహీన। మానసుఁడయి చేరి యామ్రానిక్రింద।
లేఁతకసవున శయ్యఁ గల్పించుటయును। సొరిదిన పుత్రకుఁ డంత నప్పుడవ్వ॥
చ॥ ధరణితలేశు దేవియును దత్పదపద్మసమీపభూస్థలిం। బొరిఁబొరిఁ గ్రమ్ము దుఃఖ
ఖమునఁ బుత్రుఁడు దాను నునంశు కాంచలా। స్తరణమునందు హస్తము పథానము
గాఁ నొనరించి పండిరి। సరమను నాఁకటం బడలి దేవమదూఱును పిమ్మలంది.

నన్॥ మ॥ అపుడా చండకంధిగంధకాణీ యానంగురంగాక్షి వంశపవిత్రస్నవప
ల్లిహాధరపుటస్సంపూర్ణ చంద్రాననం। జపలావల్ల్యుపమాన దేహలలితన్ జా
యన్నాలోకించి యా। నృపవంశాభరణంబు మానసములో నెంతే విచారంబునన్॥
తే॥ అధికమైనపథశ్రాంతి వాదమలచి। సుప్తి హొందెదు వీరికిచ్చోటదుష్ట। మృగపి
శాచభయంబు కురింపకుండ। గావఁదగు నాకు జాగరూకత్వమునను॥ చ॥ అనిత
లపోసి భాస్కరకులాగ్రణి యుగ్రకృపాణపాణియై। యనిమిషవంద్యుఁ జంద్రధ
రు నాత్మజ వావనదత్తు శంకరున్। మనమున నిల్పి సీవగతి మాకని పలుకుచు నాల్గు
దిక్కులిం। గనఁగొనుచుండె నెచ్చరికఁ గ్రింగిన లంక కవీతనిద్రుఁడై। అ అంతనర్ధ
రాత్రమగుట యుం వవ్వటోర్వీరుహంబునందు విడుపకుండు। భయదవికృతభూ
తచయములూడల వెంట నవనిభాగమునకు నవతరించి॥ వ॥ ఇంతకాలంబునకుని
చ్చోట మనుష్యసంచారంబు కలిగెనని పరస్పరాహ్వానసంభ్రమంబులు భయంకర
హుంకృతిధ్వానంబులు ననూనంబులై దిశలఁ జెలంగ సన్మానవేంద్రునింగదిసి పొది
విన॥ తే॥ శంక యొక్కింతయును లేక పంకజాప్త। కులవరేణ్యుం డుతద్భూతకోటి
నెల్ల దగ్గఱ యుండఁదఱిమి గాఢప్రతాప। వైభవంబున నెంతయు వాఁడి మెఱసి
క॥ ఈ యధమపిశాచంబులఁ। బాయక వధియించు టేమి ప్రాభవమని త్రా। రోయు
చు భుజగేంద్రమహా। గ్రాయత కౌక్షేయకమున నబ్భూతములన్॥ వ॥ తూర్ణం
బ కర్ణనాసికాచ్ఛేదంబు గావించుట యునత్యంతఖేదంబు నుంబొంది నిజాధీశ్వ
రుండగు బేతాళుంకు నన్నియుఁ దెలియ విన్నవించుటయు నతండును భీషణరోషా
వేశంబున॥ శా॥ ఎట్టెట్టా మిమునొక్క మానవుఁడు దానెంతేన హంకారియై ద్రి
ట్టలకుం దెగియింత సేసె నెకడున్ భీభత్సరూపంబు గాఁ। గట్టా యేగతి నింక వాఁ
డు నిలువంగా నేర్చు నా ముందటన్। జట్టల్చి ఈదఁ బొట్ట ప్రచ్ఛేద భుజాశౌర్యంబు
వార్యంబు గన్॥ ఉ॥ వెఱ్ఱితనంబు గాక యరవిందజుకైనను జేరరాని నా। వఱ్రికె లం
కున్ నన్ను నుజమాత్రునికున్నిలువంగ వచ్చునే। యిఱ్ఱికి బండ శక్యమగు నే నిపుడింపసి
వంగి చెంగటన్। బిత్తెదఁద త్తనూపలలశోణితధారలు పొట్టనిండఁగన్॥ శా॥ ఇం
దా శూలికినైన విచ్చలవిడిన్ పేలఁజోరన్ రాదు నిస్సందేహంబుగ నావటంబు
నరుఁడే జాడ ప్రవేశించెనో। యెందున్నిక్కలియద్భుతంబు మదినూహింపంగ
వంటింటిలోఁ గుందేల్వొచ్చినచందమయ్యె నిది పెక్కుల్మాటలింకేటికిన్॥ వ॥ అన్ని
భయంకరాటోపంబునం బేర్చి వెల్లాదుచు భూతప్రేతపిశాచ శాకినీడాకినీసం
ఘాతంబులు గణనాతీతంబులై సేవింపం బెంపు మిగిలి॥ సీ॥ పరుసనిజుంజుఱుపల్ల
వెంద్రుకలజోంపము మారుతమునఁ గంపంబునొంద। విలయమేఘాకృతిఁ దలపిం
పఁగా జేయునొడ్డు లెంజీఁకటి ముడివడంగ। జంద్రనిప్పులకంటి వేంద్రడంబు లెవ

ట్టికన్నులఁ గోపాగ్నికణములు రాలఁ। బేవులు సరములుఁ బెంచిన తలకాయ పే
రులు గళమునఁ బెనఁగొనంగ॥ తే॥ నుదుట కందంద్ర తా వుచో సురము మీఁద। వఱద
లైక్రొత్తనెత్తురు గిఱిగొనంగఁ। గత్తుములనున్న కణపంబుగ నచిక నచి। పల్లలకు
బళింబు మెసఁగుచు భయదభంగి॥ తే। కాలసర్పంబు తోడు కమేలమాడఁ। జాలు
శాతత్రిశూలంబుఁ గేలఁబూని। ప్రబలహుంకార ఘోషంబు ప్రళయసమయ। మే
ఘగర్జాధ్వనులకు నాౘ్రపె డికముగ॥ వ॥ దీర్ఘ నిర్ఘాత పాతనిష్ఠుర చరణఘట్ట
నక్రియా విహ్వలీభూత పాతాళుండై యేతెంచు నబ్బేతాళు నంగనంగొని నిర్భ
యహృదయాంతరాళుండై భూపాలుండ స్తమితసమస్త వైరోవరూధిని జాలం
బగు కరవాలంబు జళిపించుచు॥ తే॥ అభిముఖంబుగఁ గొంత దవ్వరిగి వాని। కడ్డమై ని
ల్చియిట రాకయురుగు మోరి। నిగిడియరుగ కవచ్చిననీదు ప్రాణ। వాయువులఁ
గ్రోలు నాదు కౌక్షేయకాహి॥ క॥ నావుడ నబ్బేతాళుఁడు భూవల్లభు మోముఁ
జూచి పోరికిఁ బోరిఘువరో షావేశంబొదవఁగఁగన। క్రేవల నొగినిప్పులురుల్కఁ గ
రలుచుఁ బలికె॥ సీ॥ ఎవ్వఁడ వీవు నాకెదిరి భాషించెదు శంకయింతయు లేక సా
హసమునఁ। బులియున్న పొదరిల్లు లలిజింకచొచ్చినగతిఁ జొచ్చితి మదీయగహన
భూమి। నెక్కడికేగెద వింక నాముందర మింగెదనహో కప్ప మింగుకరణి। గీర్వా
ణగంధర్వకిన్నరపన్నగ యక్షరాక్షసముఖ్యులై వనన్నుఁ॥ తే॥ జెనకవెఱతురు నీవి
ట్లు చెనకనగునె। నాదు విహరించు నట్టిక్రింద నెవపించి। తివిరి తద్రక్షకుల భూతని
వహముల న। భంగపఱచితి నామిత్రబాంధవులను॥ క॥ శంకరుఁడడ్డము వచ్చినఁ।
గొంకక వారించి వాదుక్రోధాగ్నికిని శ్శంకనినుఁ బట్టికొని యె। యంకిలియును లే
క వేల్తు నాజ్యాహుతిగ॥ చ॥ అసిభయదాట్టహాసములు నార్పులు బొబ్బలు హుం
కృతిధ్వనుల్ గొనకొని పర్వ గర్వమున నుత్కటశౌర్యము నుప్పతిల్లను। బ్బనినిజకిం
కరోగ్రబహుభూతచయంబులతోడఁ గూడియ। య్యనకులవల్లభుంబొదువ నిట్లని
పలికె నృపాలుఁడలుకతోడ॥ క॥ ఏనెకడ నీవెకడ। మానవసామాన్యుఁడ
ఁడనుమద మున నెఱుఁగఁ। గానేరక ననుఁ బొదివెద। హీనమతిం దొలఁకి యరుగు
మెందుల కైనక॥ వ॥ అని పల్కి నయమ్మహీవరునిపైఁ గవిసి॥ సీ॥ కినుక మైశూలంబుఁ
గేల నంకించి పైచినఁ గలంగక దానిఁ ద్రుంచి మున్నృపతి। మఱియునసనతఁ డొక్క భ్రమా
ను వెఱికిభాను వంశజుసురముత్రమ్ముగఁ గొట్టెఁ। దద్ఘాతఁ గదలక ధరణీరుహాము
తోడ వానిహస్తము మహీజానినఱికె। నందుచేఁ గుందియునతఁడు రెండవ చేతఁదు
అచుగాఁ బాషాణతతులు పఱపె॥ తే॥ నాశిలాతతులన్నియుఁ బాసిపోవ। బెడిదు
మగువాఁడియడిదంబు బెట్టు త్రిప్పి। భైరిఖండించె నానృపశేఖరుండు। చాలభీకర
మైనబేతాళుశిరము॥ వ॥ ఆసమయంబున మఱియును జలపటియగాధిపట్టిదయా
[redacted]

విహీనసత్త్వం బుండై దుష్కరంబుల గుప్పుష్కలావర్త పయోధర చయంబుల భ
యంకరంబుగా వర్షంబు గురియ నియమించిన॥ సీ॥ ఘుమఘుమాత్కార సనిర్ఘోష
భీషణఘనస్తోమ సంఛాదిత వ్యోమతలము। సంవర్త మృత్యుదంష్ట్రా ద్యుతి ప్రతి
మాన శంపా పరంపరా సంవృతంబు। కులసానుమద్గుహా కలమహాధ్వని హేతుప
టుపీర ఘర్ఘర నిర్ఘాత పాతపటల। మాశామదావళహస్తనికాశ వారిపూర ధారాసిక్త
భూతలంబు॥ తే॥ తీవ్రతిమిరచ్ఛటాసక్త దిక్తటంబు। పృథుల వర్షోపలానీక భీకరం
బు ఘనతరాభీల దుర్దమ గర్జనంబు। కురిసె వర్షంబు ధరఁ గుండుఁ గూల్చినట్లు॥ క॥
వెల్లువఁ బెదపెద ప్రాఁకులు। పెల్లగిలం గొమ్మ లెల్లఁ బెళపెళ యనఁగన్। జల్లిదపు గా
డ్పు లేడును। బెల్లుగఁ జెల రేఁగి వీచె భీకర భంగిన్॥ ఉ॥ ఆసమయంబున న్నరవరా
గ్రణి తా వటబీజమాత్రమున్। వేసట లేక ధైర్యము వివేకము సత్యవచో విలాస
ముం। బాసట నైమెనో గతిని బాధుకొనంగ విపన్నరక్షకున్। వాసుకి కంకణున్ మద
న వైరిను మారమణున్ దలంచుచున్॥ తే॥ వానఁ దడియుచుఁ గజగజ వణఁకుచున్న।
సుత సతీమానిపుత్రులఁ జూచి వగచి। తొడలపైనిడుకొని వారి దుఃఖము డుగ। నూ
అడించుచు దలఁకక యుండుటయును॥ క॥ సూర్యకుల భర్త హృదయ స్థైర్యం
బున కాత్మగాధితనయుఁడు కడు నాశ్చర్యమునఁ బొందియు నృప। వర్యునిఁ బో
లంగఁగల రెవసుధాధీశుల్॥ తే॥ తగిలి నాచేయు కపటకృత్యముల నోగిలి। చిక్కఁ
డయ్యె వ్యథాక్రాంతిఁ జెందియు కట। వెడఁగనై యాయరుంధతీవిభునితోడఁ। గల
హ మేల యొనర్చితిఁ దెలియకేను॥ మ॥ పురుహూతాదిసుపర్వులున్ మునిజనంబు
ల్ఛీతిఁ బొందఁగ నే। దురహంకారము రాజసంబుఁ జలముం దోడ్తో నయుబ్బం గ
దు ష్కరసంధావచనంబు లేమిటికి మాత్సర్యంబున నంబల్కితిం। జిరకాలార్జిత
మైన మత్తపము సంక్షీణంబు గాకుండునే॥ క॥ మానుగఁ గార్యాకార్యము। లూనిన
మదిఁ దెలిసి యాడకొగిఁ బెద్దలతోఁ। దానూరక కలహము వకుఁ। బూనెడు వాఁడు
ప్రజయంబుఁ బొందకయున్నె॥ తే॥ ఇంక నిస్సంశయంబుగ బుషివరేణ్యుఁ డగువ
సిష్ఠు ప్రతిజ్ఞా క్రియానిరూఢి। నెఱయునీ రేడుభువనవర్ణితముగాఁగ। ననుచుఁ దను
దానునిందించికొనుచునుండె। వ॥ అంత॥ ఉ॥ సారెకు గూయఁ జొచ్చెఁ బరుషధ్వనిఁ
గుక్కుటరాజమౌక్తిక। శ్రీరుచి వేగుచుక్క పొడిచెం దలచూపెనూరు రేఖ కా।
సారతరంగిణీ పటపిసంతతిఁ బర్వె శకుంతనాదముల్। దూరము లయ్యెఁ జీఁకటులు
మూరుపు దెస్వ వహించె వేకువన్॥ క॥ అరవిందవనం బిందిందిరములకా మెతలు వె
ట్టె దిననాథుఁడు ప్రాగ్ధరణీధర శిఖరంబున। నరుణచ్ఛవి బొలిచె జనులకతిముద మొ
నవన్॥ తే॥ సూర్యుం డుదయింప నృపతియచ్చోటు వాసి। యరిగి ముందఱ నాకసరో
వరము గాంచి। యందు సంధ్యాది నిత్యకృత్యములు దీర్చి। తాలి కలి మనోవీథిఁ దళు

కులోత్త॥ క॥ నానాతటినీతతులును। గాననములుబర్వతములు గ్రామములుమహా
స్థానీయంబులుగడచియ। హీనగతింజనుచునుండె నంతటిలోనన్॥ వ॥ విశ్వామి
త్రుండువైశ్వానరుం బ్రియంబుననాకర్షించియతనితో నిట్లనియె॥ మ॥ వసుధా
ధ్రింబులనైననీదుభయదజ్వాలావళిం జేర్చియే। ర్చుసమర్థత్వముగల్గునీకితరు
లంజోద్యంబా కోమర్త్యులు। బసదూలించుటనీప్రభావమునుతింపన్ శక్యమే యే
తీకిం। బ్రసవాస్త్రింబోరగొంటివీవపురజిత్ఫాలాగ్రనేత్రాకృతిన్॥ క॥ తవిలిహ
రిశ్చంద్రమహీధవుఁడరిగెడుమార్గ భూమిందావకకీలా। నివహంబులచేనెం
తయు। నవరోధమొనర్పవలయునత్యుగ్రముగన్॥ వ॥ అనుటయునట్లకాకయని
యక్కరువలిచుట్టంబుమహీవల్లభుండరుగుతెరువునఁ బ్రబలియత్యంతదుర్గ
మంబుగానిరర్గళమారుతప్రచలిత మహీరుహాన్యోన్యసంఘర్షణంబులవలనఁ
బ్రచండగతిం బ్రభవించి మెండుకొని రాలినకారాకుఁ బ్రోవుతరండంబులఁ దవిలిరవులు
కొనిభుగభుగాయమానంబులై పెల్లగయుచు నిబిడాంధకారతవ్యోమంబులగు
ధూమంబులును చిటచిటాయమానంబులై యభంగురంబులగు విస్ఫులింగంబు
లునుధగధగాయమానంబులై మింటనంటు నెఱమంటలును బెరిగి యొక్కమొ
గింబిక్కటిల్లినను డెంచు నద్దావానలంబువీక్షించిమానవాధీశ్వరుండు మనంబున
నరపిల్లుచుఁ జింతాక్రాంతుండై నిజకాంతామణింగనుంగొని॥ క॥ భీకరమైయె
టుచూచిననోకాంతతరింపరానిహుతభుక్కీలా। నీకముకడుఁ బ్రబలెను నా। శ్రీ
కాసనుఁ బ్రాఁతెఁ గడవలేరెవ్వారున్॥ తే॥ తరళలోచనకాశికాపురముఁ జేరి। ఋషి
శిఖామణికౌశికుఋణముదీర్చి। నిత్యసత్యవచఃకీర్తి నెగడకుండ। నిచటనంకిలియ
య్యెనింకేమియనఁగ॥ సీ॥ హరిణలోచనమనకగునపాయమునకుఁ జింతింపనాత్మ
నాక్కింతయైనఁ। దాపసాత్మజునకుఁ బాపించుదున్నప్రమాదంబునకుఁ జాల
ఖేదమొదవుఁ। గావుననొండుమార్గంబులన్నియుమానిచయ్యననేఁ బ్రవేశం
బొనర్ప। హవ్యవాహనుఁడుమత్ప్రాణాహుతులసంతసిల్లిమీయెడదయ సేయుఁ
బిదప॥ తే॥ ననుచువ్యాఘ్రత్పంకజంబుననఖిలభక్త। గణవశంకరుండైనశంకరునినిలి
పి। యతిభయంకరమైనకారగ్గికెదురు। చనియెఁ దెగువహరిశ్చంద్రజనవరుండు॥
వ॥ ఇవ్విధంబునంజనుజీవితేశ్వరుంగనుంగొని శోకవ్యాకులితమతియయ్యును మం
దధైర్యవతియైచంద్రమతియిట్లనియె॥ తే॥ ప్రాణనాయకధైర్యంబుపాయఁబెట్టి
యివ్విధంబుననానతియియ్యఁదగునె। నిమిషమైననునినుఁబాసినిల్వఁజాల। నేన
చొచ్చెదనీవహ్నిలోనమున్ను॥ ఉ॥ ఇందుకునేమియుంబలుకకీచనవీఁదగునా కు
నావుడు। గుందిదినేంద్రవంశజుఁడుకోమలికిట్లనునోమృగాక్షి యో। చందనగం
ధి యోమతివిశారదనీకిటువంటి తెంపునే। యుందగునేమదీయహృదయంబుగలం
[redacted]

గంగురంగలోచనా॥వ॥ అనియశ్రుధారాపూరితనేత్రుండైయున్నయమ్మహీక
ళత్రునవకుంజద్రమతివందనంబొనర్చి కరారవిందంబులు మొగిడ్చి॥సీ॥ ఇనవంశ
వర్ధనామునవిచేకొనఁదగుచింక నేమియు నాననీయ్యపలవ। దజిమియే తెంచుద
వానలంబిషించియనయంబుఁదలఁకెదు మునికుమారు। ప్రాణంబుగాచును పా
యంబు చింతింపుఁడంతరంగంబునతిరయంబ। యాతండు బదికిననపకీర్తిగా
కుండనుండంగఁగల్గుభూమండలేశ॥ తే॥ తడయఁజనదింకన దెవర్చి దారుణా
గ్నినన్నుఁబనుపుఁడుకృతినిల్పి మున్నయనుచు। మాటికిని వేఁడుకొనఁగనమ్మన్న
ఱేఁడు దీర్ఘనిశ్వాసపవనంబు దీటుకొనఁగ॥ క॥ శిరంబువంచుకొని కరంబువి
చారంబున నేమియుఁబలుక నేరకయుండుకుంఠటయు నదియంగీకారంబుగా
గైకొని యక్కురంగనయన హరిశ్చంద్రునకుఁ బ్రదక్షిణపూర్వకంబుగాఁ బునః
పునఃప్రణామంబొనర్చి యాలస్యంబుదక్కి యాభీలదావానలజ్వాలాజాలంబు
లకుఁదూలకయభిముఖురాలై చనుచుండ దనవెంటంగూడితోలంగక తోడునీడ
యుంబోలె నే తెంచుచు నేనునుంజను దెంచెదఁగోసి పొమ్మని పోరుపెట్టుచుఁగరం
బులఁగొంగుబట్టితివియనను గుబట్టిసిలోహితాస్యుంగనుంగొని మోహతిరే
కంబ ననేకవిధంబుల లాలనంబొనర్చుచు సమగ్రవిచారంబునఁగుమారయుమా
రమణుకారుణ్యంబున దావపావకంబు శమియింపంజేసి తూర్ణంబుచనుదెంచె
ద పూర్ణచంద్రప్రసన్నవదనాయన్నమీయన్నయున్నయెడన నావచ్చునం
తకుఁగదలకయిచ్చోటనయుండుము మీయనికు స్తరించి తదేకనిష్ఠాపరత్వంబున॥
తే॥నియమమొప్పంగఁబుట్టంబు నెఱికఁగట్టి। ప్రాణవల్లభునిజమనఃపద్మపీఠి। ను
నిచిస్థైర్యంబుదళుకొత్తనుత్పలాక్షి । కృష్ణవర్త్మకుభక్తిమైఁగేలు మొగిచి। సీ॥ప
రమపావన తేజ పావక సదయాత్మ హరిణాంకమౌళిపర్యాయకాయ। యనఘ
పాతివ్రత్యమునమనోవాక్కాయకర్మవిస్ఫూర్తిచేధర్మనిరతిఁ। బూనిచరించి
తినేనిమత్ప్రాణేశ్వరుండు సూనృతవచోరూఢిమెఱసి । భూనుతకీర్తివిభూతి
శోభితుఁడేః శీతలాకృతిమానిశిష్యవరును తే॥ విశదవాత్సల్యమునమున్నకుశల
మొసఁగి పిదపఁగౌశికుఋణముసంప్రీతిఁదీర్పఁ। గూడునట్లుగఁబెనిమిటికోడుకు
గరుణ నరసిరక్షింపవయ్యాజోహారునీకు॥ క। అనిపలికియరుణసరసిజ । వనముం
బ్రవేశించువంచవడపు వధయిర్యంబునుభ్రూవివేకంబును। మనమునఁబెనఁగొ
నగఁజంద్రమతిశిఖిఁనిదఱిసెన్॥ వ॥ ఇట్లు తఱిసితదీయమధ్యంబునఁబుష్పి తాశో
కవనాంతరంబునఁగిరకిశోరంబు కుంబో లేఁజరమసంధ్యారాగంబులో పలఁదరు
ణతుషారవయూఖ రేఖయుంబోలె నిలిచి నైమలకుంజెలంగియుండుటయు నా
తనంగి పాతివ్రత్యశీలతపోవిశేషంబులకుఁ బరమాశ్చర్యంబునుం బొంది ఘనం

దరాదిబృందారకసందోహంబులమందానందకందళితహృదయారవిందంబులం గ్రంమకొనియుండందతొరఁగుకరుణారసంబులఁ దొప్పదోఁగియుఱదిందిరాంబులకు విందులొనర్పంజాలుమకరందబిందుబృందంబులఁ జిందనితాంతలతాంతవర్షణంబులుగురియించిరయ్యవసరంబున॥ తే॥ భీకరజ్వాలలొయ్యనఁబె పుడుగఁగ। డిందినిప్పులగములఁ గేఁడిమిశమింప। ధూమమంతయునుడుగిపోవఁదోడుపడిన। గాలియుడుగంగవనవహ్నిజాలమడఁగె॥ తే॥ ఈవిధంబునదావాగ్నియెల్లనణఁగి పోవుటయుఁజాలనద్భుతమావహిల్లి। నెలఁతఁజెమర్చుకొనుచు చెమర్పకాయిగుఁబోఁడి। మందహాసవికాసంబుకఁదళింప॥ క॥ తొల్లింటియట్లవచ్చిన। ముల్లసితప్రీతిసుతునిముద్దాడుచుభూ।వల్లభునకుభక్తింబ్రణ। మిల్లిననాసృపుఁడుపలెకె మెఱుఁగుంబోఁడిన్॥ ఉ॥ ఓవనితాశిరోమణిపయోరుహలోచననీసుశీలతా।శ్రీవినుతప్రభావమునఁజేసిమహాద్భుతమావహిల్లఁగా। నీవనపావకంబణఁగెనెల్లశుభంబులుగల్గుటింకనీ। పావనవర్తనంబుకడుఁబ్రస్తుతికెక్కెధరాతలంబునన్॥ తే॥ రాజముఖినాకునపకీర్తిరాకయుండ। నీవప్రోచితివీసంయమీంద్రతనయుఁగాననారసిచూడనీకారణమున। మానిధనమిచ్చిసత్యంబుఁబూనఁగల్గు॥ వ॥ అనిసముచితసంభాషణవిశేషంబులనవ్విశ్వంభరావల్లభుండు దనప్రాణేశ్వరిం బ్రశంసించియాదరించె। ఆసమయంబునఁ ద్రిభువనైకదేశికుండు తదీయప్రకారంబువిలోకించి విస్మయంబంది కల్పాంతవహ్నియుంబోనిరుపమంబైన యద్దావపావకంబునం బ్రేలి తూలకయప్పల్లవాధరివల్లభుండునుం దానునుం దొల్లింటియట్లమహానందంబునంబొంది నందనోపలాలనంబుసేయుచుఁ దేజోవిశేషంబశేషంబైయుండదీపించుచున్నయదియువెండియు॥ తే॥ లోలలోచనమిసిమింతురాలుగాక। వహ్నికీలలలోనిట్లువన్నెచెడక। యున్నదిది చాలచిత్రమోహోయంతలంప। వినియుఁగనియునెఱుంగమివ్విధమునెచట॥ క॥ మామకనిశ్చలభూరిత।పోమహిమమలమించిమిగులఁబొలుపొందెనెయీ। భామినిపాతివ్రత్యశ్రీమహితగభీరగుణవిశేషములరయన్॥ క॥ విపదంధకారపటలీ।తపనమయూఖములుపతిహితక్రియలెప్పుడుం। జలాపస్నిక వివిధ చాలవె। యపరిమితాభీష్టఫలచయంబులనొసఁగన్॥ క॥ కావునఁబాతివ్రత్యక। ళావిభవముచేతనీవిలాసినిధృతిమై। దావానలకీలావళి। నేవంతయుఁబొందకలరెనెలమిఁదొలంకన్॥ ఉ॥ ఇంకనుపాయమేదిగలదీకమలాప్తకులావతంసముఁన్ బొంకఁగఁజేయహేమగిరిఁబోలెడుధీరతయంకురింపనే। యంకిలిఁబొందకెట్టిభయదాపదలైననుని స్తరించుచున్। శంకవహింపకుండెడినిజంప్రమతీసతికారణంబునన్॥ వ॥ అనిడోలాందోళితమానసుండైయమ్మునిపుంగవుండు వెండియుఁగడంగియుం

[redacted]

తరంగంబునఁ జలంబుదలంబుగా నెక్కించినిజాకారంబు దక్కినవారల కెఱిఁగి గోచరంబు గాకయుండ నక్షత్రకుంగదిసియాలింగనాదిసంభావనంబులఁ బ్రీతుసంగావించివాత్సల్యంబున నిట్లనియె॥ తే॥ వాసి కెక్కిన నాశిష్యవరులలోన। నిగులమాత్యునిఁ గా నిన్ను మెలఁపినాఁడ। నాకుఁ బ్రత్యుపకారమొనర్చు వేళ। యిదియ చూ నీకుఁ బరికింప సిద్ధచరిత॥ ఉ॥ నీకపటక్రియామహిమ నేర్పు దలిర్పఁగ జొక్కఁజేసి యాస్తోకవివేకభూరమణుతో దుతఁ గూర్చి చరింపకుండనీ। కోకకుచాశిరోమణి నకుంఠితబుద్ధి నశేషధీరతా। శ్రీకమనీయభర్తృహితశీలను తం బెడవాపు చయ్యన్॥ వ॥ అని బోధించి గాధినందనుండు తిరోధానంబు నొందె తదనంతరంబ॥ తే॥ చంద్రమతిఁ జూచి పలికె నక్షత్రకుండు। తెలవ భవదీయవిమలపతివ్రతాప్ర। భావమభినుతి సేయంగఁ బద్మజునకు। నహికులాధీశ్వరునకైన నలవి గాదు॥ క॥ తామరసభవుని సతి రాయుంబు। లోమజ యునరుంధతియు నులోపాముద్రా। భూమయున నసూయయుఁ గా। కీమహిలో నీకు నెవ్వరీడు పురంధ్రుల్॥ ఉ॥ ఎట్టితపంబొనర్చెనో మహాంబరమేశుఁడు మెచ్చునట్లుగా। నెట్టి విశేషదానములహీనతఁ జేసెనొ యెట్టి తీర్థముల్। మెట్టెనొ పుణ్యశీలమున మించి జగన్నుతిఁ గాంచినట్టి నిన్బట్టపుదేవిఁ గాఁ బడసె భానుకులోత్తముఁ డంబుజాననా॥ క॥ భీకర దావాగ్నిశిఖా। నీకము పాల్పడక యుండ నిరుపమకరుణం। జేకొని ననుఁ బ్రోచితి కాం। తా కల్గెన్నికుఁ బ్రాణదానఫలంబుల్॥ క॥ ఇందుకుఁ బ్రత్యుపకారము। పొందుగ నీకనీకు నొకటి పూనియొనర్తుం। జందనగంధి వినందగు। మందేతరబుద్ధిఁ జెందిమద్వచనంబుల్॥ సీ॥ కౌశికమౌని వ్యంగ్యపు వేఁడియతని చేఁ గ్రమ్మఱ సామ్రాజ్యగరిమ వడసి। శీఘ్రంబ యూర్ధ్వభిషిక్తునిఁ గావింతు నీపుత్రు నుజన వర్ణితచరిత్రు। దోకొని మరలి సంతోషంబుతో నయోధ్యాపట్టణమునకు నరుగుదెమ్ము। విశ్వసింపుము దీయ విహితోపదేశంబు మృష గాఁ దలంపకు మీననయన॥ తే॥ నానుడువు బుద్ధి వినక యమ్మానవేంద్రుఁ। గూడి వెను వెంటఁ దిరుగఁగఁ గోరెదేని। జలజనేత్ర బహుప్రయాసముల నొంది। తిరుగు చుండంగవలయు దిగ్దేశములను॥ చ॥ కలఁగక దావపావకశిఖానివహంబుల నాఁచినట్లయో। నెలఁత యణంప శక్యమగునే మదవాహితఘాలలోచనా। నలమున కంటెనుగ్రతఘనంబయి హాటకగర్భకైటభారులదలఁకించు కౌశికుని రోషహుతాశనవిస్ఫులింగముల్॥ తే॥ అదియు నంగాక యోకురంగాయతాక్షి। నేఁడు మొదలుగ నింక నెన్నికకు వాస। రములు పది వి కెక్కిన సంయమిప్రవరుతోడ। నవనిభర్త గుణించిన యట్టిమితియు॥ చ॥ మునిఋణమేగతిన్ మొదలు ముట్టఁగఁ దీర్చెద రొక్క చిన్నముక్। జనపతి చేత లేదు జలజాతదళాయనేత్ర యెవ్విధం। బున సముకూడెడిన్ మితికి బొంకఁగ నేరఁడొకిం

తన్నైననీ। పెనిమిటి యిట్టి శీలమునఁ బృథ్విఁ జరింపఁగఁ బోల దేరికిన్॥ చ॥ అలుక
జనింపఁ గౌశికమహాముని యేమతి పాటుభీమభం। గులఁ జనుదెంచి మా ధనము
గొబ్బునఁ దెమ్మని యానఁ బెట్టినం। గలఁగుచు సేయుపాయమును గానక నిన్ను నునీ
తనూజుఁ గొం। దలమున విక్రయించు వసుధాధవుఁ డెవ్వరికైనఁ జెచ్చెరన్॥ తే।
ఇంతపట్టును నిశ్చయంబిగురుఁ బోడి। నాకుఁ జూడంగ నది గాన నాదు పలుకు। నమ్మి
మే తెమ్ము గ్రమ్మ అనందఁ నుండు। నీవు సాకేతపురికి రాజీవనయన॥ వ॥ అనిన న
య్యిందువదన మందస్మిత సుందరవదనారవిందయై కర్ణపుటంబులం గరకమ
లంబులు చేర్చి హరస్మరణంబు సేయుచు నమ్మునితనూజుం గనుంగొని యస్తోకవివే
కవిశేషభాషాకౌశలంబాదవసిట్లనియె॥ క॥ సతికిహపరసౌఖ్యములకుఁ। బతియె
నిదానంబు మావె పరికింపంగాఁ బతి నెడఁబాసి చరించెడు। సతికిన్ వృథగా వెస
కలసౌభాగ్యములున్॥ ఉ॥ కోరికలెల్లఁ జాలనొడఁగూర్చు ప్రియుం బెడఁబాసిన
ట్టిపం। కేరుహపత్రలోచనకుఁ గీరము వైరము హారమెంతయున్। భారము మం
చికప్పురపుం బలుకులు ములుకులు పచ్చవెచ్చశ్శ్యం। గారవనాంతి రాళశశికాంత
పు వేదులు సూదులారయన్॥ క। ఓమునిరాజతనూభవ। సోముని నెడఁబాసియు
న్నఁ జూడందగునే యామినియట్లఁ తలంపఁగ। భామినియును బ్రాణనాథుఁ బాసి
న వేళన్॥ శా॥ వాలుంగంటికి సంటియాతఁడు మనోవాంఛాప్రదానక్రియా। హే
లాలోలుఁడు నీలవేణికిఁ బ్రియుండే ప్రొద్దునా ప్రాణర। త్నాలంకారము కాంత
కున్ మగఁడు నిత్యానందసంపాదియుం। కేలా వేయును జెప్ప నెడ్డడయుఁ బ్రాణే
శుండతఁడ న్వంగికిన్॥ ఉ॥ కావున నిత్యసత్యగుణగణ్యుఁడు పుణ్యుఁడితండు భర్త
యున్। దైవము కామితార్థఫలదాతయు నాకుఁ దలంచి చూడని। భావజమూ
ర్తివైభవునిఁ బాసి చరింపఁగ నెట్లు నేర్తు నే। నో వటువర్య యీ యనుచితోక్త
లు పల్కఁగ నీకు ధర్మమే॥ క॥ గాధితనూజుని మాయాం। భోధిన్ మగ్నత యే
లమునఁ గెడిగిరిక। న్యాధవు సేవాద్రోణిక। సాధనముగ నిస్తరించు [illegible] సెలా॥
తే॥ ఇంద్రసన్నిభుఁడగు హరిశ్చంద్రవిభుని। ధైర్యగాంభీర్యశౌర్యసుస్థైర్యనై
భావంబులెఱుఁగక విప్రలాపంబులరక। పలుకుచున్నాఁడవో వెఱ్ఱి బ్రహ్మచారి॥
సీ॥ అపరపద్మాసనుండగు కౌశికుండును నీవును నింద్రాది దేవతలును। మేలు మేలని
చాల మెచ్చి నుతింపనిశ్చలుఁడు హరిశ్చంద్రచక్రవర్తి। యాతఁడ రత్నశాలివార
కేకిన మేటిమార్తాండకులకర్తమర్దితారి। నిత్యసత్యస్ఫూర్తి నిర్మలతరకీ
ర్తిఁ బ్రబల హిమాద్రిజాభర్తకరుణ॥ తే॥ వడసి క్రమ్మఱ బాలించు ప్రాభవము
న వక్రమేమియు లేక భూచక్రమెల్ల। ననిననిది యంతయును నికుమనుచుఁ బ్రమో
దమిగులనద్భుతమొదవంగ గగనవాణి॥ వ॥ అంతన మహీకాంతుండమ్ముదియుఁ
[redacted]

గనుంగొనియిద్దవంబుమనకునిచ్చోట నాలస్యంబు సేయంబనికాదుపురోభాగం బునఁగవ్యోతిత్రమాత్రంబునఁగా త్ర్యాయనీకశత్రునివాసంబునుకమనీయ సంప ద్విలాసంబును కలుషలతావితానశితాసియునగు కాశీనగరంబు ప్రకాశించు చున్నదియదిఅప్పురంబుప్రవేశించి కౌశికు ఋణవిమోచనోపాయంబుచింతింప వలయుననికాంతా సమేతుండై కొంతదవ్వరిగిముందట" సీ॥ జాహ్నవీనిర్మల జలపరిక్షాళితబహులోకభీకరపాతకంబు। విశ్వనాథకిరీటవిధుకళాకౌముదీ శముదయాచ్ఛాదితసౌధవీధి। కేశవస్వామ్యురోదేశప్రఫుల్లాబ్జవనమాలికా గంధవాసితంబు। కాలభైరవభుజాకలితఢక్కాఢిమిఢిమధ్వనిమహాడంబరం బు" తే॥నిండుమతిదుండిఘేశ్వరుఁడుండుభూమి। యన్నపూర్ణావిశాలాత్ములా టపట్టు।శ్రీకరంబైనవారణాసీపురంబు।గనియె వేడ్కహరిశ్చంద్రజనవిభుండు॥ వ॥ అనినవినికౌంతేయాగ్రజుండటమీఁది వృత్తాంతం బెఱింగింపుమనుటయు॥

మ॥ హితచేతోజలజాతసప్తహయసాహిత్యక్రియాంభోజసం। త తనిర్వక్రపరాక్రమక్రమణమంథగ్రావసంక్షోభిత। ప్రతిపక్షధ్వజినీధవప్రబ లగర్వప్రాభవాంభోనిధా। నతనూతిభ్రమచంద్రికావికచ కాంతాలోచ నేందీవరా।క॥శాండిల్యగోత్రవర్ధన। పాండిత్యాభరణదానపటవనవమా। ర్తాండతనూభవవిభవా। ఖండలదుర్వారవైరిగర్వాద్రిపవీ॥మాలినీవృత్తము॥ ద్యుమణివమలతేజాతోయజాక్షీమనోజా। శమితవిమతలోకాసాధురక్షవివే కా। కమలభవకులీనాకల్పవృక్షోపమానా। హిమగిరిసమధైర్యామెల్లనా మాత్యవర్యా॥ ❋

గద్య ❋ ఇది శ్రీమదాపస్తంబసూత్ర పవిత్రకౌండిన్యమునిచక్రవర్తి గోత్ర సకలసుకవిజనానీకమిత్ర దేచయామాత్రకుమార వి నయవివేకవిద్యాలంకారశంకరకవి నామధేయప్రణీ తంబైన హరిశ్చంద్రోపాఖ్యానంబను మహా ప్రబంధంబునందు తృతీయాశ్వాసము.



శ్రీరస్తు.

హరిశ్చంద్రోపాఖ్యానము - చతుర్థాశ్వాసము.

శ్రీచారుసదనపదనే। వాచరణనితాంతనియమహర్షితనీహా। రాచలకన్యావల్లభ। బాచయయొల్లప్రధానబంధునిధానా॥ వ॥ ఆకర్ణింపుము, అప్పాండవాగ్రజునకుమార్కండేయుండిట్లనియె। అట్లుహరిశ్చంద్రుండుకాశికాపురరిబుఁగనుంగొనితదీయపరిసరంబున। ఉరంగదనేకనిర్మలతరంగప్రఫుల్లసరోరుహాభ్రమద్భృంగదటవ్యయీప్రబలదీపితపుష్పలతాకుడుంగంబు। తాంగజరద్రథాంగకలహంసముఖాంబుపతంగజాహ్నవి। గంగఁ బ్రియాతిరేకమునఁ గన్గొనియొంబ్రమదాంతరంగుఁడై॥ ఉ॥ వారిధికామినీరాణిశిరీతివల్లభవైరికిరీటభాగమందారలతాంతమాలికజపంబులపాలిటివేల్పుటావుధా। శ్రీరమణీకుచాగ్రతటదీపితమౌక్తికహారవల్లిభా। గిరిధిచెప్పనొప్పెసఁగుఁగిల్బిషభూజకుఠారధారయై॥ వ॥ ఇత్తెఱంగునంబొల్చుచున్నయత్తరంగిణింగనుంగొనినమస్కరించి॥ శా॥ తల్లీమిన్నకనిన్నునాడినజనుల్ తారర్థిఁగైవల్యభా। స్వల్లక్ష్మిందగఁజట్టికొందురనినన్ వాంఛించిప్రేమంబునంధిల్లిన్నిన్గొనియాడువారికరుదేనిర్వాణసౌభాగ్యముల్। కల్లోలాపహృతాఘపంకత్రిజగత్కల్యాణిభాగీరథీ॥ తే॥ జాహ్నవీనీదుజలములు సదమలములు। లఘువులునుశీతలములుఁదలంపఁగ్రుంకు। లిడినవారికినల్లనౌమెడలుదలలు। జడలుగట్టులలాటంబులుడుకునరుదు॥ వ॥ అనిప్రశంసించుచుంగదిసిభక్తితాత్పర్యవినయసంభ్రమంబుఱుమనంబునంబెనంగొనుచుండసుతసతీసమేతంబుగాఁగృతస్నానుండైపరమధ్యానపూర్వకంబుగామాధ్యాహ్నికక్రియాకలాపంబులునిర్వర్తించిమహూర్తమాత్రంబు తదీయసైకతక్షేత్రంబునవసియించిగమనాయాసంబుదొలంగుటయు నచ్చోటువాసివచ్చుచుంగాశీపుటభేదనప్రభావంబభివర్ణనాపూర్వకంబుగావినిపింపఁదలంచియిట్లనియె॥ శా॥ ఏతత్పట్టణవైభవంబులమరన్ హేలావతీధాతకున్। వాతాశప్రభుతారకాహీతులకున్ వర్ణింపఁగాశక్యమే। చేతోజాతభయంకరుండుసుజనక్షేమంకరుండిచ్చటంబ్రీతింగాపురముండుశంకరుఁడుమాబింబాధరాయత్తుఁడై॥ క॥ పంచాస్యమధ్యయిచ్చటఁబంచత్వముఁబొందెనేనిపరికింపంగా। పంచమహాపాతకుఁడగు। పంచజనుండైనఁబంచబాణారియగున్॥ సీ॥ త్సౌఖరంబులుపాఁతుగదలంగనేవేళనోలినస్తుతవాయువులువిసరు। ద్వాదశరూపముల్ద్రాల్చియుగనయూఖుఁడేవేళఁబచరించునెడఁబీఱము। దుష్కరంబులుగాఁగఁగులనదు [redacted]

బుషహలావ తారాభ్రజాల మే వేళ వర్షాములు గురియు। భువనంబు లెల్లనంభోమ
యంబులు గాఁగ విష రాసులే వేళ వెల్లివిరియు॥ తే॥ జంతునివహంబు లే వేళ సమసి
పోవు। నట్టిదుర్దాంతభయదకల్పాంత వేళఁ। బొరయ దాపదవణుమాత్రమును గు
రంగ। నేత్రయి కాశికాపుర క్షేత్ర మరయ॥ తే॥ ప్రసవకోమలి యీ పుర బాహ్య
సీమఁ। గోరి వసియించు చండాలకులజు నైనఁ। బోలఁజాలఁడు। జరపాలకుండు
గలపుధ మార్థ కామ మోక్షంబు లిచట॥ తే॥ వనజలోచనయు త్తరంబున నుదక్షి
ణమునఁ గోనియాడఁదగు వరణయును నసియు। గతుభుగీశ్వర దిశ మణికర్ణికయు
ను బశ్చిమంబున దుండియుఁ బ్రణుతిఁ గాంచె॥ క॥ వారాణసి వారాణసి। వారాణ
సియను చుభక్తివశుఁ డైన రుడం। భోరుహమిత్రోదయ వే। ళారంభంబునఁ దలం
పనణఁగున ఘంబుల్॥ తే॥ వనరుహాననవందారు జనమనోర। ధార్థదము లైన బ
హు పుణ్యతీర్థ ములకు। రాజు శ్రీకాశికానగరంబు సకల। వేదశాస్త్రపురాణార్థ
విశ్రుతంబు॥ క॥ కమలాయతాక్షి యిన్నగ। రము పంచక్రోశములను రాజీవభ
వాద్యమర సదా సేవ్యంబులు। శమితాఖిలభయదకలుషసముదాయంబుల్। ఉ॥
పాత్రమహామతీ ప్రతిభ వాయకమర్త్యుఁడు కాశికాపురీ। యాత్ర కుఁబూని భక్తి
నయి దాలడుగుల్ గమనించినక్ మృగీ। నేత్రయతండు గాంచుఁ దగనిర్జరవల్లభ
తృప్తిహేతుయా। గత్రయపుణ్యపూర్వకము గాఁగ విశేషయశోవిలాసముల్॥
శా॥ తాత్పర్యంబున జాహ్నవీజలములం దానంబు గావించి తా। హృత్పద్మంబున
భక్తి నివ్వటిల విశ్వేశున్మహాదేవునిం। సత్పంకేజన తామరుక్ గిరిసుతా ప్రాణేశు
బూజించు సం। విత్పారీణునకబ్బు నెల్లపుడు తస్వీము క్తిసామ్రాజ్యముల్॥ వ॥ అని
కాశికామాహాత్మ్యంబవ్వరారోహకుం జెప్పుచుం జనిచని॥ సీ॥ కుముదమిత్రోప
పలగోపురంబుల చేత విద్రుమప్రాకారవితతి చేత। మరకతహరినీలమండపంబుల
చేత బహుశాతకుంభకుంభముల చేతఁ। జాలదీపించు ముత్యాలమ్రుగ్గుల చేతఁ గ
నుపట్టు పట్టుమేల్కట్ల చేతఁ। గమనీయపద్మరాగచ్ఛత్రముల చేత వృషరాజ కేత
నశ్రేణి చేత॥ తే॥ మహితకర్పూర ధూపధూమముల చేత। నవ్యమాణిక్యనీరాజన
ముల చేత। శంఖభేరీమృదంగ ఘోషముల చేత। వెలయు నవ్విశ్వనాథు దేవళము
గాంచె॥ వ॥ కాంచియా సార్వభౌముండ ద్దేవతాసార్వభౌమునిం బ్రవిమలభక్తి
పూర్వకంబుగా దర్శించి సాష్టాంగదండప్రణామంబుల నేకంబు లొనర్చి చేదో
యి మొగిడ్చి వేదోక్తప్రకారంబున నిట్లని వినుతింపం దొడంగె॥ సీ॥ క్షీరాబ్ధిసంభవ
క్ష్వేళానలోగ్రకీలావళీ నిలకంఠాంజిరాయ। పవనాశనాధీశ పర్యంకకంకప
త్రాస్తమితత్రిపురాసురాయ। మౌళీందుచంద్రికాజాలస్ఫురద్దేవనిమ్నగాకైర
వేందీవరాయ। పావనాచారసద్భక్తలోకానీకమానసాంభోజాతమధుకరా

యు॥ తే॥ వసుమతీధరకన్యకావతంసలస్త । నాగ్రకాశ్మీరసురభిదోరంతరాయ ।
మందిరాయితకైలాసకందరాయ । హస్తిచర్మాంబరాయ తుభ్యం నమోస్తు॥
క॥ నాదుమనోభ్రమరము నీ । పాదాబ్జమరందబిందుపానక్రియలన్ । మోదంబం
దఁగఁ జేయుము । కోదండీకృతసువర్ణకుధరమహేశా॥ చ॥ అనుచుఁ బ్రియంబు
మీఱఁ గొనియాడి ప్రదక్షిణమాచరించి మజ్జననముధన్యతం బొరసెఁ జంద్రకళా
ధరు విశ్వనాథుఁ బా । వనమతిఁ గాశికాపురనివాసుఁ జూడఁగఁ గంటి మంటిఁ జ
య్యనఁ బెడఁ బాపఁగల్గెనుభయంకరకిల్బిషసంచయంబులన్॥ వ॥ అనిపలుకుచున
చ్చోటు వాసి॥ సీ॥ నీలవర్ణాంగుఁ ద్రిశూలహస్తుఁ గాలభైరవుఁ జాలసద్భక్తిఁ గొ
లిచి । యన్నపూర్ణకు విశాలాక్షికాశ్రిత దేవతాధేనువులకు వందన మొనర్చి । సిరి
బేరురంబునఁ జెలువొందఁ జేర్చిన కేశవస్వామికిఁ గేలు మొగిచి । ప్రత్యూహవా
ర్వాహపటలికాగంధవాహుని దుండివిఘ్నేశు వినుతిచేసి॥ తే॥ ప్రమదలీలలలో
లార్కుఁ బ్రస్తుతించి దండపాణికి సాంష్టాంగదండ మొసఁగి । రూఢి వాసవభాం
డేశ్వరుని భజించి । యుపగతాఘంబు ముక్తిమండపముఁ గాంచి॥ వ॥ వెండియుం గ
ల్గువిశేషదేవతాస్థానంబులు దర్శించి కృతార్థుండనైతినని యొక్కరమ్యప్రదే
శంబు చేరియున్న నా సమయంబున నపాంగంబునం గారకణంబులు రాలన్నృపా
లశిరోమణింగనుంగొని కపటక్రియాదక్షుండగు నక్షత్రకుం డిట్లనియె॥ చ॥ ధరణిప
నేఁడు నెల్లియనుదక్కుఁబగా నెలనాళ్ళునయ్యెనే । నరసితి లెక్కఁబెట్టితిమి యా
యములేదొకవీసమైననే । వెరవున నింక మా ఋణము వేగ మెతీర్చెదొ కారమున్న
కే । సురిఁగెద వోవివేకగుణశూన్యతఁ బొందియు సత్యవాదివై॥ క॥ భూదయితవిన
వెయాల । స్యాదమృతం విషమటంచు నార్యజనంబుల్ । మేదినినెల్లెడఁ జెప్పఁబ్ర । మా
దము మితిగడచె నేని మాసంద్రుని చేన్॥ తే॥ మనుజనాథవృథాప్రయోజనమునం
దుఁ । దెలియనేరక యూరక దినదినంబుఁ । బ్రొద్దుఁబుచ్చుచు మా యప్పుసుద్దియెల్ల
మఱచియున్నాఁడవిది భావ్యమా తలంప॥ చ॥ ఇఁక మొక మోటమాత్రనొకయిం
చుక నిల్పక క్రూరవృత్తిఁ గౌశిక మునిమీఁద నానయిడి చెచ్చెర నంగడి నడ్డపెట్టి పా
యక బహుబాధలం బొదలునట్లుగఁ జేయక మాధనంబు రా । దకటన్నృపాలరు
ట్టుతగవాననునిష్ఠురంజేయనేటికిన్॥ ఉ॥ ఎంతయు దోషమయ్యె మునియెప్పుడు వ
చ్చునొ వచ్చినప్పుడేఁ । గొంతయు స్వాపతేయమిది కొమ్మని యియ్యక యున్న రో
షితస్వాంతుఁడగున్ మునీశ్వరుఁడు సంశయమించుకమైనఁ గల్గ దా । కంతువిరో
ధికిం దరముగాదణఁపంగ దదీయకోపమున్॥ క॥ పితజపహోమనియముఁడు । నై
తిరిగితి నిన్నుఁ గూడియరకాసయినన్ జేతికి వచ్చినయది లే । దీతుదకుంగినుకనొడ
[illegible]దిన్॥ క॥ ఇది యొయ్యె చెదన దెయిచ్చెదఁ । బదపదఁడని యా సంభాషిప

లు దెలుఁగుల నా హృదయము నొప్పించితివిక । గుదిరితో నెద నేదు నిన్నుఁ గొం
కక యిచటన్॥ తే॥ అదను పదను నెకూర్చి మాయప్పఁ దీర్చి । పొమ్ము నీవన్నఁ బోమె
యున్న పోవ మాని । బడలి జీతము వెట్టక బంటనగుచు । వెలచి నా కేలనీ వెను వెంటఁ
దిరుగ॥ చ॥ నినుఁ గని యుంగఁ జాలక వసీధవ గాధితనూజు మానసం । బున కెడనైె
లఘుత్వమునఁ బొందఁగ నేటికి నాకు నీవ నె । మన్నమున బుద్ధి యీఁడి యొక మా
గణముఁ జేసెద వంచు నుంటిమ । న్నఁ దొలిఁగించి నీ దొరతనంబుఁ బందడవి
తలంపఁగన్॥ వ॥ అనియి ట్లైలుంగున నక్షత్రకుండు పలుకు నిష్ఠురాలాపంబులు
బాణంబులంబోలె మనోఘాతంబు సేయుటయు నారాజన్యచూడారత్నంబు
వ్రీడాదైన్యంబులు ముఖారవిందంబున సందడింప నమందవ్యాకులత్వంబునం
బొంది పుత్రుండును గళత్రంబును దక్క దక్కిన విత్తంబణుమాత్రంబును గల్గ
మికిఁ జింతాఘనస్వాంతుండై చంచ్రమతింగనుఁగొని యేమియుం బలుక నేరక
యూరక బెట్టునిట్టూర్పులు వుచ్చుచు నానతశిరస్కుండై యుండుటయు నవ్వి
ధంబు నిరీక్షించి యాపురంధ్రీశిరోమణి యింగితాకారభావజ్ఞతావిశేషగుణధు
ర్యయు సవినయవివేకగాంభీర్యభాషాచాతుర్యయునై జీవితేశ్వరుం గనుఁగొని॥
ఉ॥ సండిన వేడ్క లోకములు సత్యమునన్నుతిసేయ ధారుణీ । మండలమెల్ల నేలినస
సమగ్రయశోవిభవుండవీవు మా । త్రాండకులేశ మూఢునివిధంబున భ్రాంతివ
హించి చింతనైె । నుండుట పాటిగా దుద్ధృతి యుల్లమున స్వలసిల్లఁ జేయుమీ॥ ఉ॥
మిక్కిలి దీనతం బొరయ మీకిది యేటికి నేము నెల్లియుం । దకుక్క వచూచినన్ మితిది
నంబు మహారమణాగ్రగణ్యయీ । యకట యమ్మ కేయుపాయమున నైన సువిత్తముఁ
గూర్చికీర్తిగాం । చెక్కఁ గమానివర్యుబుణమిప్పుడ తీర్చుట మంచి దారయన్॥
తే॥ మోసమగు నప్పుదీర్పక మున్న యొక్క । గడియతడవైన మితిసరిగడచె నేని ।
క్షితితలేశ్వర నిన్ను బొంకింపఁ బూని । కంకణము గట్టుకొన్నాఁడు గాధిపట్టి ॥ చ॥
పలుమఱు మిమ్ము నివ్విటువు పాయక క్ష్మయుగ్రతఁ బల్కునిష్ఠురో । క్తులకు నొకింత
యైన మది దుఃఖముఁ బొందకుడీ తఁ డెన్నిభం । గులఁ గడు మానసీయుఁడుత గున్న
నకేత నియాజ్ఞ సేయనో । జలజసఖాన్వయాభరణ సత్యవచోవిభవప్రతిష్ఠకై ॥ ఆ॥
పార్థివేశ యడి బిలిపాలు ద్రావించిన । చందమీమునీంద్రసందనుండు । కినిసి ఋణ
ముదీర్పుమనిమిమ్ము మాటికిఁ బరుష భాషణములు పలుకు నెల్ల॥ శా॥ రూపంబుల్
తగు తోఁటలుం జెఱువులుంగుళ్లున్ ధరన్నిల్పఁ గా । నేపుణ్యంబొనగూడు మత్స్యా
లకు ధాత్రీశాన్వయగ్రామణీ । యాపుణ్యంబు రయంబ ప్రాప్తమగు నిత్యస్ఫూర్తి
మై సత్యభాషాపారీణులకున్ వివేకముమదిన్ సంధిల్ల నూహించినన్॥ ఉ॥ కావు
నసత్యవాక్ గుణగౌరవసంపద [illegible]

త్వముఖీఱఁగనిత్యకీర్తిఱహా ! రావణులందిశాజలరుహారిముఖీకుచకుంభపాళి
కల్ ! శ్రీవిలసిల్లుచుండఁగయి సేయుము రాజులుసన్నుతింపఁగన్ ॥ తే॥ అర్థిఱమాసకి
ష్పడాంచు పాయంబు లేదు ! వినుముధీరతతోనసువిక్రయించి ! తీర్పఁసగమైన నే
డు గాథేయురుణము ! కడమకొకఁయుపాయంబుగలుగునెల్లి ॥ చ॥ అనవుడు
నంతరంగముననంములునాటినకంటెదుఃఖము ! బ్బినవెగడొందిభూవిభుఁడు
ప్రేయసిఁజంద్రమతీసతీమణిం ! గనుఁగొనిపలెఁ నశ్రువులుకన్నులఁగ్రమ్మఁగఁబ
ద్మఁగఁధియిట్లనుచితరోషభాషణములకట్ టపలఁకఁగనీకుఁబాడియే॥ క॥ దురి
తంబుగట్టుకొంటివి ! హరహరవినరానియట్టియతిపరుషవచ ! స్స్ఫురదగ్నిశిఖలు
నాక ! మఱరంధ్రవిపినములఁజొనిపినలినదళాక్షీ ॥ చ॥ ఇలఁబరికించినంబతులకె
ట్టిప్రయాసముఁబొందినైనఁగాం ! తలదగుభంగిఁబ్రోచుట యొధర్మఱము లేమ
లవిక్రయించితో ! జలరుహనేత్రభర్తఱలకుజన్మసుఖస్థితిఁజెందియుండఁగా !
సలిమలవేణులిందులకునందులకుంబరభోగహేతువుల్ ॥ క॥ కులశీలరూపగుణ
ములు ! గలిగినసతిభార్యయగుచుఁగనుసన్నలని ! చ్చలు మెలఁగనుండఁ పురుషుని !
కొలువముచెలువమ్ముగంధసింధురగమనా ॥ క॥ సతినమ్మి బ్రతుకఁబూనెదు ! పతి
కంటెఁ ద్రోసకారిపరికింపఁగనీ ! క్షితిలోన లేఁడు నావుడు ! ధృతిమెఱయఁగన
పుడుసాధ్వినృపుకిట్లనియెన్ ॥ ఉ॥ అంచితసత్యవాగ్విభవ యాపదఁజెందినవిత్త
మెల్లవ ! జించిఱకులాంగనంగరుణఁజేకొనఁగాఁదగుభార్యనైనని ! ర్వంచనవి
క్రయించియనివార్యవివేకధురీణతా ! భ్యంచితవృత్తిభర్తఱకునుప్రద్రవ
ముంబెడబాయఁగాఁదగున్ ॥ క॥ భూవరవివరింపఁగభా ! ర్యావిక్రయపాతకం
బునైననుబాయంగావచ్చుఁగానిమిఱిమి ! ధ్యావాగ్దోషంబుఁబాయఁదర మెవ్వ
రికిన్ ॥ తే॥ అనృతభాషణుకంటెదోషాధికుండు ! సత్యవాచాన్వితునికంటెనిత్య
సుకృతి ! వెతకిచూచినఁబొడమఁడుర్వితలేశ ! పవనభుక్స్థానవామరభువనముల
నః ॥ క॥ దారసుతాదులమోత్తము ! గోరెడువారలకుఁదగదుకూడఁగనని ! స్వా
రమతిసూరిజనములు ! ధీరతఁదన్మోహలతలఁద్రెంపుదురనఘా ॥ మ॥ ప్రతికూ
లోక్తులుపలఁకఁగావలదుభూపాలాగ్రణీయిత్తఱిన్ ! ధృతిఁజిత్తంబుననిల్పి ది
గ్భరితకీర్తిఱస్ఫూర్తితోఁగూడిసూ ! నృతవాక్యంపదఁబొందుభూజనులఃవర్ణిం
పంగనామీఁదఁ మోహతమఃపుంజము బాపుచిన్మయవివేకాదిత్యబింబంబుచేన్ ॥
వ॥ అనిదండప్రణామంబులాచరించి కరకమలంబులు మొగుడ్చుటయునగ్గంధగ
జగామినింగనుఁగొనివసుంధరావల్లభుండుల్లంబుననొకింతధైర్యంబవలంబిం
చియిట్లనియె॥ తే. ప్రసవకోమలివిను నాడుభయదమగుచుఁ ! బేర్చుకార్చిచ్చుచూ
రగఁబంపినవిశేషదోషకారికిఁగఠినచిత్తునకునాకు ! నిప్పుడీతెంపుసేయుట

మెంతయైన॥ శా॥ ఏణీలోచన నామిత్రమునకీ కీపాటు పాటిల్లెనే। క్షోణీనాథుల రాణివాసములు చక్షుఃకౌతుకాపాదినీ। శ్రేణీలాలిత హార్మ్యవాటికలలోఁ గ్రీడాస్వేచ్ఛంబుం బ్రాణేశాన్వితవై సిరిం దనరి సుఖప్రౌఢిన్ వినోదింపఁగన్॥ తే॥ సకల రాజన్యకన్యకాజనము లపుడు। నిన్నుఁ బరిచర్య సేయుచు నెమ్మిఁ గొలుతు। రుత్పలేక్షణ యిపుడు నిన్నొక్కరునికి। దాసిఁగా విక్రయింపఁగఁ జేసె నజుఁడు। మ॥ తనుమధ్యన్ హరినీలవేణి బిసహస్తం బక్వబింబోష్ఠిఁ జం।దనగంధిం బికవాణిఁ బిసరుచిం గాంతామౌళిరత్నంబు నా। కనుసన్నన్ మెలఁగంగ నేర్పుగల రాకాచంద్రబింబాననన్। నినుఁ బాపెన్విధి నేఁటితోఁ గలువకంటీ నిర్దయస్వాంతుఁడై॥ తే॥ తరుణి నా మాట కడు గేఁడు దాటవెన్నఁడు। పతివ నా మానసమునఁ బాయక వసింతు। వింతి నా కన్న పెన్నిధి వెన్ని చూడ లలన నా పూజ్యసామ్రాజ్యలక్ష్మి వీవు। సీ॥ మందిరారామసీమంబులై విలసిల్లు భయదాటవులు పద్మపత్రనయన। కనకహర్మ్యంబులై కనుపట్టు సానువద్గహ్వరాంతరములు సింహమధ్య। పట్టెమంచము మీఁది పఱపులై శోభిల్లుఁ బూరిపానుపులు కర్పూరగంధి। శాల్యోదనంబులై చవులు పుట్టఁగఁ జేయు శాకపాకాదులు సదమలాంగి। గరిమ నినుఁ గూడి చరియించు కతన నాకు నిందుబింబాస్య యిన్నాళ్లకిపుడు నేఁడు। పొగడఁదగు నాదు రాజ్యవిభూతులెల్ల। నెఱయఁ బెడఁబాసి పోవుట యెఱుకపడియె॥ క॥ ఏణాక్షి నిన్నుఁ బాసినఁ। బ్రాణంబులఁ బాసినట్లు భవదీయగుణా। క్షీణప్రతిభావిభవము। ద్రోణికగా నేఁ దరింపుదుఁ విపదబ్ధుల్॥ వ॥ అని చింతాపరంపరాయత్తచిత్తుండై యున్న యా నృపోత్తముం గనుఁగొని వెండియుఁ బ్రచండకోపంబునం దాపసకుమారుం డిట్లనియె॥ శా॥ ఆలస్యంబొనరింప నేటికి నృపాలా తెమ్ము మా సొమ్ము సత్యాలాపంబులు నిల్పదేని మతిమోహంబి వ్యోడఁ బోనుమీ। జాలిం బొందెద వాలి నమ్మఁటకు సంసారంబుపై భ్రాంతినో। యీలాగుల్మన మెచ్చుగా వుతుది నిన్నెంతైనఁ బోనిత్తునే॥ క॥ ఇకఁ గలువకంటి నమ్మక। తకరాని స్వల్పండుగలదె తరి రంపఁగనీ। యకట అక్రమముగూర్పఁగఁ। గ్రకుఱ ననంగ డికిరమ్ము కాంతయు నీవున్॥ ఉ॥ పోయిన యంతవట్టునకుఁ బోకడ పెట్టుము శీఘ్రవృత్తిమై। నీయుడు రాజబింబముఖి నేటికి నూరక మాటిమాటికిన్। మాయలు సేయ నీకు సిది మానవనాయక హేయమైనగా। ధ్యేయుని తోడ నొక్కమాట తెంపున నాడుము సత్యవాక్యముల్॥ వ॥ అని కేలు గేలం గీలించి తివియను ద్యోగించుటయు నమ్మునికుమారు నిష్ఠురవచనంబులకుం గలంగి యయ్యాదిమ చక్రవర్తి కులాంగనావిక్రయార్థంబు పట్టణ విపణిమార్గంబునకుం జను దేర నయ్యవసరంబునఁ బౌరజనసమాజంబు లత్యంత సంభ్రమంబునం జనుదెంచి। సీ॥ ఆజానుదీర్ఘబాహాదండయుగళంబు మేరుసాను [illegible]

బుఁ బ్రాభాతజలజాతపత్త్రనేత్రంబులుఁ జాలవెడల్పైనఫాలతలము। నాకాశ
మణిబింబవికాశతేజంబుఁ గంబుబిబ్బోకంబు గలగళంబుఁ । బద్మరేఖాస్ఫూర్తిజ
భాసిల్లుపదములు సింహంబుఁ దలపింపఁ జేయు గతియు॥ తే॥ కలిగియొప్పారి రెండ
వ కైటభారి। మాడ్కి నున్న హరిశ్చంద్రమనుజవిభుఁ । డనిమిషేక్షణములవిలోక
నమొనర్చి। యుల్లమానసమ్మదంబులు వెల్లివిరియ। ఆ యిమ్మహానుభావుఁ డెవ్వఁడో
యొకొఁ గంగఁ బోలదధికతుహినజాలపిహిత। కమలసఖుఁ డుపోలఁ గానంగన
య్యెడు। నెచటి వాఁడియొకో యితని రాక॥ చ॥ శిరమునఁ బూపచందురుఁడు చే
న్నువహించిన మేరుధన్వియో । యురమునఁ గౌస్తుభంబు చెలువొందిన యిందిర
ప్రాణనాథుఁడో। కరముఁ శైలభేదియగు కైదువ యున్న శచీకళత్రుఁడో। తిర
ముగ నీతఁ డంచు వినుతించిరి హంసకులావతంసముల్॥ వ॥ ఇట్లు వినుతించి యతని
పిఱుందం జను దెంచు నాత్రైలోక్యసుందరియగు చంద్రమతిం గనుంగొని॥ సీ॥
అరుణాబ్జచరణకాహళజంఘకదళికాస్తంభోరు పృథులినతలనితంబ । యావ
ర్తనాభిపంచాననమధ్యచక్రస్తని బిసహస్త కంబుకంఠి । బింబోష్ఠి దాడిమీబీజ
రదన చారుతిలప్రసూననాస యిందీవరాక్షి। కాముకభ్రూయుగ కైరవాప్తశక
లఫాలపుష్కందరానీలవేణి। తే॥ మత్తగజయానచంద్రికామందహాస। ప్రవిమలస్వ
ర్ణకేతకీప్రసవగర్భదళతనూవర్ణపరిపూర్ణధవళకిరణ। వదనయీయంతి
చెలువంబు వశమె పొగడ॥ చ॥ అనికొనియాడుచుండ వినరయ్యాకృపామతిఁ బౌరు
లారస। జ్జనసుతకీర్తులార గుణసాగరులార మదీయమైన వ। ర్తనము సమస్త
ముం దెలియఁ దాఁచక చెప్పెదనంచుఁ బల్కెని। ట్లినజననాయకాగ్రణిముఖాంబురు
హంబున దైన్యముబ్బగన్॥ తే॥ జలజహితవంశజుఁ డను త్రిశంకుధరణి। జానిసుతు
డ హరిశ్చంద్రజనవిభుఁడను దృహిణనిభుఁడగు గాధిపుత్త్రునకు ధాత్రి। దానమిచ్చిన
వాఁడను ధారమహిమ॥ చ॥ అనిమిషలోకవర్ణితమహామహిమాస్పదమూర్తివైన
య। మ్మునికులచక్రవర్తికటము చ్చట ఖార్థముఁ బ్రేమ నిత్తునే । నని యొడఁబడ్డవి
త్తమునకర్థి నుపాయము లేమినీవధూ। జనమణి నమ్మఁ బూనితిని సత్యముఁ బొందఁ
మనంబు గొల్పమిన్॥ మ॥ అత్రిసమానులున్ విధుధాంశుకులీనులు మన్మథద్వేష
న్మిత్రనిభార్థవంతులున మేయబలాఢ్యులు నైనబ్రాహ్మణ । క్షత్త్రియవైశ్యశూ
ద్రకులసంభవులార మదీయభార్యను। త్పుత్త్రవతిన్ ధనార్థినయిపోకడఁ బెట్టె
దరందు విల్వఁగన్॥ సీ॥ నిద్దంపుటనుమించుటద్దంబుఁ బ్రహసించు ముఖమండలము
గలమోహనాంగి। వెల్లిదమ్మితూఁడుకులవిభ్రమంబుల గెల్చు కన్నులుగలకలకంఠకం
ఠిఁ। బూవుగుత్తులతోడఁ బోరాడు నవ్వోపు వక్షోజముల్గల మృగరాజమధ్యఁ। గొంద
మతుమెదల్పఁ గొందఘటింపఁగఁ జాలు కుంతలంబులు గల గురునితంబ॥ తే॥ బ్ర

చ్చి పగడంపుఁదీఁగకు హెచ్చు జూపు। కెం.పువాతెఱఁగల రాజకీరవాణి। బ్రతు
తెఱఁగాంచిన పాలిభాగ్యలక్ష్మి। విక్రయించెదఁగొనరయ్య వేగవచ్చి॥ క॥ కులసతిని
మ్మెడు వేఁడుము। గల దేయని పరిహాసింపఁగావలవదు నా। పలుకులు విని నను గృ
పతో వెలయఁగ రక్షింపరయ్య వేడెద మిమ్ముల్॥ వ॥ అనియత్యంత దైన్యంబున నం
గనాంగనవిక్రయంబు గావించు నా చక్రవర్తిఁ గనుంగొని పౌరజనానీకంబు
లుశోకాతిరేకంబున॥ చ॥ అకట వెడంగు గాఁడె ధర నారయ నీనరనాయకుండు
కో। శుకపటంపు వాగురలఁజిక్కి యొకింత మేలుం గలేకక। ల్పకనిభ దానవిస్ఫు
రణఁబాయక సర్వమహీతలంబునన్। రికయొసఁగంగ నేటికి విరక్తిజనింపఁగ నే
గిరించుచున్॥ క॥ అదియును గాక కులాంగన। సుదతీరత్నంబు నమ్మజూపుచు నన్నా
డి దెయాతని బుణమునకై। వెదకిన ధరలోన సిట్టి వేఁదుఱుగలఁడే॥ తే॥ కొంత
పాత్రపుటీవి గాకింత లేసి దలము తప్పవయీ వుబుతగునెయియ్య। ఇచ్చి మఱికో
లుకోన లేక మేపుదఱిఁగి। పోవఁదెగడ రెజనులు దుర్బుద్ధియనుచు॥ క॥ దారసుత
యుక్తముగ సం। సారంబంతయును విడిచి చరియించు మహా। వైరాగ్యనిధి మొ
యీవసు। ధారమణుఁడు ధరణి యెల్లఁదపసికి నొసఁగన్॥ ఉ॥ ఇంకొక నాటిమే
లునకు నిప్పటి సౌఖ్యముఁబాసి యెంతయుం। బొంకము తూలియుండుట యుబు
ద్ధి యొకో పరికించి చూచినన్। శంకయొకింత లేక యతిసాధ్వి సరోరుహపత్ర నే
త్ర నేణాంకముఖిన్ విలాసవతినమ్మఁగఁబూనెని వేకహీనతన్॥ క॥ నాలుక యె
ట్లాడెనొ యీ నీలాలక విక్రయింపఁ నృపతికి మోహం। బేలీలను డిగె ధైర్యం। బేలా
గునఁబాదుకొని యెహృదయములోనన్॥ ఉ॥ ఈ యెలదీఁగఁ బోఁడిఁ గృపయిం
చుక కల్గక విక్రయించుట। న్యాయము మేదినీపతికి నారయ నక్కట యెంత కల్గి
నం। బాయక స్వాప తేయ మొకభంగి మహింబడయంగ వచ్చు గా। కేయెడనైన
నిట్టి శరదిందుముఖింబడయంగ వచ్చునే॥ వ॥ అనిపలుకుచుండ వెండియుఁగొంద
ఱు లోకోభిన్నరుచియను వాక్యంబు నిక్కంబు గా సిట్లనిరి॥ ఉ॥ ఈరవివంశదీపకు
ని నేటికి నేరము లెన్న భూపతుల్। ధారణి దొల్లి విప్రులకు దానములియ్యరొ విత్త
వశుల్ మహో। దారతతో నొడంబడరొ దర్పమునం జలపట్టి యీగతిన్। ఘోర
విపత్పరంపరలఁ గుందగఁ జేయరు గాక క్రూరతన్॥ క॥ కడు భక్తి మొక్కి జను
చో। గుడిమీఁదం బడిన యట్లు కువలయపతికిన్। బడిబడి దానములియ్యఁ। దొడిబడఁ
గౌశికుని చేత దొసగులు దగిలెన్॥ సీ॥ కాపట్యమును దీర్ఘకోపంబు గర్వంబు యతు
తులకేటికి మహీపతుల యెడల। నలఘు వివేక శూన్యులు భూమిదివిజులు విపరీత
ము లువీరి వృత్తులెల్ల। విశ్వసింపఁగ రాదు వీరి వైఖ్యానత్యంత మాయావాదుల
రసి చూడ। నుపకార మొనరించిన పరమపుణ్యులకపకార మొనరింతురదను వేచి॥

తే॥ బలిదనుజుఁ జేరి వామన బ్రహ్మచారి। మునుపదత్రయమాత్రంబు భూమి వేఁ
డి। పిదప నాతనిఁ బంధించి పెంపుడించి। ప్రాని త్రోయఁడె పాతాళభువనమునకు॥
చ॥ అరయఁగఁ గశ్యపాదివసుధామరవర్గము జామదగ్న్యుచే। ధరణితలంబు
సర్వము నుదంచితలీలఁ బరిగ్రహించి రా। నిరుపమదానకల్పకమునీంద్రుఁ ధిరోగ
మునందు నైనను స్థిరముగ నుండనీక యతిశీఘ్రముగన్ వెడలంగఁ ద్రోయరే॥ ఉ।
ఇన్నియు నేల కౌశికమునీంద్రుఁడు దొల్లి వసిష్ఠుని టని। ష్టాన్నములన్ భుజించి
తుది వాతని కెగ్గొనరించెఁ బూని నే। డిన్నరనాథకోత్తమునిహీనవితీర్ణనిధా
ను నిత్యస। త్యోన్నతుఁ జాలలాఘవమునొందఁగఁ జేయుచున్నవాఁడొగిన్॥
తే॥ అనుచుఁ బలుకుచు నడఁగ నందులోన। నొక్క కొందఱు పాణిపయోరుహ
ములు। కర్ణపుటములఁ జేర్చి దుఃఖము జనింప। విశ్వనాథుని కాశికావిభునిఁ దలఁ
చి॥ క॥ విత్తము గలదని నరనా। థోత్తమ కామినులఁ గొనఁగ నుచితంబగునే యొ
త్తిలి వారల నుడికపుఁ దొత్తులఁగా నేలఁ జాలుదురె మనబోఁటుల్॥ క॥ మనమె
క్కడ నివ్వనజాలుదురె మనబోఁటుల్। క॥ మనమెక్కడ నివ్వనజా। ననమెక్క
డ గర్వమున ధనంబిడి తెగువం। గొన నెక్కడ వరవుడుగాఁ। బనిఁగొన నెక్క
డఁ దలంప భాగ్యంబగునే॥ ఉ॥ కోరి తలంప సింహమునకున్ మఱి సింహమె కాక
దండ పెం। పారఁగ జంబుకంబవునె యబ్ధిపరీతసమస్తధారిణీ। భారము ప్రా
నికీనారమఁ బాయ యీతని కెంతుఁ బ్రాపు కా। శీరమణుండు దేవగణసేవ్యుఁ
డు శంభుఁడు గాక మర్త్యుఁడే॥ వ॥ అనియుగ్గడించుమునకిచ్చెలువ విలువంగ తగ
వ్యంబు కాదని పురజనంబులు నిజమందిరంబులకుం జనిరంత। సీ॥ గాధినందనుని చే
బోధితుండై శైశ్చకూటమున్న యప్పాకి నరిగి। వికృతమహాసురవేషంబు గై
కొని కపటవృత్తి కేఁగాని పుణ్యుఁడగుచు। గణన సేయఁదరంబుగాని సమగ్రసంప
దగల్గియును భవింపఁగ లేక। పచ్చపైకంబైన వెచ్చంబు సేయుట స్వప్నంబునను
గాని వాఁడుగాఁగ తే పడ్డికను వెక్కసంబుగా వొడ్డి పెకుక। చోటుల ఋణంబు
లిచ్చి నిష్ఠురతఁ బూని। కాలకౌశికుఁడను పేరఁ జాలు దీవ। భావమెల్ల నుదనయందు
బాదుకొనఁగ। ఉ। ఈభువిఁ బామరుంబలియ నీగకు గాటును నీకయెంతయున్।
లోభపరాయణాత్మకులలోన బ్రసిద్ధుఁ డితండనంగని। ష్ప్రాభవవృత్తిఁ బూని
కలుషంబునకోడక మానసంబునం। దాభయమేమియు గ్రతరదానములోలిఁబ
రిగ్రహించుచున్॥ తే॥ మెలఁగువాఁడంగడికి వచ్చి మేదినీశు। మాటలాలించి మిగు
లసహ్యముఁ బొంది। దష్టుఁడిక నేఁడు నా చేతఁ దగులువడియె। గౌశికునిఁ బ్రీతినొం
దింపఁగలిగె నాకు। సీ॥ ఎదురవ్యో నాడఁ బోయినతీర్థము మద్భుతమావహిల్లంగ
నీయవసరమునఁ। గపటకృత్యంబు బుకల్పించి వెఱపించి బెదరి పోవంగఁ జేయు

దునృపాల ! గాధేయమదిలోనఁ గరుణారసము పుట్టు నుచితవాక్యంబు లనూన
డెంది! వక్రించి కులకాంత విక్రయించు తలఁపు సర్వంబును దుఃఖపుదఁ జతురలీల॥ తే॥
నంతలో నేఁడు నెల్లి యనరిగె నేని! కడచు మితి బోఁకుఁ బారయ భూకాంతుఁ డను
వు! నొచ్చుఁ గృతనిశ్చయుండయి యాక్షణంబ! నృపశిఖామణి ముందఱ నిల్చెట
యును॥ సీ॥ దేవురించుచు వాజై దేకిన మొగమును బడఁ బాఱు ముం డెడి బడుగుతో
డలుఁ బొలుపేది మెదుకకంపున నీసు సిగయున్న బల్లమీసములు నుబ్బిల్లి కండ్లుఁ! జిం
బ్బోతు గడ్డంబుఁ గెడ్డ చూపులుఁ జాలఁ జివికిన కోలయుఁ జింపి గోచు గుఁ! బాఁత దో
వతులు నొబంచాంగమును ఫాలతలమునఁ బట్టె వర్ధనామఁ గలిగి॥ తే॥ ముష్టి మొత్తి
న ధాన్యము ల్ముడిచినట్టి! ముఱికి బట్టలు భుజపు పైఁ దఱచు ద్రేల! నేవ మొనరించు మా
యావహీనుపర్వఁ గాలకౌశికఁ జూచె భూపాలకుండు॥ వ॥ చూచి యతనిఁ గు
లుతం బెనంగొనియున్న యజ్ఞోపవీతంబు లకతంబున మహీదేవుఁగా నెఱింగి కీ
రారవిందంబులు మొగిడ్చి వందనంబుఁ జేసి మందహాసంబొనర్చి యారాజమం
దారుడు కుశలం బడిగ్లని యె॥ తే॥ నీదు వంశంబు నడకయు నిశ్చయముగ! దెలియునం
దాఁక నాశీర్వదింప రాదు! మాకు నెఱుఁగంగఁ జెప్పుమా నీకులంబు! వర్తనంబుని
జంబుగ వలయుఁ దెలియ॥ క॥ ఎవ్వండవీవు నీవా! రెవ్వరు నీనామధేయ మెయ్యది
మ్మిగులన్! నివ్వటిలు చులుకందనమున! నివ్వనితన్ విక్రయించె దేయ కథ యతన్॥
సీ॥ వివరింపఁబడి కాఁడ వృవలెను వ్వాఁడ వవయవస్ఫురణ చేనదటు గల్గి! కూలిప
నల్ సేయు హాలికవృత్తికిని నోపు వీకృత్యము చితమగునె! దూరదేశము పోయి
ఘోరమార్గంబున బలిమి మైఁ దెచ్చిన పరవధూటి! గలుషంబునకుఁ దలంకక భా
ర్యయని బొంకి విక్రయించుట మాకు విశదమయ్యె॥ తే॥ ఆ రెకులు చూచి కేని మహా
ప్రమాద! మీ విలాసిని విడిచి నీవెచటికయిన! వేగ నఱుకుము కాదేని విశ్వసించి!
పూని నాయుపదేశించు బుద్ధి వినుము! ఉ॥ బానిసెగాఁగ నీవికచపద్మదళేక్షణ దా
రవాసిసి! మ్మానము మీఱ నాకొసఁగుమా భవదీయకృతాపరాధముల్! పూనిక
నేను గైకొని ప్రభుత్వము గానఁబడంగ నిల్చి యే! వానికి లోఁగ కెంతతో రవచ్చినఁ
గా కైదవిన్నఁ గూరిమిన్! క॥ అని యీగతిఁ బల్లవపులు! గొనకొనియవంగ విప్ర
కులజుని తోన! మ్మనుజేంద్రుఁ డధిక ధైర్యం! బున నిట్లని పలికె శంకఁ బొందక తెలివిన్
మ॥ అవివేకంబున విప్రలాపముల నేలాపల్కెదీలాగునన్! రవివంశుండఁ ద్రిశంకు
నందనుఁడ నే రాజ్యంబు పాలించుచో భువిలో నెన్నఁడు జోరవాక్యము వినన్ భూ
దేవ యిన్నాళ్ళకున్! జెవిసోఁకెన్ మదిలోన సహ్యముగనీ చేతన్ మహాదోషము
ల్! చ॥ అతిశయరోషసంయుతమహాహిభయంకరమండలాగ్రఖం! డితరిపుదంతి
కుంభతటనిర్గలమౌక్తికరాజిఁ బూనియా! యితజయలక్ష్మికిన్ బరిణయాంగము

గాదలఁ బ్రాలువోయు పాత్రతఁగల క్షత్రవంశజు కరంబులు హాలికవృత్తి కోర్చునే
చ॥ భయమునఁ బొందిదైన్యమునఁ బాఱుఁడు వచ్చి మఱుంగుఁజొచ్చినం। దయఁజేసు
కొత్తఁగాన భయదానమనూనము గాఁగ నిచ్చిని। శ్చయమతితోడఁ బ్రోచుటది యు
క్షత్రియధర్మము గాక నాకుని। న్నియును బరిత్యజించి మహిసిర్జరు చాటున నుండ
బాడియే॥ క॥ ఆలాగు నజరియించిన। నేలా ధరియింప విల్లు నిషువుల పెల్లున్। వాలు
కరవాలు నసువుల కీలు ఘనశ్రీలు విమలకీర్తుల మేలున్॥ క॥ బిట్టుదము మోవవచ్చిన।
పట్టున ధైర్యంబు వదలి పలుమఱు మిగులన్ రట్టుపడి తమకిమదిలో। నట్టిట్టనె నేసి సం
వ్వరా సరివారల్॥ సీ॥ సర్వసర్వంసహాచక్రంబు గాధినందనునకు నేర్పడ దారబో
సి। యాజటిలోకబిడౌజునకటమున్న యజ్ఞకారణము నెయ్యమున నియ్య। కొనిన
విత్తమునకు వనజాయతేక్షణ విక్రయింపంగ నుపక్రమించి నాడ హరిశ్చంద్ర నా
మధేయాంకుఁడ నీ లీల దుర్భావ లేల నీకు॥ తే॥ మిన్న కుండుము కాకున్న మెలఁతఁ
గొనఁగ। జాలితివ యేని హేమనిష్కములు కోటి। జట్టి గానిచ్చి మన్మనస్తాప మెల్ల।
బాపికొనిపొమ్ము విప్రయూషద్మమా ఖని॥ ఉ॥ నావుడు బ్రాహ్మణుండు నరనాథునకి
ట్లనుఁ గొంత సత్యవా। చావిభవంబు గానఁబడెఁ జయ్యన నియ్యెడ మాకుఁ గర్ణసౌ।
ఖ్యావహమయ్యె నీవచనమారయ నీకు నభీష్టసిద్ధియౌ। భూవర యింత దైన్యమున్
బొందఁగ నేటికిఁ జక్రవర్తికిన్॥ చ॥ వినుఁ మికనొక్క బుద్ధి పృథివీతలనాయక నా
దువాక్యముల్। మనమున వేఱ యొండుగ దలంపకు పౌరులు గేలిసేయనం। గనఁ
గొనరయ్య యంచు నధికంబగు దీనత వాడవాడలన్। గొనకొని పల్కచుండుటిది
కూళతనంబు తలంచి చూచినన్। క॥ రేయును బగలును నయ్యును। బాయక యడి
యాసఁ జూపి భ్రమయించుచుఁ దా। నే యెడల నప్పదీర్పక। త్రోయుట నేఁ జాణత
నము తుదిఁ బరికింపన్॥ క॥ గాసిలి యప్పుల వారలు తీసినకొట్టులును గల వెధృతిఁ బ
రికింపన్। వేసరి పలుమఱు నడిగి ప్రయాసమునకు నోడి తారె యరుగుదు రెందున్
క॥ నేర్పున నప్పులు గొని తుదిఁ। దీర్పక దక్కించుకొనెడి తెరువులు నేనీ। కేర్పడఁ జె
ప్పెదను వినుమ। పార్థివకులతిలక మిగుల వను పెడంగన్॥ సీ॥ తన భూమి వదలక
ధనవంతులగు వారి ఋడ్లకు నెడ తాఁకు చెల్ల పొద్దుఁ। జేరిమి ధ్యానమసాఁక్షము
ల్ సేయుచుఁ బ్రియములు నయములుఁ బెక్కు చూపి। విశ్వాస మొదవించి వృద్ధికి జడి
యక తఱుచు ప్రూఁటులును బత్రములుఁ బెట్టి। యధిక విత్తముఁ గొని యరిగిన పిదపఁ
గొన్నాళ్లకుఁ దనవర్తములు తెలిసి॥ తే॥ యంగడికిఁ దెచ్చి కోపించి యానవాడిచి।
యడ్డ పెట్టినఁ దలఁకక యాసమీఁద। నిలిచి మానంబు సిగ్గును నెఱు విడిచి। యుఱక
మిసిమింతుఁ డను గాక యుండవలయు॥ శా॥ ఈరీతిన్ దలతా యిచేసి కొని వారే
మన్న మాటకున్। నోరొక్కింత యు నెత్తకున్నఁ గని ముందుఁ డీఁగఁడీకష్ట

సికిఁ । జెరెఁ గవిత్తము పోవఁ గాక మరలఁ జేకూఱునే యింకనే । లారోఁతల్ వలదం
చేఁబోదు సన్నృపాలా తారకోచ్చాళ్లకున్ ॥ క ॥ ఇమ్మహీనసత్యవాక్యం 'బమ్మయి
తాఁ గెడి నెవలవదణు మాత్రంబున్ । నెమ్మనమున శంకింపఁగఁ । బొమ్మీసతి నమ్మవల
దు బొంకినఁ జాలున్ ॥ ఉ ॥ అ తెపెనఁ గీన్ గృహిణి యిప్పటికమ్ముడువోదు నాకు
పా । యాంతర మేమియుం బొడమ దర్థము కూడదు కల్లలాడినన్ । బంతము తూలె
నంచు మతి పల్కక మిన్నక యున్న నిన్ను । భూకాంత వధింపఁగా జను నె కౌశిక
మౌనికి నింత యేటికిన్ ॥ వ ॥ అనుట యీదరహాసితవదనుండై హరిశ్చంద్రుఁ డద్ధరి
త్రీదేవునిం జూచి నీవంటి లోభగుణవర్తనులకు నేతత్ప్రకారంబులు పన్యసింపంద
గుఁ గాక, మాకుఁ బొందువడునే, నీ వింక నేమియుం బలుకక తలంగి చనుమనిన
కాలకౌశికుం డమ్మహీపాలుని సూనృతాలాపప్రభావంబునకు మనంబునన
త్యాశ్చర్యంబునొంది యిసమీకన్నృపాలా నీకు నీయపాయవిమోచనంబునకును
పాయంబులుగ అపివంగోపించెదవని మతియును ॥ శా ॥ భార్యం బోకడఁ బెట్టితీవు
మఱఁదాపం బేమియుఁ లేక గాం । ధీర్యంబొందఁగనున్నవాఁడవఁట యో పృథ్వీ
శ మా కేటికిన్ । ధైర్యం బెంతయు వీటఁబుచ్చి వగవన్ దరికించి సీమించి తా । త్పర్య
స్ఫూర్తిని బుద్ధిఁ జెప్పిన విరుద్ధంబయ్యె నీకింతయున్ ॥ తే ॥ అనుచు నడిగిన్న విత్తంబు నా
క్షణంబ । యిందమని మైఁడి టంకంబులెన్ని పంక । జాప్తవంశజునకు నిచ్చి యమ్మహీ
శు । రాధముఁడు మానసమ్మునఁ గ్రోధమెసఁగ ॥ క ॥ ఆననపంకజ సౌరభ । మానెడి
యళులనఁగఁ బొల్చు నాచంద్రమతీ । మానవతి కురులు వేగన । హీనమతిం బట్టితిగి
చె నెంతయు బలిమిన్ ॥ తే ॥ కొంత దవ్వట్లు తిగుచుక ఘోరభంగిఁ । బుండరీకంబు ధే
నువుఁ బోలెఁ బోవ । దూడకైవడిఁ జనితల్లిఁ గూడ ముట్టి । యాఁగి వాపోవు సుతులో
హితాస్యుఁ జూచి ॥ మ ॥ ధరణీనాథుఁడు దుఃఖితాత్ముఁడగుచు న్దైన్యంబుతో గద్గద
స్వరవాక్యంబులఁ గాలకౌశికుని దుష్టస్వాంతు వింబ లెఱ్ఱభూ । సురగోవుం గొని
క్రేపు బాపుదురె నాను సూనుం గొనుండీ చ్చెదన్ । రదిందుప్రతిమాన సుందర తనూ
సౌభాగ్యసంపన్నునిన్ ॥ తే ॥ జట్టిపనికి హేమనిష్కములు కోటి । తెచ్చి యిమ్మనట
యీ ధరిత్రీసురుండు । భానుకులమణిఁ జూచి భూపాల నీదు । పలుకునికరంబు ఱుం
కొక్క పాటి వినుము ॥ క ॥ ధేనువుఁ గొను చోఁ గ్రేపు ను । ధేనువు తో లువిలువ లోనిది
యు కాక మహిన్ । ధేనువునకుఁ గ్రేపునకును । త్వా నాయక వేఱు వేఱు జట్లుం గలవే ॥
వ ॥ అనుటయుఁ గాలకౌశికునకు నమ్మహీపాలుం డిట్లనియె ॥ తే ॥ ఇంక నో విప్రధు
ర్యా భషలెల్లను డిగి । నాదు వేఁడిన విత్తమంతయు నునిచ్చి । సుతసమేతంబుగా నీ ప్ర
సూనగంధిఁ దోడుకొనిపొమ్ము కాదేని దోల్కఁగుమీవు ॥ వ ॥ అని యివ్విధంబున నమ్మ
హీసురుండును నమ్మానవేశ్వరుండును గలహింపనక్షత్రకుండు నిరీక్షించి యోవ

సుంధరాధ్యక్షు మీకిరువురకుఁ బరస్పరాక్షేపంబులఁ గోపంబులేమిటికి మద్దీయవా
క్యంబులు ప్రియంబులగు నేని మీకిరువురకు మనంబులైక్యంబుఁ బొందునట్లుగా నే
ను మధ్యస్థుండనై యథావిధిఁ దగవుఁ గావించెద వినుండని యమ్మహీపాలకుండుబూ
చి॥ సీ॥ ఈచంద్రబింబాస్యనీ భూసురేంద్రునకీవు మొదల విక్రయించు వేళ। నీవిల్వ
లోనివాఁడీ నందనుండు గాఁడు వేఱె పుత్రునికిని విలువవలయు। నని తేటతెల్లఁగాన
ప్పడ వివరించి పల్కక తోడఁబడఁ బడఁతి నతని। కమ్మితివటు గాన నాత్మజసహితం
బు కాలకౌశికునకీ కాంత దక్కె॥ తే॥ నింక నీవేమి పల్కెదు నృపవరేణ్య। పనికి రాదు
గతోదకబంధనంబు వలవదిఁక ననియద్ధరావరునితోడ। వడుగు చెప్పిన పాడికిఁ గ
డఁకఁ బొదలి॥ వ॥ కాలకౌశికుండత్యంత కుతూహలావేశంబున నక్షత్రకునిఁ గదియఁ
దిగిచియుపగూహనాది సంభావనంబుల నాదరించి నంగనుంగొని యారాజపు
రందరుండు తన డెందంబున॥ తే॥ తగవు ధర్మంబు విడిచి సత్యంబు వదలి। యితఁడు పి
లువని పేరంటమేగుడెంచి। పాఁడి జెప్పెదననుచు దబ్బరలు పలికెఁ। గాలకౌశికున
కునిచ్చకంబు గాఁగ॥ తే॥ కరుణవర్ధించి మృగశాబకంబుఁ గ్రోలు। పులికి నిచ్చినయ
ట్లయీ పువ్వుఁబోఁడి। విక్రయింపంగవలసె బృథ్వీసురునకుం। దర మె మేరికిఁ గడ
వంగ దైవఘటన॥ మ॥ అని చింతించుచునున్న భూరమణు దీనాకారమీక్షించి యు।
వ్వనితారత్నము ధైర్యమంతయు నిజస్వాంతంబులో నిల్పి నం। దనుడుం దానును వ
చ్చి పాదములమీఁదన్ వ్రాలి శోకంబునెః కొల్పసంబల్కెన్ ఘనబాష్పబిందువులు
దృక్కోణంబుల జాఱఁగన్॥ శా॥ ఓ ప్రాణేశ్వర యో గభీరజలధీ యో ధైర్యహే
మాచలా। యో ప్రాలేయమరీచిరూపవిభవా యో రాజచూడామణీ। యో ప్రత్య
ర్థిమదేభపాటనహరీ యో నిత్యసత్యవ్రతా। యో ప్రాభాతదినేశతేజ నినునే యో
జంబెడఁ బాయుదున్॥ శా॥ దీపింపంగ నొనర్తువెల్లపుడు నర్థిన్ మన్ననో మోదము
ల్ కోపం బించుకయుం జూపనోపనోడ దువు పెక్కుల్ నేరముల్ గల్గినన్। నా పూ
ర్వంబగు కర్మమెట్టిదియొ సంతాపంబు పాలం బడన్। బాపెం దైవము నేటితో డన
నునీపాదాంబుజద్వంద్వమున్॥ క॥ కౌశికసంయమి మాయా। పాశంబుల చేతఁ గ
ట్టుపడితిమి మదిలో। లేశము ధైర్యము వదలకు। మీశాశ్వతకీర్తి సత్యమే యొసఁగుం సౌ
ఖ్యన్॥ క॥ క్షితినాథ యతో ధర్మ। స్తతో జయ యటన్న పలుకు సకలపురాణ। స్మృ
తులు దెలుపంగ విందుము। సతతము సుకృతంబు నిలుపు సదమలబుద్ధిన్॥ మ॥
ష్మకరగ్రస్తుని హస్తిరాజు నను కంపాబుద్ధిసంశుద్ధిఁబా। యక రక్షించిన లీలనో
ధరణీపాలాగ్రేసరా నిన్నుఁ గా। శికమౌనీశ్వరపీడితున్ గుణనిధిన్ జేపట్టి రక్షిం
మన। గ్ధికుమారీరమణుండు చక్రధరుఁడెంతే వత్సలత్వంబునన్॥ శా॥ శ్రీకం
ఠుండు పినాకపాణి గిరిపుత్రీవల్లభుం డాతతోర। త్సాకేళీనిపుణుండు బాలశశిరే

ఖ్యామహోళి వేదాద్రిసీ । మాకంఠీరవమూర్తిఁ శంకరుఁడు సేఁ..ంకారసంప్రీ
తితో । నీ కాశీపురవిశ్వనాథుఁడు నీకిచ్చుఁ గాక నోభీష్టముల్ ॥ మ ॥ వినుమా
నోమ్ము ఫలంబునఁ గమగుడనీశ్వ భూరామండలం । బనివార్యస్థితిఁ గీర్తివైభవుఁడ
వై యాచంద్రతారార్కమిం । పునఁ బాలించెదు మానిసూనుఁడీపుడీభూదేవ
పత్నంబులా । డెనటంచుం బరితాపమందకు మునీ డెందంబునం దేమియుఁ గ ॥ క ॥
నీరజబాంధవుబాసివిన । ధారాధరశతులయట్లు ధరణీధవ నీ । డారఁగ నిన్నుఁ బా
సివిన । భూరివిపత్సముదయములు పాఁబారి బాయుఁ గ ॥ తే ॥ మమ్మువ అఘ మునస
త్యంబుమఱవకెపుడు । నినుమ్మృషావాది సేయుదునః చలమున । గాధినందన ఢో
నరించుకపటకృత్యములకు జలనంబునొందక నిలువుమధిప ॥ వ ॥ అని వెండియుఁ
బ్రాణేశ్వరుచరణారవిందంబులకు వందనంబొనరింపనశ్రులవేణిఁ గని కాలకౌ
శికుఁడత్యంతరోషావేశంబున ॥ తే ॥ కపటాములువన్ని యిపుడునఁ గన్నమొఱఁగి
సురుఁగజూచెద వేమఱంజుమ్ము నిన్నుఁ గని కరము మానసంబునఁ గదియనీక । దా
సిఁ గాశేసి యేలుదు వాసియుఁడుపి ॥ వ ॥ అనియు కాలకౌశికుండు ॥ తే ॥ తిరిగి యిం
టింటముష్టి యెత్తినయనేక । ధాన్యములమూటలన్నియుందనదు మూఁపుమీఁద
నున్నతోలఁగించి మిగులబరువు । గాఁగ నాలేదుతల మోపుఁ గట్టిపెట్టి ॥ తే ॥ వేగ
మింటికిఁ బదపదజాగు మాని । నీటు సేయక నడువుము నెలఁత యనుచుఁ గుంభిని
సురుఁడదలింపగొడుకుఁ బెట్టఁబట్టుకొని చాలదురవస్థతోట్టుకొనఁగ ॥ చ ॥ బడిబ
డిఁగన్నులదోరఁగు బాష్పజలంబుల చేమరోజముల్ । దడియఁగఁ గండపాళికలద
ట్టపుఘర్మకణంబు గబ్బనె న్నడుమసియాడఁ గొంకుచుమనంబున నార్తజనై
కరక్షణుఁ గ । మృడుని దలంచుచుం జనెకిమీనవిలోచన జేరిచూచుచున్ ॥ వ ॥ కాశి
కాపురవీధులం దోలంగక సందడిగొను పురంధ్రీజనంబులు డెందంబుల వగలం
బొందితమలోనిట్లనిరి ॥ చ ॥ కలితశిరీషపుష్పమునకం బెమృదుత్వము గల్గి యున్న
దీలలనశరీరమిట్టి శశలాంఛనబింబనిభాస్యనకటా । తలపయి మోపు మోవ
నిటు తామరచూలియొనర్చె నాత్మను । మ్మలికము లేక యీబరువు మానవతీమణి
యెట్లు పూనెడిన్ ॥ క ॥ సంపూర్ణపూర్ణిమాశశి । సొంపు దలపింపఁ జాలు సుకు
మారతనూ । సంపదగలయీబిడ్డఁడు । కంపింపక యెట్లు నేర్చుఁ గమనింపఁగన్ ॥ క ॥
ఈవిప్రాధముఁడతికలుషావహావర్తనుఁడుఘూ రతహారహారవీన్ । దావిలి
చిసిగ్దయుండై । కావించుచునున్నవాఁడు ఘనతర బాధల్ ॥ ఉ ॥ ఈతనివిప్రుఁగాఁగ
విధి యెట్లు సృజించెనొ లేశమాత్రమున్ । భూతదయాదివేషమును భూసురతే
జము శాంతభావమున్ । బూతచరిత్రమున్ సుకృతబుద్ధియు లేదు తలంచి చూచి
నన్ । నీతని వేమఱో [illegible] రాఘవెంతయున్ ॥ వ ॥ అని యిట్లు

గునఁబౌరవిలాసవతీజనంబులుతన్నుపలంభింపనక్కుంభినీసురుండు కోపించి
నిజకరావలంబితయష్టిదండంబునఁ బ్రచండంబుగా నప్పుండరీకలోచనలంగ
దిసివ్రేసినంగలకలంబెసంగఁగలంగి చనుచుండిరిఅప్పుడుధూర్తవిప్రాంగనా
ప్రేరితులైబ్రహ్మచారిజనంబులకాకలకౌశికుంబొదివి॥ సీ॥ కరయష్టిదండమొ
కఁడుతీసివైవైచెనంజకొకఁడుసిగగుంజియడిచె। నొడిసిగడ్డముపట్టియొ
కఁడుయ్యాలలూఁగఁజెదరకదోవఁదిఁచెనొకఁడు। తఃలియొకఁడుజన్నిదం
బులన్నిదంబులన్నియుఁద్రెంచివైవసనాతపత్రంబువిఱిచినొకఁడు। కిసిసియొకఁడు
దుప్పుచ్చుకొనియెంబంచాంగంబువైకిలఁబడఁద్రోచెనలుకనొకఁడు॥ తే॥ ఓకఁగు
కల్లలనుసికొల్పెనొకరుండు। పెనఁగియొకఁడుపట్టివర్ధనముసాఁకె। ను
మిసెనుపూనమొగముపైనొకరుండు। బెట్టునవ్వుచుదవుడలఁగొట్టెనొకఁడు॥
వ॥ ఇట్లుబహువిధంబులంబిఱువీఁకులు సేయుబ్రహ్మచారిజనంబులకుఁబ్రియంబు
నవందనంబొనర్చి నాకుఁబ్రియంబుగా నీభూదేవునింబ్రోవందగునని పలుకు
చంద్రమతింగనుంగొని తదీయగంభీరభాషణంబులకు నక్కుంభినీసురకుమారు
లనురాగసంభరితాంతరంగులై॥ ఉ॥ ఓతరలాక్షిధర్మగుణయుక్తచరిత్రవు
గానసీమనః॥ ప్రీతిగనీమహాత్మునపేతవివేకునిఁగ్రూరభాషణుల్। ఘాతకలోక
వర్తనునిబాధయొనర్చుకసత్కృపారసా। స్వీతులమైభయంబుడిపినేటికిఁగా
చితిమీవువేడఁగన్॥ తే॥ అనుచుబ్రహ్మణబాలకులరుగుటయును। గొంతభయమే
దిపిపుడయ్యింతిఁజూచియొట్టకేలకునొయ్యనిరెలుఁగున। బలికెనవివేకపరు
షభాషలుచెలఁగ। ఉ॥ కొంచకనన్నుఁబట్టుకొనిక్రూరతనూరకయీసురేగిబా।
ధించుచునున్నయీవడుగుఁద్రిమ్మరులంబురియారెక్కల్విను। ర్కించిమహోగ్ర
తంబొదివిశీఘ్రమయందఱనేప్పుదూలదం। డీ చకయుండనీకుఁదగునేయిటు
వాండ్రఁదొలంగఁబంపగన్॥ వ॥ అనికిసిసిపలుకుచు మెల్లమెల్లనఁజనిగృహప్ర
వేశంబుసేయునెడఁబురోభాగంబున। సీ॥ పల్లచింపిజిటలఫాలంబునుడియును
ముడిబొంమలునుజప్పిముక్కుదొప్ప। చెవులుఁబిల్లికనులుజెక్కుటిపుళ్ళిపిరిగొగ్గి
పండ్లునుముదికోతిముఖము। కొంగమెడయునిడుగూఁపీఁపునొఱగుపొట్టిపె
రొండియుబొక్కిఱొమ్ము। నింకుడుఁజన్నులువంకచేతులుగడివలమైనగానుగ
వంటినడుము॥ తే॥ దొడ్డికాళ్లునునల్లనిదొడ్డయొడలుఁ। గలిగియత్యంతనీరకసా
క్షారమైన। కలహకంటకినవ్విప్రకాంతఁజూచి। భయముఁజనియింపధారణీపా
లుదేవి॥ వ॥ బిడాలంబుంగనుంగొనినకీరకిశోరంబునుంబోలెఁదల్లడిల్లుచున్నన
ప్పల్లవాధరింగనుంగొని యిదియెక్కడిమిటారింగొనితెచ్చి తివనితుటాకంపు
మాటలాడుచుమగండునుందానునుగచాకచింగడంగి॥ చ॥ పొరిఁబొరినిష్ఠురోక్తి

యలఁబూని పెనంగుచునున్న ధారణీ । సురమిథునంబుఁ జూచి ధృతిసొంపు దలి
ర్పఁ బతివ్రతాగుణ। స్ఫురణము గానిపింపఁగ వచోనిపుణత్వము మీఱఁ బల్కెనం।
బరమణివంశభూషణుని పట్టపుదేవి వివేక మేర్పడన్॥ చ॥ కలరె ధరిత్రి వాలు నుమ
గండు పనిక్రియ దారుణోద్ధతిన్ । గలహము నచ్చు వారలిదికల్మషకృత్యము గా
దె చూచినన్। గెలనికి మెచ్చు గాదు పరికింపఁగ నిగ్గొకలేశమాత్రమున్। దలఁపరు
వాడలోపలి జనంబులు నారెకు నవ్వుచుండఁగన్॥ తే॥ మగఁడు దనుమొత్త దాను
నీమాఱు మొత్త। రాజముఖి గ్రామసూకరమై జనించు । భర్తఁ గోపించి మఱి యె
న్నిపలికె నేని। వలదు ప్రతిభాషణంబులు వనజముఖికి॥ చ॥ కలశభవాత్రి గౌతము
లకాంతలు భర్తృపదాబ్జసేవని । ర్మలతరభక్తిఁ జేయుచు సమస్తజనంబులు
బ్రస్తుతింపగా। వెలసిరి గానభామలకు వేఱొకటి ప్రియహేతుకృత్యముల్। స
లుపుచునుండఁగా వలయు సంతతముం గడుఁ బ్రేమతోడ తాన్॥ సీ॥ కుసుమకోమ
లులకు గుజ్జుమామిడిపండు ప్రాణనాయకు పాదపద్మసేవ। శీతోదయులకు ఱచే
తిమాణిక్యంబు ప్రాణనాయకు పాదపద్మసేవ । కీరవాణులకు ముంగిటి పెన్ని
ధానంబు ప్రాణనాయకు పాదపద్మసేవ। కుటిలకుంతలులకుఁ గొంగుబంగారం
బు ప్రాణనాయకు పాదపద్మసేవ॥ తే॥ వలవదే నోములును నోమ వనరుహాక్షు। ల
కు మనోహరు పదకమలంబు లెపుడు। మదముతోడ భజించిన నదియె చాలుఁ। దల
చి చూచిన నభిమతార్థంబు లొసగు॥ తే॥ అనుచు బెక్కువిధంబుల మనుజవిభుని వ
నిత పలుకు సతీధర్మవాక్యములకుఁ। గనలి మోమున నరుణిమ గ్రమ్మ విప్రు। నెల
తె భీషణగార్ధభనిస్వనమున॥ ఉ॥ మించిన కాలకౌశికుని మీఁది మహాగ్రహమెల్ల
భూమిభృ । చ్చంచలనేత్ర పైనిలిపి చాలఁగ నిష్ఠురభాషణంబులన్। గొంచక ప
ల్కెఁ గన్గొనలఁ గోపహుతాశనకీలలుబ్బ వ। క్త్రంచరి పోలె జూపఁ ఱకు దారుణలీల
భయంబు జూపుచున్॥ తే॥ తగవు జెప్పంగ నిన్ను బ్రార్థన యొనర్చి। యెవ్వరి
చటికి దెచ్చిరో చివ్వలాడి నీవు చెప్పఁగ యుండిన నే మెఱుగమె। పుడమి వర్తించు
మగనాలి నడత లెల్ల॥ చ॥ పతిహితచర్యలీకరణి బాయక నీవుపదేశమియ్యగా।
సతతము నింక నీనొము వుచందమునన్ విహరించు దాన నే । యితరుల యట్ల నైపు
మొకయించుక నేపు సమస్తకార్యసం । గతులును లెస్స చేసెదను గ్రక్కున నే
టికి వేగిరింపగన్॥ తే॥ నన్ను జెప్పంగ నెఱుగవు మున్ను నీవు। మృత్యువై నను వెఱ
చు నా యెదుర నిల్వ । నిరుగుపొరుగుల వారికి నెల్లి జుకొ। యెదురు నాయిల్లు వే
యును నేల యింక॥ చ॥ ననుగనుగొన్న యప్పుడ ఘనంబగు భీతి వడంకుచుండు
న్నా। పెనిమిటికిన్ భయంబుడిపి బీరము నెకొన మాఱు మొత్తనా। య్యానసమిక
టి తెచ్చి కలహంబున కుంబుడి కొలి తంచు భూ। జనస్తుత పుణ్యశీలయగుచుం। దను

తిందలఁబట్టి యీడ్చుచుఁ॥ క॥ వ్రేసీపద తాడనంబుల। వాసిం దూలంగించి నొంచి
వదలక మఱి యుక్కు। గాసిం బెట్టుచు నుడిగవు । డాసింగా నేలుచుండేద మశేక
స్పృహా॥ వ॥ అటహరిశ్చంద్రనరేంద్రుండు పురంధ్రీపుత్త్రంబు విక్రయంబు గావించి
నవిత్తంబు సమస్తంబును సమర్పించుటయు గైకొని యమ్మునికుమారుం డత్యంతస
మ్మదంబున నా సార్వభౌము నాశీర్వదించి॥ తే॥ కౌశికుని యాజ్ఞ వెంటఁగడు బ్రయా
సమున జరించిన వాసరంబులకు నెల్లి। బత్తె సెలవయ్యె ధారుణీపాల యిపుడు। నీ
వు నాకిచ్చిన ధనంబు నేటితుదకు॥ చ॥ ఇనకులవర్య కౌశికమునీంద్రు ఋణంబును వే
గఁ దీర్చను మ్మసిచి సమగ్ర సూనృతమహత్త్వము జెందుము నీవు నావుడుఁ, జనపతి
నవ్వి యిట్లని యొజయ్యనయ్యన జూచి పల్కుఁ దనతల యూచుచుం మిగుల దైవ
ముచేతఁ గుపాత్మ దూఱుచుఁ॥ తే॥ నిన్న నామీఁద దపువు కానఁగ నొనర్చి। యను
వు చూసి యా బత్తెము మ్మనుచు గాధి తనయుఁడేమియు నాతోడ ననఁగ లేదు। పాడి
యేనీకునను నేఁడు బత్తెమడుగ॥ క॥ సారంబైన వివేకవి। చారంబింతయును లేక సా
రెకు నాపై నూరక మిథ్యావాదము లీరితిం బలుక భావ్యమే మునితనయా॥ క॥ నా
వుడు నతఁ డత్రకుఁడో। భూవర నీ వెంటనున్నఁ బత్తెంపుతతిఁ। భావించిన నడ్డగ
ల। రావించిర వాస్యవాక్యరచన చెలంగఁ॥ క॥ దినమును నీ చే బత్తెముఁ। గొనుమని
కౌశికుఁడు చెప్పెఁ గోపం బేలా। మను జేశ యేని మిన్నక। పనివడి నీ వెంటఁ దిరుగ
బంట నె చెపుమా॥ ఉ॥ ఆతపశీతవాతములకంజక నేని నీఁగూడి పర్వత। వ్రాతము
లెక్కి వాహినుల వారణ దాఁటి మహాటవీస్థలుల్। భీతిఁ దొలంగి చొచ్చి కడుఁ బేలత
నంబు వడస్వీతిఁ దధా। త్రీతలనాథ నాకువల దేసిన బత్తెము మాత్రమియ్యఁగఁ॥ ఉ॥
సంతత వేదపాఠమును సంధ్యయు వ్రేల్మియు నుజ్జగించి నే। నెంతయు మూఢవృ
త్తి ధరణీశ్వర పాపముఁ గట్టుకొంటి నీ। చెంత వసించి కౌశికుని శిష్యులలోపల నేటి
దాఁక నిక్కింతమతిఁ యథావిధిగఁ జేయుదుఁ దప్పక నిత్యకృత్యముల్॥ సీ॥ విను నృ
పాలక యూళ్లు వెంబడి దేవర గుళ్ల పంచలఁ జేరి కుతిలఁ కుడిచి। యడిగి తెచ్చిన నీర సా
న్నముల్ భుజియించి బడలితి నెంతయుఁ బదనుపివిసి। యొంచంగ నేటికా మంచిత
నంబిచ్చ యేతిఁ గెదవని యుంటి నిచ్చలోన। నేనొందిన ప్రయాస మెఱుఁగంగ లేవైతి
వింపుకంతయును సింకేమియనఁగఁ। దాల్మిదిగ నాడియలుక మైత్రరువు కాని। చేత
లన్ని యెఁబలిమా ఱుఁజేసినీదు। వాసి యడుపక మొగమోటవలని మూర్తి। నూర
కుండిన నపరాధ మొదవె నాకు॥ ఉ॥ నావుడు భూమిపాలుఁడు మనంబునఁ గోపము
సంభవింపఁగా। నా పటుధూర్తుఁ జూచి వసుధామర యీగతి నిష్ఠురోక్తులే। లావ
చియింప నీకు మొదలన్ దినబత్తెము నేనొడంబడన్। నీవు గురుప్రయోజనము నెమ్మి
నొనర్పఁగ వచ్చితి మైయిఁ॥ క॥ ఎల్లెడఁ బర దేసులకును। గుళ్లుఁ బంచలును రచ్చకొ

ట్టంబులునం। గళ్లుచు గాక తలంపఁగఁ। జల్లనినున్నంపు మల్లసాలలు గలవే॥ ఉ॥ నీకి
టువన్నె దూఱఁ జను నేపలుచోటుల నీరసాన్నముల్। గాక సుఖప్రకారమునఁ గ
ల్గగ నేర్చునె పాయసాన్నముల్। చేకొని యుండ్ల వెంటనిరసింపఁగ బిచ్చము లెత్తు
వారికి యొక్కకరణింపఁ గావలదె యోపికఁ గ్లిమనంబులోపలన్॥ క॥ అమృతము
ద్రావినవానికి దమకంబునఁ గినిసి విషముఁ ద్రావినరీతిన్। మమతము మేలుగా
విం। చిమఁ జేమిటికిప్పు డెగ్గు చేసెద వనఘా॥ సీ॥ పరుషభాషణములు పలుమాఱుప
లుకక మెల్లియు నేఁడు సహింపు మాత్మ। నరసి నే నేయు పాయంబు నైన నుమితిలో
నఁ జెల్లింతు మీధనంబు। నిప్పుడిచ్చిన విత్తమప్పులో పలిదియ కాఁగఁ గైకొను ముని
షట్కపటబుద్ధి। ననఘ నీచిత్తంబు హర్షించునట్లుగా బత్తెంబు నిత్తునే పాటి నైన॥
తే॥ దొలుతఁ గౌశిక సంయమీంద్రుని ఋణంబు। మొదలు ముట్టఁగఁ దీర్చి యాముని
కుమారకీర్తిఁ బొందెదనుఁ గటాక్షింపవయ్య। కరుణయుల్లంబులోపల నిరవు
కొనఁగ॥ వ॥ అనిన మందహాసంబు చేసి యమ్మునినందనుండు నృపసంక్రందనుం జూ
చి॥ క॥ భూపాల యిపుడు రొక్కము। చేపడిన ధనంబు విడిచి సీమాంతరముల్। నీ
పజ్జఁ దిరుగుచుండఁగ। నా పాపమె యింత యేల నలిపెట్టంగన్॥ తే॥ క్షితితలేశ్వర
నన్ను నీ చేత హతిఁ బూని వధియించి మఱికొని పొమ్ము ధనముఁ। బచ్చపైకంబు నిం
దులో వెచ్చపఱప। నెన్ని చెప్పిన మాటలింకేటికనిన॥ ఉ॥ ఓపరమేశ్వరా యనిప
యోరుహబాంధవవంశవర్ధనుం। డా పరుషోక్తికిం గడు రయంబున వీనులు మూసి
యాత్మసం। తాపము నొంది యివ్వడుగు దానతిపాతకుఁ డిట్టి కట్టిఁడిం। జేపడెము
న్నగా ధనము చేరునె క్రమ్మఱ నాకు నేమియున్॥ క॥ ఏపగిదిఁ దీర్తునిఁక నేఁ। దాపస
వరుఋణము నిజము తప్పక యుండన్। నా పలికిన మితిదినముల। లోపల నెసమస్త
జనములుం గొనియాడన్॥ వ॥ అని చింతాక్రాంతుండై యున్న యమ్మహీకాంతు
నిం గనుంగొని కపటక్రియానిపుణుండగు నక్షత్రకుండిట్లనియె॥ క॥ ఊరక చింతించు
చునీ। వీరీతిం గదలకున్న నృపమావిత్తం। బేరీతి వచ్చు వేగమ। రా రమ్ము ధనమ్ము దెమ్ము
రసికత వెలయన్॥ సీ॥ అనిన నిట్లని పల్కె నవనీకళత్రుండు నక్షత్రకుని యాననంబుఁ
జూచి। మునిపుత్ర యేనొనర్చిన యపరాధముల్ పెక్కులు గలవె పేర్కొనంగ।
నరవిందలోచన నిమ్మిన విత్తంబుతోఁడఁబడ సర్వంబు దొరకె నీకు। ముని ఋణంబిఁక
దీర్చుకొనదగు స్వాపతేయంబునకొండు పాయంబు లేదు॥ తే॥ కాన వేగంబ నన్ను
గింకరునిఁ గాఁగ। వీటిలో నెవ్వరికి నైన విక్రయించి। నిరవశేషంబు గానప్పు నేటితో
డ। నంతయును దీఱునంత ద్రవ్యంబుఁ గొనుము॥ వ॥ అనుటయు నట్ల కాక యని సమ్మ
తించిన నక్షత్రకుండవ్వసుంధరాధ్యక్షుని దక్షిణహస్తంబు నిజపుస్తకసూత్రంబున
బంధించి॥ తే॥ రమ్ము నీవని నిక్కొల్లపోయి నెమ్మనమ్మున। శంక యేమియు లేక యాసార

భౌముఁ బట్టణములోన విక్రయింపంగఁ దోడఁగాఁ బౌరజనహాహారవంబులు ప్రబలు
చుండ॥ సీ॥ క్ష్మాచక్ర మెల్ల విశ్వామిత్రమునిశిఖామణికి నర్పించినమంచి దాత। నేఁడు దీ
వులను విజృంభించి బహుభుజస్తంభములఁ నిల్పిన శౌర్యశాలి। బేతాళుఁడను పేరి
భూతంబుఁ దెగటార్చి మునుల భయంబు మాన్పినమహాత్ము నిత్యసత్యవ్రత స్తుత్య
దైకకీర్తివిస్ఫూర్తిచే వెలసినపుణ్యమూర్తి॥ తే॥ నరకులవార్ధిపూర్ణేందుఁ డగు త్రి
శంకు కూర్మిపట్టి హరిశ్చంద్రజనవరేశు, విక్రయించెద నడిగిన విత్తమొసఁగి। గ
గిముఁ గొనరండు పౌరలోకంబులార॥ వ॥ అని యిప్పగిదిన పట్టణవిపణిమార్గంబు
లనమ్ము సమయంబున నటమున్న జపతపస్సామర్థ్యంబున విశ్వామిత్రుండు మణిక
ర్ణికాసికటంబునం దొకరపితృవనంబు నిర్మించి సమవర్తిం దలంచిన॥ ఉ॥ దం
డము కేలఁ బూని జలదప్రతిమానతనుప్రభావళుల్। మెండుకొనంగఁ గింకరులు మి
క్కిలి భక్తి భజింపఁ గాఁ గృతాంతుఁ డేరుదెంచి తత్పరత ధూర్జటిసన్నిభుఁడైన
మౌనిమార్తాండున కెంతయున్ దృఢతరంబగు భక్తి నమస్కరించినన్॥ క॥ కౌశి
కముని వైవస్వతు। వాశీర్వాదంబొసర్చి యాదరమొదవ। వేశంబాదవఁగ నిట్లను।
వైశారద్యానవద్యవాచాగరిమన్॥ సీ॥ మార్తాండనందన మన్నన ప్రీతి గా నీవు మ
హోద్భుతంబావహిల్ల। మాయాశ్వపచవేషివై యతివేగ నీపురిప రేతని కేతమునకు
నాథి। పశ్యంబుగాఁ గొని నిత్యసత్యమునకై వాకొడంబడిన ధనంబు లేమి। నమ్ముడువో
యెడు నాదిత్యకులవార్ధిచంద్రుఁడు హరిశ్చంద్రసార్వభౌము। విలిచి హంకార మెల్ల
నుబీటఁ గలిపి కింకరుఁగాఁగ నేలి శ్శంకలీల। ననుదినంబును హేయంబులైన పను
లు। సేయ నియమింపు ధైర్యంబు చెదరనంతు॥ వ॥ అనిన నట్లకాక యని యాత్మజంబు
సీ॥ నడునెత్తిఁ గొప్పుఁ గర్ణములఁ గీలించిన తెల్లని చూడుసుఁ జెందిరపుబొట్టు। మొల
గా నెంబోసిన ముఱికి పాఁతయునం దునడుము బిగించిన నరపవాలుఁ। దలనిట్టున
ట్టు గావలసియొల్లమి గాఁగఁ బెనఁచి చుట్టిన కావిఱ్రేపలికయును। బైఁద్రిప్పి కప్పిన
ప్రాఁదోలు పాయయుఁ జేనున్న నీలయష్టియును గలిగి। కోరిపసరవునం జుట్టి గుది
యఁ గల్లు। బుంగయును బూని తన మేనిపోలసు కంపు। లలముకొన వీరబాహాను
నాహ్వయమునఁ। గపటచండాలవేషసంకలితుఁ డగుచు॥ మ॥ మదిరాపానవికా
రచేష్టలఁ గడున్ మిత్తిల్లి క్రొత్తుల్ దై। యెదురుం దన్నానెఱుంక లేక మిగులన్ హే
యంబు వాటిల్లఁగాఁ। బదముల్ తొట్రుపడంగఁ జొక్కుచు మతిభ్రాంతిన్ బడం
జాలుచున్। గుదిగొంచున్ వెడపాటఁ బాడుచు నురుక్షుల్ ప్రేలుచున్ సోలుచున్॥
తే॥ మొగము మైఁ జిమ్ము చీఁకటిముడి వడంగ। మాటిమాటికి మీసాలు దీటికొనుచుఁ।
జని మెసఁ బళ్ళిసంబళ్ళయనుచుఁ బంకజాప్తకులపుంగవుఁడు వచ్చునంగడికిని॥ వ॥ ఇ
[illegible]

బ్బిబ్బిలగు పలుకులిట్లనియె ॥ తే ॥ ఓరి యోరంత పొద్దువా యొద్దగదర! కుండినయుడిగంబుఁ బనులు సేయుచుండ్రి యుంబు । చెలంగ మెలఁగెద వేని యీ చెలుతబాఁపఁ । దడిసినంత ధనంబు సేయఁజాలకిత్తు ॥ వ ॥ అనుటయుఁ గోపారుణితలోచనుండయి భూపాలుఁ డా చండాలుఁ జూచి ॥ శా ॥ ఓరి మాలదురాత్మ నీపలుకులో నాకింతయుంత కలదే । కీరీశ దురహంకృతిన్ బలికనో రెట్లాడెరా నీకు నా । హా నీ జీవసఖాన్వయుల్ విలువనీవర్షాండ వేపెన్ముసన్ । జెరన్ రా కుముదద్యపానకృతదుశ్చేష్టావికారంబునన్ ॥ క ॥ ఏనెక్కడనీ వెక్కడ । మానికుమారునకు సిష్టమతి కడుఁ బొడలం । గానొసఁగెదు ధనమెక్కడ । హీనకులుండ తొలగుము నినిట్లను వాఁడున్ ॥ సీ ॥ దండహస్తుండనై తప్పులారసి మనుష్యుల నెల్ల శిక్షింతు వలసినట్ల । యనిమిషులకు నైనఁ గినియంగరాదు వారెడనీ కుని క్లాల హాయపడఁగ । జంఢాలుఁడనిసారె సారెకు నన్ను నీవిసడించుట పాటిమేతలంప । ధరనుతిగన్న మీతంద్రివంశమునకు నాదువంశమునకు భేద మెద్ది ॥ తే ॥ ముని శిఖామణిబులు మెల్ల మొదలు ముట్ట । నేనతీర్చెద నెవ్వడనైన నేమి । దురభిమానంబు మానియీ దొసఁగు వెడలఁ । గోరి నాచేత విత్తంబు గానుము వేగ ॥ క ॥ ఇంత దొరవరుస వాఁడవు । పంతంబున నుండ కేల ప్రాభవమెడలిన్ । వంతం బొందుచు నో భూ । కాంతా యివ్వడుగు చేత గాసిం బడగన్ ॥ క ॥ పలుమఱు నీతో నాకున్ । గలహింపగ నేల ధనము గలవారికి దాసులు లేరె యరసి విచిచిన దొలగుము చెప్పకుము నీదు దొడ్డతనంబుల్ ॥ వ ॥ అని హరిశ్చంద్ర నృపుండును నా చండాలుండు నుంబట్టి యాడనట్టి యెడం గదిసి నక్షత్రకుండు ॥ మ ॥ మును నాతోడుత వునీవు పలికిన క్రమంబుగా దె భూపాల యె । వ్వా కై సన్ననువిక్రయింపుము నిగర్వస్ఫూర్తిన్ వజించినీ । వనవేయీగతినేటికిన్ దిరుగ సత్యప్రౌఢిం బోనాడియీ । తని హీనుండని మాటిమాటికి నినిందల్పలుక నీ కేటికిన్ ॥ క ॥ ఇతఁడెవ్వఁడైన నేమగు । క్షితి నా యుక్తధనము మాకు చెల్లించినవా । డుతగిన మాన్యుఁడు తలపగ । వతివేగము విత్తమునకు హరుడి కంగ జెవ్వుమా ॥ శా ॥ ఈ చండాలుని చేత మా ధనము నేడిప్పించెదో కాకనీ । వాచాడంబర మెల్ల మానియనృత వ్యాపార నీలుండవై । యాచంద్రార్కము ధాత్రిపై నిలుచు సత్యస్ఫూర్తిన్ వజించెదో ధీచాతుర్యము మీ అనిందొకటి నగ్గింబూనుమా చెచ్చెరన్ ॥ మ ॥ వినుమీ నాదు ప్రతిజ్ఞ [illegible]కొకటియీ విత్తంబుకున్ రెట్టియి । చ్చిన నాఁడొక్కనికమ్మనీతనికి సిన్ శీఘ్రంబ నేనమ్ముదున్ । బెనఁగొన్నట్టి చలంబుతోడ ననుచున్ బృద్ధ్వీశ్వరుం బలుకగా । విని చండాలుఁడు సంతసిల్లి పలికెన్ విప్రోత్తముం జూచుచున్ ॥ తే ॥ అపుర మెచ్చితినో బాఁపఁడ [illegible]

లుండనియితండునన్నేవగించి । పలికెనాయాత్మకదియంపములికియెయ్యె॥ ఉ॥
నీఋణమెల్లఁదీర్చియవనీపతిఁగింకరుఁగాఁగనేలుదుఁ । గోరుమునీదుచిత్తమున
కుఁ మితియెయ్యదియన్నసమ్మదం । బారఁగఁబల్కె మౌనిసుతుఁడంత్యజుఁగ
